తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

ఒంగోలు

: fb.com/vaartha Digital

Published from Ongole, Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

1-5-2026 శుక్రవారం సంపుటి: 32 సంచిక: 90 పేజీలు: 12 వెల: 6.50



టెన్త్ రిజల్ట్స్‌లో బెస్ట్

సగర్వంగా నిల'బడి'

LEAP

పెర్ఫార్మెన్స్‌లో ఫస్ట్



టెన్త్ రిజల్ట్స్‌లో బెస్ట్

సగర్వంగా నిల'బడి'

LEAP

పెర్ఫార్మెన్స్‌లో ఫస్ట్


టెన్త్ రిజల్ట్స్‌లో బెస్ట్

# సగర్వంగా నిల'బడి'

LEAP

పెర్ఫార్మెన్స్‌లో ఫస్ట్

## షైనింగ్ స్టార్స్‌కు అభినందనలు... టీచర్లు, సిబ్బందికి ధన్యవాదాలు...

అమ్మలా శిక్షణ.. నాన్నలా రక్షణ.. స్నేహపూర్వక బోధన..

**ప్రభుత్వ బడుల్లో పిల్లలను చేర్పించండి..**

**వారి బంగారు భవితకు బాటలు వేయండి..**




దుల్ల చిన్నారి
జెడ్పీ హైస్కూల్, సంపర




సిరిగినీడి రిషిత లక్ష్మి నిహారిక
జెడ్పీ హైస్కూల్, సమంతకుర్రు




బవిరెడ్డి దివ్య తేజశ్రీ
జెడ్పీ హైస్కూల్ (గర్ల్స్), కొల్లూరు




తనకంటి సాయిశ్రీ
ఎంజెపిఏపీ బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ (గర్ల్స్) నెరవాడ




ఎస్ దిషిత సాయి
జెడ్పీ హైస్కూల్ వరదయ్యపాలెం




నంద్యాల కార్తీక
జెడ్పీ హైస్కూల్ పి లక్ష్మీవాడ




పత్రి హర్షిణి
జెడ్పీ గర్ల్స్ హైస్కూల్, తుని




ఆర్.డి వైష్ణవి
జెడ్పీ హైస్కూల్ (గర్ల్స్) హెచ్.ఎస్. కోటపల్లి (పీలేరు)




కోల లక్ష్మి వెంకటేశ్వర్
జెడ్పీ హైస్కూల్, నాగులగుట్టపల్లి (సురభి)




గాలిదేవర హర్షిణి సత్యదుర్గ
జెడ్పీ హైస్కూల్, పి లక్ష్మీవాడ






కొర్రకూటి యశ్విత
బీఎస్ఆర్ఎస్ జెడ్పీ హైస్కూల్ నాగుల వెల్లటూరు




వేగిరాజు కావ్య హాసిని
మున్సిపల్ గర్ల్స్ హైస్కూల్ శ్రీనగర్, కాకినాడ




మహమ్మద్ ఏ ఫర్హీన్
ఎస్టీబీ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ బీఎస్ స్టేట్, విజయవాడ



జారీచేసిన వారు: సంచాలకులు, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

**పాఠశాల విద్యాశాఖ, ఆంధ్రప్రదేశ్**



లేహ్‌లోని విమానాశ్రయంలో గురువారం కేంద్ర హోం మంత్రి అమిత్‌షాకు స్వాగతం పలుకుతున్న లడఖ్ లెఫ్టినెంట్ గవర్నర్ వినయ్ కుమార్‌సక్సేనా తదితరులు

# వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఐదుగురు గిరిజనులు మృతి

## శోక సంద్రంలో జంపర్‌కోట గ్రామం

**సీతంపేట (పార్వతీపురం మన్యం జిల్లా), ఏప్రిల్ 30 ప్రభాతవార్త:** సీతంపేట దోనుబాయి పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం జరిగిన రెండు వేరువేరు రోడ్డు ప్రమాదాల్లో జంపర్ కోట గ్రామానికి చెందిన ఐదుగురు గిరిజనులు మృతి చెందారు. దీంతో ఆ గ్రామం శోకసంద్రంలో మునిగిపోయింది. రాయకురిడి గ్రామంలో జరిగే గ్రామ దేవత పండగలకు వీరంతా ఆటో ద్విచక్ర వాహనంలో వెళ్లి తిరిగి వస్తుండగా సీతంపేట సమీపం ఒకటో గేద్డ మలుపు వద్ద ద్విచక్ర వాహనం ఎదురుగా వస్తున్న బస్సును తప్పించబోయి సంఘటనలో జంపర్ కోటకు చెందిన జీలకర్ర మోహన్‌రావు (60) జీలకర్ర వరలక్ష్మి ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా ఈ సంఘటన జరిగింది. ఈ ప్రమాదంలో మోహన్‌రావు తలకు బలమైన గాయం తగలడంతో సంఘటనా స్థలంలోనే చనిపోయాడు. వరలక్ష్మికి స్వల్ప గాయం తగలడంతో సీతంపేట ఏరియా ఆసుపత్రికి తరలించగా మెరుగైన వైద్య నిమిత్తం శ్రీకాకుళం రిమ్స్‌కు తరలించారు. దోనుబాయి పోలీస్ స్టేషన్ పరిధిలో జంపర్ కోట గ్రామానికి చెందిన ప్రయాణికుల ఆటోలో రాయకురిడి గ్రామ దేవత ఉత్సవాలు వచ్చి తిరిగి ప్రయాణంలో జంపర్ కోట ఘాట్ రోడ్‌లో ఆటో అదుపుతప్పి లోయలో పడిపోయింది. ఈ ప్రమాదంలో కొండ గొర్రె శ్రావణి ఊలక శాంతి, హారిక భూలక్ష్మితో పాటు ఆటో డ్రైవర్ అక్కు పల్లి రవణ సంఘటనా స్థలంలో మృతి చెందగా మల్లమ్మకు తీవ్ర గాయాలు తగలడంతో పాలకొండ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఇది ఆటోలో చిన్న చిన్న పిల్లలు కూడా ఉండడం వారికి స్వల్ప గాయాలు తగిలాయి. ఈ సంఘటనపై సీతంపేట ఎస్సై వై.అమ్మన్నారావు దోనుబాయి ఎస్ఐ శంకరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. పాలకొండ డి.ఎస్.పి రాంబాబు సంఘటన స్థలానికి చేరుకొని జరిగిన సంఘటనపై కుటుంబ సభ్యులు వివరాలు అడిగి తెలుసుకున్నారు.

# ఇటు బెయిలు.. అటు అరెస్టు

>> మధ్యాహ్నం 1.30గంటల ప్రాంతంలో పూడి శ్రీహరిని కుప్పం పోలీసులు కుప్పం పోలీస్‌స్టేషన్‌కు తీసుకువచ్చి 35సి(3) నోటీసులు అందించారు. అదే సమయంలో గుంటూరు జిల్లా కొత్తపేట సిఐ వీరయ్య, ఎస్సైలు గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మహ్మద్ నజీర్ సిఎం చంద్రబాబునాయుడుపై సామాజిక మాధ్యమాల్లో అనుచిత పోస్టులు పెట్టారని ఏప్రిల్ 13న ఇచ్చిన ఫిర్యాదు మేరకు నమోదైన కేసులో పూడి శ్రీహరిని అదుపులో తీసుకునేందుకు సిద్ధమయ్యారు. అయితే శ్రీహరి తరపున న్యాయవాదులు రేపు ఏ సమయంలో హాజరు కావాలంటే ఆ సమయంలో హాజరవుతామని పేర్కొనగా అందుకు వారు అంగీకరించలేదు. కేసు నెం77/2026కు సంబంధించి 47,48 నోటీసులు అందించిన అనంతరం పూడి శ్రీహరి వద్ద సంతకాలు తీసుకుని ఆపై అరెస్ట్ చేసి గుంటూరుకు తీసుకెళ్లారు. కాగా కుప్పం కోర్టుకు గురువారం మాజీ అడ్వకేట్ జనరల్ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి, ఎమ్మెల్సీ భరత్ హాజరై న్యాయవాదులతో చర్చి ంచారు.

# విప్లవాత్మక మార్పులు

>> వాళ్ల రాద్ధాంతం చేయడాన్ని మనం ఖండించాలి. రాజధాని అమరావతిపై వైసీపీ చేస్తున్న దుష్ప్రచారాన్ని దీటుగా ఎదుర్కోవాలి. ఇతర దేశాల్లో చదరపు అడుగు ఎంతకు నిర్మిస్తున్నారు అనేది మనం తెలుసుకుని అసలు నిజాలు చెప్పాలి. విదేశాల్లో, ఇతర రాష్ట్రాల్లో ఇదే టెక్నాలజీతో చేసే నిర్మాణాల కంటే మనం తక్కువ ఖర్చుతో చేస్తున్నాం అని సీఎం చెప్పారు. అసెంబ్లీ, సచివాలయం భవనాలు, హైకోర్టు ఐకానిక్ స్ట్రక్చర్స్ వస్తున్నాయని ముఖ్యమంత్రి తెలిపారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా చేస్తున్నారని.. అందరూ వచ్చి చూసేలా భవనాలను నిర్మిస్తున్నామని చెప్పారు. ఈ విషయాలను ప్రజలకు వివరించాలని మంత్రులకు తెలిపారు. ధరల విషయంలో వైసీపీ చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలన్నారు. పెట్రోల్, డీజిల్‌పై ప్రతిపక్షం చేసే విమర్శలకు సరైన సమాధానం చెప్పాలని సూచించారు. తొలుత ఇంధన కొరత వచ్చింది... మనం వెంటనే స్పందించాం. ఇప్పుడు పెట్రోల్ బంకులలో సాధారణ పరిస్థితి ఉంది అని అన్నారు. ప్రతిపక్షం చేస్తున్న తప్పుడు ప్రచారంపై మంత్రులు వెంటనే స్పందించాలన్నారు.

**ఏఐ, ఐటీపై పరిజ్ఞానం పెంచుకోవాలి..**

ఒక స్థాయి ఉద్యోగుల నియామకాల్లో ఏఐ, ఐటీ తప్పనిసరి చేయాలని సీఎం అన్నారు. మంత్రులు కూడా ఏఐ, ఐటీపై పరిజ్ఞానం పెంచుకోకుంటే వెనుకబడిపోతారని తెలిపారు. జలాధార, జల హారతి కార్యక్రమాల్లో మంత్రుల భాగస్వామ్యం ఉండేలా చూడాలని మంత్రి రామానాయుడికి సీఎం సూచించారు. పెరుగుతున్న ఎండలు, ఉష్ణోగ్రతలపై మంత్రులు పర్యవేక్షించాలని.. ప్రజలకు తగిన జాగ్రత్తలు చెప్పాలని సూచించారు. ప్రజలు ఇబ్బంది పడకుండా తాగునీరు, ముందస్తు చర్యలను మంత్రులు పర్యవేక్షించాలని ఆదేశించారు.సూర్యఘర్ లక్ష్యాల కోసం ఇంకా బాగా పనిచేయాలని మంత్రి గొట్టిపాటి రవికి సీఎం సూచించారు. సూర్యఘర్ కనెక్షన్ల లక్ష్యాలను సీఎంకు మంత్రి వివరించారు. సింగపూర్ పర్యటనకు వెళ్లొచ్చిన మంత్రులు అక్కడి అధ్యయనాలపై వ్యక్తిగతంగా నివేదికలు ఇవ్వాలన్నారు. సింగపూర్ అభివృద్ధి చెందిన తీరు ఓ స్ఫూర్తిదాయకమని చెప్పుకొచ్చారు. పుట్టపర్తి వద్ద ఏరోస్పేస్ డిఫెన్స్ క్లస్టర్‌కు వేగంగా అనుమతులు రావటం స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో భాగమని చంద్రబాబు ప్రశంసించారు. సింగపూర్ వెళ్లి వచ్చిన మంత్రులు.. అక్కడ నేర్చుకున్న విషయాలను మిగతా మంత్రులకు వివరించే అంశంపై కూడా త్వరలోనే సమావేశం అవుదామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# న్యాయశాఖలో కొత్తగా 21 పోస్టులు

>> నిర్మాణం ఉంటుందని వెల్లడించారు. ఒక్కొక్కటి 43 టవర్స్ ఉంటాయి 2 టవర్స్‌లోనే అన్ని సదుపాయాలు ఉంటాయని స్పష్టం చేసారు. పోలవరం నిర్వాసితులకు ఇళ్లు నిర్మించుకునేందుకు 3.57 లక్షలు ఇవ్వనుండగా ఆర్ అండ్ ఆర్ కాలనీలో కాక బయట కట్టుకుంటాం అంటే భూమికి లక్ష రూపాయలు అధనంగా ఇవ్వాలని మంత్రిమండలిలో నిర్ణయించారని పయ్యావుల వివరించారు.

# అంతర్జాతీయ స్థాయిలో అమరావతి

>> జరీబుకు రూ.60 వేలకు కౌలును పెంపుకు అలానే ప్రతీ ఏటా మెట్ట భూములకు రూ.3 వేల చొప్పున, జరీబు భూములకు రూ.5 వేల చొప్పున పదేళ్ల పాటు పెంచెందుకు ఆమోదం లభించింది. వివిధ సంస్థలకు భూములను కేటాయించే ప్రతిపాదనలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. జలవన రులు, రెవెన్యూ, రవాణ శాఖలకు సంబంధిం చి పరిపాలనా అనుమతులు, సేవల మెరుగు ప్రతిపాదనలకు ఆమోదించింది.

# 4న లాసెట్

>> మహిళలు ఉన్నారు. హాల్ టికెట్ల డౌన్‌లోడ్ ఏప్రిల్ 20వ తేదీ నుండి ప్రారంభమైందని తెలిపారు. అత్యధికంగా గుంటూరులో 14కేంద్రాలు అతి తక్కువగా విజయనగరంలో మూడు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. మేనెల 4వతేదీ ఉదయం 9గంటల నుండి 10.30గంటల వరకు మూడు సంవత్సరాలు ఎల్ ఎల్ బి, మధ్యాహ్నం 2గంటల నుండి 3.30గంటల వరకు ఐదు సంవత్సరాల ఎల్ ఎల్ బి, ఎల్ ఎల్ ఎం ప్రవేశాలకుపరీక్షలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పరీక్ష ప్రారంభ సమయం తరువాత ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్షా హాల్‌లోకి ప్రవేశం అనుమతించబడదన్నారు. అభ్యర్థులు హాల్ టికెట్‌తో పాటు ప్రభుత్వ గుర్తింపు కార్డు (ఆధార్ కార్డు / పాన్ కార్డు / ఓటర్ ఐడీ / పాస్‌పోర్ట్ / డ్రైవింగ్ లైసెన్స్) తప్పనిసరిగా తీసుకురావాలి. రఫ్ వర్క్ కోసం బ్లూ,నలుపు బాల్‌పాయింట్ పెన్నులు మాత్రమే అనుమతించబడతాయి.

ప్రశ్నపత్రంపై ఎటువంటి సందేహాలు ,వివరణలు పరీక్ష సమయంలో స్వీకరించబడవు.హాల్ టికెట్, పెన్ ,గుర్తింపు కార్డు తప్ప ఇతర ఏ వస్తువులు కూడా పరీక్షా హాల్‌లోకి అనుమతించబడవు.

అభ్యర్థులు హాల్ టికెట్‌లో పేర్కొన్న అన్ని సూచనలను, పరీక్ష కేంద్ర వివరాలు, సెషన్ సమయాలు ,మార్గదర్శకాలను జాగ్రత్తగా చదివి ఖచ్చితంగా పాటించాలని ఆమె తెలిపారు. ఈమీడియా సమావేశంలో వర్సిటీ పిఆర్ఒ డాక్టర్ రజని పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

01-05-2026, శుక్రవారం
శ్రీ పరాభవ నామ సంవత్సరం,
వైశాఖమాసం, ఉత్తరాయణం
వసంత ఋతువు, శుక్లపక్షం, కృత్తిక కార్తె
పౌర్ణమి రా.10.54
స్వాతి తె.4.35
వర్జ్యం : ఉ.8.26-ఉ.10.11
దు.ఉ.8.15 - ఉ.9.06, 2)మ.12.30-మ.1.21
శుభసమయం : ఉ.7.30-8.00
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం :** చిట్టి పొట్టి వివాదాలు ఈ రోజు చోటు చేసుకున్నప్పటికీ మీపై అవి పెద్దగా ప్రభావం చూపవు. బంధువుల కలయిక.

**వృషభం:** సన్నిహితుల నుండి విలువైన సమాచారం అందుకుంటారు. ఆస్తి వివాదాలు తీరి లబ్ధి పొందుతారు.

**మిథునం:** వద్దు అనుకున్న పలు అవకాశాలు దగ్గరకు రానున్నాయి. వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి.

**కర్కాటకం:**నిర్మాతలకు, ఎగ్జిబ్యూటర్లకు, డిస్ట్రిబ్యూటర్లకు అనుకూల ఫలితాలే గోచరిస్తున్నాయి.ఆరోగ్యంపట్ల శ్రద్ధ అవసరం.

**సింహం:** మీ చేతికందవలసిన ధనంలో మూడువంతులు చేతికందుతుంది. మీ అంచనాలు దరిదాపుగా నిజమవుతాయి.

**కన్య:** విదేశీయాన యత్నాలు, దూరప్రాంత ప్రయాణాలు కలిసి వస్తాయి. వస్తుభద్రత పట్ల జాగ్రత్త వహించండి.వస్త్రలాభం.

**తుల:**చాలా విషయాలలో ఒంటరి పోరాటం చేయవలసి వస్తుంది. దీర్ఘకాలిక సమస్యలు తీరి ప్రశాంతత పొందుతారు.

**వృశ్చికం:** అంతిమ విషయాలు మాత్రం మీ సొంతమవుతాయి. సహోద్యోగులతో జాగ్రత్తగా మెలగవలసి ఉంటుంది.

**ధనుస్సు:** అనేక సందర్భాలలో జీవిత భాగస్వామి సలహాలు తీసుకుంటారు. కాని వాటిని పాటించరు.చర్చాగోష్ఠులలో పాల్గొంటారు.

**మకరం:** సంతాన విద్యా విషయ వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. వృత్తి పరంగా సాధారణంగా వుంటుంది.వ్యాపారాలు లాభిస్తాయి.

**కుంభం:** ముందుచూపుతో అనేక కార్యక్రమాలను ఏకకాలంలో ప్రారంభిస్తారు. ఆరోగ్యం పరంగా జాగ్రత్తలు అవసరం.

**మీనం :**సమాజంలో పలుకుబడి కలిగిన వ్యక్తుల అండదండలు సాధించుకోవడానికి ఎంతో కృషి చేస్తారు. వాహనసౌఖ్యం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# గూడు కూలింది.. గుండె చెదిరింది!

>> కూల్చివేసింది. దీంతో బాధితులు బోరున విలపిస్తున్నారు. వృద్ధులు గర్భిణీలు పిల్లలతో మేము వేసవికాలం ఎక్కడ తలదాచుకోవాలంటు బాధితులు శోకాలు పెడుతున్నారు. ప్రభుత్వం చివరికి న్యాయస్థానం కూడా తమను పట్టించుకోలేదని ఆవేదన, ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు వివరాల లోకి వెళితే మత్స్యపురి గ్రామంలో ట్యాంకు పోరంబోకులో తరతరాలుగా ప్రధానంగా ఎస్సీలు 27 కుటుంబాల వరకు జీవిస్తున్నారు అలాగే వారి పక్కన మరి కొన్ని కుటుంబాల వారు కూడా జీవిస్తున్నారు. బ్రిటిష్ వారి కాలం నుండి తాము ఇదే స్థలంలో ఇళ్లలో జీవిస్తున్నామని వారు చెబుతున్నారు గతంలో తమకు ఎంజాయ్మెంట్ సర్టిఫికెట్లు ఇచ్చారని తమ పూర్వీకులకు రెవెన్యూ సంబంధించిన నెంబర్ లు తెలియకపోవడంతో వేరే నెంబర్లలో ఇల్లు కట్టుకుని ఉండవచ్చునని నేడు వందల సంవత్సరాల తర్వాత ఇల్లు తొలగించడం ఏమిటని ఇదేమి దారుణమని ప్రశ్నిస్తున్నారు అయితే దీనికి కారణం దళితులకు, పేదలకు పక్కనే ఉన్న పట్టా భూములు జిరాయితీ భూముల రైతులకు ఉన్న వివాదాలే ఈ జిల్లా తొలగింపుకు కారణమని తెలుస్తుంది. తమ బోదులను ఆక్రమించారంటూ వివాదాల నేపథ్యంలో రైతులు హైకోర్టుకు వెళ్లి ట్యాంక్ పోరంబోకులో ఉంటున్న ఆక్రమణదారులను ఖాళీ చేయించాలని పిటిషన్ వేశారు. దీంతో హైకోర్టు ట్యాంక్ పోరంబోకులో ఉంటున్న ఇళ్లను ఖాళీ చేయించాలని అధికారులను ఆదేశించింది. అయితే దళితులు దశాబ్దాల తరబడి ఉండడంతో అధికారులు కూడా వెంటనే ఇళ్ల ను ఖాళీ చేయించలేకపోయారు. దీంతో రైతులు కంటెంప్ట్ ఆఫ్ కోర్టు కింద మళ్లీ హైకోర్టును ఆశ్రయించారని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో హైకోర్టు అధికారులను తీవ్రంగా మందలించడంతో జిల్లా అధికారులు సైతం మత్స్యపురి గ్రామానికి వచ్చి యుద్ధ ప్రాతిపదికన పేదల 27 ఇళ్లను ఖాళీ చేయించారు.. అయితే ఇక్కడ వారికి పునరావాసం కల్పించకపోవడం విశేషం. పేదలు కోర్టును ఆశ్రయించడంలో వాదనలో వినిపించడంలో వైఫల్యం చెందడం వల్లే పేదల ఇల్లు అధికారులు ఖాళీ చేయించారని పలువురు భావిస్తున్నారు. ఎంత జరుగుతున్న ఏ నాయకుడు వారికి పునవాసాన్ని కల్పించలేదు ఎవరు భరోసాన్నివ్వకపోవడం వారి తలరాత కావొచ్చు. కనీసం కలెక్టర్ అయిన స్పందించి తమను ఆదుకోవాలని ఆ పేదలు కోరుతున్నారు.

# 24 X 7 నాణ్యమైన విద్యుత్

>> విద్యుత్ అంతరాయాలను ఎదుర్కొనేందుకు ముందస్తు ప్రణాళిక, సంసిద్ధత అవసరమని ఆయన పేర్కొన్నారు. గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయాలకు అనుగుణంగా, అన్ని రంగాలలో నిరంతర, నాణ్యమైన, నమ్మకమైన 24గంటలు గంటల విద్యుత్ సరఫరా అందించేందుకు సమర్ధవంతమైన, అత్యవసర ప్రణాళికను ఏర్పాటు చేయాలని ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అధికారులను ఆదేశించారు.ఏపిజెన్‌కో-ఎన్‌హెచ్‌పీసీ సంయుక్త సంస్థ (ఏంజెల్) 5వ బోర్డు సమావేశం కూడా కే విజయానంద్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్రంలో ఏపీ జెన్కో ఎన్ హెచ్ పి సి (ఏంజెల్) ఆధ్వర్యంలో కొనసాగుతున్న ప్రాజెక్టుల ఏర్పాటు, పురోగతిని ఆయన సమీక్షించారు. ప్రాజెక్టులకు అవసరమైన అనుమతులు పొందడం, టెండర్ ప్రక్రియలను త్వరగా పూర్తి చేయడం ద్వారా ప్రాజెక్టుల అమలు వేగవంతం చేయాలని విజయానంద్ సూచించారు. అదేవిధంగా, జలవనరుల శాఖ (డబ్ల్యూఆర్‌డీ) నెడ్ క్యాప్ తో సమన్వయం చేసుకొని నూతన ప్రాజెక్టులు ఏర్పాటు చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు.

ప్రతిపాదిత పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టుల (పీఎస్‌పీలు) కోసం అవసరమైన ఇన్‌పుట్ విద్యుత్ అవసరాలను తీర్చేందుకు నెడ్ క్యాప్ ఏర్పాటు చేస్తున్న సోలార్ పార్కుల్లో సౌర విద్యుత్ కేంద్రాలను అభివృద్ధి చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. రాష్ట్ర, కేంద్ర స్థాయిల్లో ప్రాజెక్ట్ అమలు లో తలెత్తుతున్న సమస్యలను పరిష్కరించేందుకు ఎన్‌హెచ్‌పీసీ, ఏపిజెన్‌కో మధ్య నిరంతర సమన్వయ సమావేశాలు నిర్వహించాలని ఆయన సూచించారు.గడికోట, అరివేటి పల్లి వద్ద ఏర్పాటు చేస్తున్న పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులకు సంబంధించిన పెండింగ్ సమస్యలను పరిష్కరించేందుకు అటవీ శాఖతో నిరంతరం సంప్రదింపులు జరపాలని కూడా ఆయన అధికారులను ఆదేశించారు. సమావేశానికి ఏపి ట్రాన్స్‌కో జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ జి. సూర్య సాయి ప్రవీణ్‌చంద్, ఏపి విద్యుత్ పంపిణీ సంస్థల సీఎండీలు పృధ్వీ తేజ్ ఇమ్మడి, పి. పుల్లా రెడ్డి, ఏంజెల్ మేనేజింగ్ డైరెక్టర్ సందీప్ బాత్రా, డైరెక్టర్ అమితాభ్ ఝా, ఏపిజెన్‌కో హైడెల్ డైరెక్టర్ సుజయ్ కుమార్; ఏపి ట్రాన్స్‌కో డైరెక్టర్లు ఏ.కె.వి. భాస్కర్, జె.వి. రావు తో పాటు విద్యుత్ రంగానికి చెందిన ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



న్యూఢిల్లీలో గురువారం రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌తో భేటీ అయిన ఇటలీ రక్షణ మంత్రి గైడో క్రోసెట్టో

# ఇటలీ భారత్‌లమధ్య రక్షణరంగ భాగస్వామ్యం మరింత పటిష్టం

## ఇటలీ రక్షణమంత్రి క్రోసెట్టోతో రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ భేటీ

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 30:** భారత్ ఇటలీ దేశాలమధ్యరక్షణరంగ భాగస్వామ్యం మరింత బలపడే విధంగ ఆరెండుదేశాల రక్షణమంత్రుల సమక్షంలో ఒప్పందాలు రిగాయి. రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ఇటలీ రక్షణమంత్రి గ్యూడో క్రోసెట్టో భారత్ పర్యటనలో భాగంగా గురువారం ఆయనతో చర్చలుజరిపారు. ద్వైపాక్షిక మిలిటరీ పరస్పర సహకార ప్రణాళికపై ఇరువురు మంత్రులమధ్య చర్చలుజరిగాయి. మాణెక్‌షా కేంద్రంలోజరిగిన ఈచర్చల్లో రక్షణరంగ పారిశ్రామిక సహకారం రెండుదేశాలమధ్య మరింతపెరగాలని సూచించారు. ఇరుదేశాల రక్షణమంత్రులు కూడా భారత్ ఇటలీ వ్యూహాత్మక భాగస్వామ్యం శాంతి, సుస్థిరత, స్వేచ్ఛ, పరస్పర గౌరవం ఆధారంగానే ముందుకు వెళతాయని స్పష్టంచేసారు. కొత్తగా జరిగిన మిలిటరీ కోఆపరేషన్‌ప్రణాళికప్రకారం ఇక రానున్న కాలంలో రెండుదేశాల సాయుధ దళాలు, రెండుదేశాల మిలిటరీ సంప్రదింపులు వచ్చే ఏడాదినుంచే ప్రారంభం అవుతాయని రక్షణశాఖ ప్రకటన విడుదలచేసింది.

అనేక మౌలిక సమస్యలు, కీలక అంశాలపై మా ఇద్దరిమధ్య సమగ్ర చర్చలుజరిగాయని ప్రాంతీయ, ప్రపంచ స్థాయి అంశాలు కూడా చర్చకు వచ్చాయని రాజ్‌నాథ్‌సింగ్ ట్వీట్‌చేసారు. అలాగే పశ్చిమాసియాలో ఉన్న ప్రస్తుతపరిస్థితిపైనా చర్చించామన్నారు. రెండుదేశాలకు ఉపకరించేవిధంగా రక్షణరంగ పారిశ్రామిక సహకారం అంటే ఉత్పత్తి, తయారీ వినియోగం వంటి వాటిలోకూడా చర్చించామని, భారత్ ఆత్మనిర్భర్‌భారత్ ప్రణాళికతోఆటు ఇటలీ రక్షణరంగ సహకార కార్యాచరణపైనా చర్చలు జరిపామని తెలిపారు. అలాగే రెండుదేశాల సైనికదళాలు పరస్పరం కవాతులు, విన్యాసాలు చేసుకోవడం ద్వారా రక్షణరంగ భాగస్వామ్యం అవగాహణ మరింతపెరుగుతుందన్నారు. అంతకుముందు జాతీయ అమరవీరుల స్థూపం వద్ద ఇటలీ రక్షణమంత్రి క్రోసెట్టో నివాళులర్పించారు. అలాగే మానెక్‌షా కేంద్రంలో ఇటలీ రక్షణమంత్రి త్రివిధ దళాల గౌరవవందనం స్వీకరించారు.

# టెన్త్‌లో బాలికలే టాప్

>> 78.39 ఉత్తీర్ణత శాతం నమోదైంది. గతేడాది ప్రభుత్వ పాఠశాలల్లో 72.8 శాతం ఉత్తీర్ణత నమోదు అయింది. మొత్తంగా బాలురుతో పోలిస్తే 5.22 శాతం అధిక ఉత్తీర్ణత బాలికలు సాధించడం విశేషం. దాదాపు 2161 పాఠశాలల్లో వంద శాతం ఉత్తీర్ణత నమోదు, 16 పాఠశాలల్లో సున్నా శాతం ఉత్తీర్ణత నమోదైంది. మరిన్ని వివరాల కోసం ప్రభుత్వ వెబ్‌సైట్‌లో పదో తరగతి పరీక్ష ఫలితాలను తెలుసుకోవచ్చు. అంతేకాకుండా వాట్సప్ నంబరు 9552300009 ద్వారానూ ఫలితాలు చూసుకునే అవకాశం ఉంది. మన మిత్ర 9552300009 నంబర్‌కు హాయ్ అని సందేశం పంపి తెలుసుకోవచ్చు. అంతేకాకుండా సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల లాగిన్‌లలో కూడాఫలితాలు అందుబాటులో ఉన్నాయి. మొదటి స్థానంలో పార్వతీపురం మన్యం జిల్లా నిలిచింది.ఈ జిల్లాకు 96.07 శాతం ఉత్తీర్ణత లభించింది. రెండో స్థానంలో డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో శాతం 95.85 శాతం ఉత్తీర్ణత. మూడో స్థానంలో విజయనగరం జిల్లాలో 91.08 శాతం ఉత్తీర్ణత లభించింది.జిల్లాల వారీగా ఉత్తీర్ణత వివరాలు గమనిస్తే కర్నూలు జిల్లా 71.08 శాతం ఉత్తీర్ణత .విశాఖపట్నం 89.51శాతం ఉత్తీర్ణత, గుంటూరు 88.89శాతం, ఉత్తీర్ణత .తూర్పు గోదావరి 88.49 శాతంఉత్తీర్ణత, కృష్ణా జిల్లా 88.06 శాతం ఉత్తీర్ణత. ఎన్టీఆర్ జిల్లా 87.91 శాతం ఉత్తీర్ణత, నెల్లూరు 87.37 శాతం ఉత్తీర్ణత అనంతపురం 77.17 శాతం ఉత్తీర్ణత,చిత్తూరు 76.69 శాతం ఉత్తీర్ణత లభించగ చివరి స్థానంలో అల్లూరి సీతారామరాజు జిల్లా 57.12 ఉత్తీర్ణతశాతంతోనిలిచింది. చివరి స్థానంలో అల్లూరి జిల్లా 57.12 శాతంగా ఉంది. ఏపీ రెసిడెన్షియల్ పాఠశాలల్లో ఈసారి అత్యధికంగా 96.04 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఫస్ట్ క్లాస్‌లో 83.69 శాతం విద్యార్థులు పాసయ్యారు. సెకండ్ క్లాస్‌లో 11.87 శాతం విద్యార్థులు, థర్డ్ క్లాస్‌లో పాసైన 4.44 శాతం విద్యార్థులు పాసయ్యారు. మే 25 నుంచి జూన్ 4 వరకు అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు జరగనున్నాయి. ఇందుకు సంబంధించి మే 1 నుంచి 9 వరకు పరీక్ష ఫీజు చెల్లించే అవకాశం ఉంది. రీకౌంటింగ్, రీవెరిఫికేషన్‌కు మే 1 నుంచి దరఖాస్తుకు అవకాశం ఉంది.

**పదో తరగతి ఫలితాల్లోనూ ఏపీ సెకండ్ ప్లేస్‌లో నిలిచిన ఎంజేపీ బీసీ గురుకులాలు..**

టెన్త్ ఫలితాల్లో 96.02 శాతం సాధించి స్టేట్ సెకండ్ ప్లేస్ లో ఎంజేపీ గురుకులాలు నిలిచారు. 596, 593 మార్కులు నరవాడ ఎంజేపీ స్కూల్ విద్యార్థులు సాధించారు. 100 స్కూళ్లకు గానూ 30 స్కూళ్లలో వంద శాతం ఫలితాలు దక్కాయి. విద్యార్థుల సంఖ్యాపరంగా ప్రభుత్వ పరిధిలో ఉండే గురుకులాల్లో ఎంజేపీదే టాప్ ప్లేస్‌గా నిలిచింది,ఎంజేపీ గురుకులాలు అత్యుత్తమ ఫలితాలు సాధించడంపై బీసీ సంక్షేమ శాఖా మంత్రి సవిత హర్షం వ్యక్తంచేసారు. విద్యార్థులకు, ఉపాధ్యాయ సిబ్బందికి అభినందనలు మంత్రి తెలిపారు. బీసీ బిడ్డల విద్యోన్నతికి కూటమి ప్రభుత్వం తీసుకున్న చర్యల ఫలితమే ఈ అత్యుత్తమ ఫలితాలు, సీఎం చంద్రబాబుకు, మంత్రి లోకేశ్‌కు బీసీ బిడ్డలు, వారి తల్లిదండ్రుల తరపున ధన్యవాదాలు అంటూ మంత్రి సవిత ప్రకటన విడుదల చేసారు.

# ఇరాన్‌లో 21 మంది ఉరితీత

## 4వేలమందికిపైగా నిరసనకారుల అరెస్ట్

**టెహ్రాన్, ఏప్రిల్ 30:** పశ్చిమాసియాలో ఇరాన్ సాగిస్తున్న యుద్ధం ప్రపంచాన్ని వణికిస్తుంటే మరోవైపు ఇరాన్ ప్రభుత్వం తన స్వదేశీ పౌరులపై కూడా దాడులు కొనసాగిస్తోంది. యుద్ధం మొదలైన ఈ రెండు నెలల కాలంలోనే కనీసం 21 మందిని ఆ దేశ ప్రభుత్వం ఉరితీసిందని, 4వేల మందికి పైగా నిరసనకారులను అరెస్ట్ చేసిందని ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల విభాగం చీఫ్ వోల్కర్ టర్క్ ప్రకటించి సంచలనం సృష్టించారు. ఇరాన్ ప్రభుత్వం తమ దేశ పౌరులతో అత్యంత కఠినంగా వ్యవహరిస్తోంది. జనవరిలో జరిగిన నిరసనల కారణంగా 9 మందికి, ప్రతిపక్ష గ్రూపులతో సంబంధాలు ఉన్నాయన్న ఆరోపణలతో 10 మందికి, గూఢచర్య నేరంపై మరో ఇద్దరికి మరణశిక్షలు అమలు చేశారు. జాతీయ భద్రత పేరుతో 4,000 మందిని జైళ్లలో బంధించారు. నార్వేకు చెందిన ఇరాన్ హ్యూమన్ రైట్స్ సంస్థ లెక్కల ప్రకారం ఏప్రిల్ 8వ తేదీన కాల్పుల విరమణ ప్రకటించిన తర్వాత కూడా అరెస్టులు ఆగలేదని, మరో 767 మందిని అదనంగా అదుపులోకి తీసుకున్నారని తెలిపింది.

# కోహినూర్ వజ్రాన్ని తిరిగి ఇచ్చేయండి

## బ్రిటన్ కింగ్ ఛార్లెస్‌ను కోరిన న్యూయార్కుమేయర్

**వాషింగ్టన్, ఏప్రిల్ 30:** న్యూయార్క్ సిటీ మేయర్ జోహ్రాన్ మామ్‌దానీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఒకవేళ తనకు కింగ్ ఛార్లెస్3తో మాట్లాడే అవకాశం వస్తే, కోహినూర్ వజ్రాన్ని తిరిగి ఇవ్వాలని కోరేవాడినన్నారు. కోహినూర్ వజ్రాన్ని అప్పగించమని కింగ్ ఛార్లెస్‌ను ఎంకరేజ్ చేసేవాడినని ఓ మీడియా సమావేశంలో పేర్కొన్నారు. బ్రిటీష్ చక్రవర్తి కింగ్ ఛార్లెస్ ప్రస్తుతం అమెరికా పర్యటనలో ఉన్న విషయం తెలిసిందే. ఒకవేళ కింగ్ ఛార్లెస్‌ను కలిస్తే ఏం అడుగుతారని మామ్‌దానీని అడిగిన సందర్భంలో ఆయన ఈ సమాధానం ఇచ్చారు. అమెరికా ఉభయసభలను ఉద్దేశించి మాట్లాడడం గౌరవప్రదంగా ఉన్నట్లు కింగ్ ఛార్లెస్ తెలిపారు. వైట్‌హౌజ్‌లో తనకు, క్వీన్ కమిల్లాకు ట్రంప్ దంపతులు విందు ఇచ్చినట్లు ఛార్లెస్ పేర్కొన్నారు. న్యూయార్క్ సిటీలో ఉన్న 9/11 స్మారకాన్ని కింగ్ ఛార్లెస్ దంపతులు విజిట్ చేశారు. ఉగ్రవాద బాధితులకు నివాళి అర్పించారు. మన్‌హట్టన్‌లో పేద పిల్లలు, కుటుంబాలకు మద్దతు ఇస్తున్న హార్లేమ్ గ్రోన్ అర్బన్ ఫామ్స్‌ను కూడా ఛార్లెస్ సందర్శించారు.

# యువత పశుసంవర్ధక రంగంలోకి రావాలి

## వ్యవసాయ, పశుసంవర్ధక మంత్రి అచ్చెన్నాయుడు

**విజయవాడ,ఏప్రిల్ 30,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో సుమారు 25 లక్షల మంది రైతులు పశుసంవర్ధక రంగంపై ఆధారపడి ఉన్నారని ఏపీ వ్యవసాయ,పశుసంవర్ధకశాఖా మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. గురువారం ఉదయం పశుసంవర్ధక మార్గదర్శిని ఈ-మ్యాగజైన్‌ను మంత్రి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. 2025- 26లో ఈ రంగం ద్వారా రూ.1,76,151 కోట్ల స్థూల విలువ వృద్ధి కలిగిందని చెప్పారు. యువత సాంకేతిక రంగాలవైపు వెళుతూ పశుసంవర్ధకానికి దూరమవుతున్నారని అన్నారు. ఏఐ ప్రభావంతో ఉద్యోగాలు తగ్గే పరిస్థితి ఏర్పడుతోందని.. అందుకే యువత పశుసంవర్ధక రంగంలోకి రావాలని కోరారు. పాడి పశువులు, కోళ్లు, పందుల పెంపకాన్ని వాణిజ్యపరంగా చేపట్టాలని మంత్రి సూచించారు.విశాఖలో 3 రోజుల శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేశామని.. ఇప్పటివరకు 1500 మందికి శిక్షణ ఇచ్చామని అచ్చెన్నాయుడు తెలిపారు. అందులో 200 మంది విజయవంతంగా వ్యాపారం ప్రారంభించారన్నారు. ఏప్రిల్ నుంచి ఈ మ్యాగజైన్‌ను రైతులకు అందుబాటులోకి తీసుకొస్తున్నామని చెప్పారు. స్పెషల్ వెబ్‌సైట్, వాట్సాప్ ద్వారా అందరికీ చేరుస్తున్నామన్నారు. పశుఆరోగ్యం, పోషణ, మార్కెటింగ్‌పై పూర్తి సమాచారం అందుతుందని తెలిపారు.

## ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికలపై విచారణను వాయిదా వేసిన హైకోర్టు

**విజయవాడ,ఏప్రిల్ 30,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికలపై విచారణలో ఏపీ హైకోర్టు గురువారం విచారణ నిర్వహించింది అడ్వొకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్ ప్రభుత్వం తరపున కోర్టుకు పలు ముఖ్యమైన అంశాలను నివేదించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నియామక ప్రక్రియను పూర్తి చేసినట్లు తెలిపారు. దీంతో ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ప్రాథమిక ఏర్పాట్లు పూర్తయ్యాయని స్పష్టం చేశారు వేసవి సెలవుల్లో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించబోమని, ఎన్నికలను అనుకూల సమయంలో నిర్వహిస్తామని ఏజీ తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలపై దాఖలైన పబ్లిక్ ఇంటరెస్ట్ లిటిగేషన్లు పై హైకోర్టులో విచారణ కొనసాగుతోంది. బీసీల జనగణన సర్వే వేగంగా కొనసాగుతోందని చెప్పారు. మరో నెల రోజుల్లో ఈ సర్వే పూర్తవుతుందని వెల్లడించారు. ఈ సర్వే పూర్తయ్యాకే ఎన్నికల ప్రక్రియకు వెళ్లే అవకాశం ఉందని తెలిపారు.



ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

ఒంగోలు

: fb.com/vaartha Digital

Published from Ongole, Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

1-5-2026 శుక్రవారం సంపుటి: 32 సంచిక: 90 పేజీలు: 12 వెల: 6.50


మూడో కాన్పుకు ప్రసూతి సెలవులు ఇవ్వాల్సిందే: -మద్రాసు హైకోర్టు

మధ్యప్రదేశ్‌లో ఘోర ప్రమాదం.. 15 మంది మృతి

9

పెనుభారం మోపిందని కేబినెట్‌లో పాక్ ప్రధాని షరీఫ్ ఆందోళన

800 మిలియన్ డాలర్లకు పెరిగిన చమురు దిగుమతి బిల్లు

## ఇరాన్ యుద్ధంతో పాక్ కుదేలు



9

రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్

## ఆపరేషన్ సిందూర్ నిలిపివేత మా సొంత నిర్ణయమే!



9



# టెన్త్‌లో బాలికలే టాప్

### 87.90 శాతంతో వారిదే పైచేయి..

### బాలురు ఉత్తీర్ణత 82.68 శాతం

### పార్వతీపురం జిల్లా టాప్, అల్లూరి జిల్లా లాస్ట్

### మే 25 నుంచి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ

### విజేతలైన విద్యార్థులకు మంత్రి లోకేష్ అభినందనలు

**విజయవాడ,ఏప్రిల్ 30,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో 2026 విద్యా సంవత్సరానికి సంబంధించి పదో తరగతి ఫలితాలు వెలువడ్డాయి."ఎక్స్' వేదికలో ఫలితాలను విద్యాశాఖ మంత్రి లోకేశ్ విడుదల చేశారు. పదో తరగతి పరీక్ష ఫలితాల్లో విజయం సాధించిన విద్యార్థులకు మంత్రి లోకేశ్ అభినందనలను తెలియజేశారు. ఫెయిల్ అయినవారు నిరాశ చెందకుండా మళ్లీ ప్రయత్నించాలని సూచించారు. విద్యార్థుల భవిష్యత్తుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని హామీ ఇచ్చారు. ఇక పదో తరగతి ఫలితాల్లో ఉత్తీర్ణత శాతం 85.25గా నమోదైంది. పదో తరగతి ఫలితాల్లో గతేడాది 81.14 ఉత్తీర్ణత శాతం నమోదు కాగా ఈ ఏడాది ఉత్తీర్ణత మరింత మెరుగైంది. ఈ ఏడాది పదో తరగతి ఫలితాల్లో బాలికలే పైచేయి సాధించారు. బాలికల ఉత్తీర్ణత శాతం 87.90గా ఉండగా, బాలురు ఉత్తీర్ణత శాతం 82.68గా నమోదైంది. ప్రభుత్వ పాఠశాలల్లో >>2

### అంతర్జాతీయ స్థాయిలో

# అమరావతి

### క్వాంటం వ్యాలీ ట్విన్ టవర్ల నిర్మాణంతో మౌలిక వసతులు



గురువారం అమరావతిలో చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ సమావేశం దృశ్యం

### ఎస్టీఎఫ్‌లో 385 మంది హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతి

### ఢిల్లీలో కొత్త ఆంధ్రప్రదేశ్ భవన్ నిర్మాణం

### సిఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన కేబినెట్ భేటీలో 26 అంశాలకు ఆమోదం

**విజయవాడ,ఏప్రిల్ 30,ప్రభాతవార్తప్రతినిధి:** అంతర్జాతీయ స్థాయి రాజధానిగా అమరావతిని తీర్చిదిద్దే క్రమంలో రూపొందించిన ప్రణాళికలను అమలు చేసే దిశలో అత్యంత క్రియాశీలకంగా వ్యవహరిద్దామని ఏపీ సీఎం చంద్రబాబు స్పష్టం చేసారు.ఉద్యోగ, మౌలిక వసతులు, వ్యవసాయం, పట్టణాభివృద్ధి, పెట్టుబడులు వంటి అంశాలపై రాష్ట్ర మంత్రివర్గం కీలక నిర్ణయాలు తీసుకుంది. ఈ సందర్భంలో సీఎం చంద్రబాబు 20కిపైగా అజెండాల అంశాలపై చర్చ సందర్భంగా పలు మార్గదర్శకాలు జారీ చేసారు.ఈ క్రమంలోనే మున్సిపాలిటీలకు చెందిన ఆస్తుల లీజ్ రెన్యూవల్, అద్దె నిర్ణయ విధానాల సవరణలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రాష్ట్రంలోని అన్ని పట్టణ స్థానిక సంస్థల్లో మ్యూటేషన్ ఛార్జీలను ఒకే విధంగా అమలు చేసే చట్ట సవరణ ప్రతిపాదనలకు ఆమోదం తెలిపింది. అమరావతిలో పలు కీలక నిర్మాణాలకు సంబంధించి క్యాబినేట్ పరిపాలనా అనుమతులు మంజూరు చేసింది. సీఎం చంద్రబాబుఅధ్యక్షతన సచివాలయంలో సమావేశమైన మంత్రివర్గం 20కుపైగా అజెండా అంశాలకు ఆమోదం తెలిపింది. స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ 2000 బ్యాచ్‌కు చెందిన 385 మంది కానిస్టేబుళ్లను హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతి కల్పించే ప్రతిపాదనకు ఆమోదించింది. రాష్ట్రంలోని అన్ని పట్టణ స్థానిక సంస్థల్లో మ్యూటేషన్ ఛార్జీలను ఒకే విధంగా అమలు చేసే చట్ట సవరణ ప్రతిపాదనలకు అంగీకారం తెలిపింది. హైకోర్టు, జిల్లా న్యాయస్థానాల్లో చీఫ్ కోర్ట్ మేనేజర్, సీనియర్ కోర్ట్ మేనేజర్లు, కోర్ట్ మేనేజర్లతో కలిపి 21 కొత్త పోస్టులు సృష్టికి ఆమోదం లభించింది. దిల్లీలోని ఏపీ భవన్‌లో అడ్వకేట్స్ఆన్‌రికార్డ్ కార్యాలయంలో ఆఫీస్ మేనేజర్ పోస్టును సెక్షన్ ఆఫీసర్‌గా అప్‌గ్రేడ్ చేసే ప్రతిపాదనకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఏపీ ఇన్సిటిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్మెంట్, ఈటీసీ శిక్షణ కేంద్రాల్లో 20 పోస్టులు (6 రెగ్యులర్, 14 అవుట్ సోర్సింగ్) సృష్టించే ప్రతిపాదనకు ఆమోదం లభించింది.

**ఢిల్లీలో కొత్త ఏపీ భవన్ నిర్మాణం**

అదనంగా మరో 9 ఆఫీస్ సబ్ఆర్డినేట్ పోస్టులను అవుట్‌సోర్సింగ్ ద్వారా భర్తీ చేసే ప్రతిపాదనకు అంగీకారం తెలిపింది. ప్రకాశం జిల్లా రామాయపట్నంలో నిర్మిస్తున్న గ్రీన్‌ఫీల్డ్ పోర్ట్ ప్రాజెక్ట్ నిర్మాణ పనులకు రూ.354 కోట్ల మేర పాలనా అనుమతులకు క్యాబినెట్ ఆమోదించింది. ఏపీ మార్క్‌ఫెడ్‌కు రూ.1800 కోట్ల రుణం పొందేందుకు ప్రభుత్వ గ్యారంటీ ఇచ్చే ప్రతిపాదనకు అలానే ఢిల్లీలో 11.5 ఎకరాల్లో రూ.124.50 కోట్ల అంచనాతో కొత్త ఏపీ భవన్ నిర్మాణ ప్రతిపాదనకు అంగీకారం తెలిపింది. నెల్లూరు, కాకినాడ, కర్నూలు, కడప ప్రాంతాల్లో వేస్ట్‌టు ఎనర్జీ ప్లాంట్ల ఏర్పాటుకు ప్రాజెక్ట్ విలువపై 2% స్టాంప్ డ్యూటీ మినహాయింపు ఇచ్చే ప్రతిపాదనకు ఇంక కృష్ణా నది తీర రక్షణ పనులకు రూ.443.26 కోట్లతో 3ప్యాకేజీలకు సవరించిన పరిపాలనా అనుమతులు ఇచ్చారు.

**క్వాంటం వ్యాలీ ట్విన్ టవర్ల నిర్మాణానికి రూ.1208.41 కోట్లు వ్యయం**

అమరావతిలో క్వాంటం వ్యాలీ ట్విన్ టవర్ల నిర్మాణానికి రూ.1208.41 కోట్లు వ్యయం చేసేందుకు మంత్రివర్గం అమోదం తెలిపింది. సచివాలయ, జీఏడీ, హెచ్ఓడీ టవర్ల నిర్మాణంలో ఫాసేడ్, గ్లేజింగ్, క్లాడింగ్ పనులు చేపట్టేందుకు గానూ రూ.2540 కోట్ల వ్యయం చేసేందుకు, రాష్ట్ర శాసనసభ భవనంలో వివిధ సివిల్ స్ట్రక్చర్ పనులకు గానూ రూ.798 కోట్లను వ్యయం చేసేందుకు ఆమోదం లభించింది. ఎల్పీఎస్ జోన్ 11లో రోడ్లు, డ్రైన్లు, నీటి సరఫరా, మురుగునీటి పారుదల లాంటి మౌలిక సదుపాయాలను చేపట్టేందుకు ఆమోదం తెలిపింది. రాజధానిలో 220 కేవీ లైన్స్ రీరూటింగ్ చేసేందుకు రూ.1180.54 కోట్ల మేర పరిపాలనా అనుమతులు మంజూరు చేశారు. మొత్తంగా అమరావతిలో రూ.2,540 కోట్లతో పలు అభివృద్ధి చేపట్టాలని ఏపీ మంత్రి మండలి నిర్ణయం తీసుకుంది. అమరావతి 2వ దశ ఎల్పీఎస్ గ్రామాల్లో రైతులకు యాన్యుటీ, పెన్షన్ మంజూరు కోసం నిబంధనల్లో మార్పు చేసేందుకు అమోదం తెలిపింది. మెట్ట భూములకు ఎకరాకు రూ.40 వేల చొప్పున, >>2



# 4న లాసెట్

### 13 జిల్లాల్లోని వంద కేంద్రాల్లో పరీక్షలు

### సిఇటి చైర్‌పర్సన్ ఆచార్య ఉమ

**తిరుపతి,ఏప్రిల్ 30, ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రపదేశ్‌వ్యాప్తంగా మేనెల 4వతేదీ రెండు సెషన్లలో లాసెట్ ప్రవేశపరీక్షలు జరగనున్నాయి. 13 జిల్లాల్లోని వంద పరీక్షా కేంద్రాల్లో నిర్వహించబడతాయి. పరీక్ష ప్రారంభమైన తరువాత నిమిషం ఆలస్యమైనా అభ్యర్థులను అనుమతించరు. పరీక్షలు ప్రారంభానికి కనీసం ఒకటిన్నర గంట ముందుగా అభ్యర్థులు పరీక్షా కేంద్రానికి చేరుకోవాలి.లాసెట్ -2026 ప్రవేశపరీక్ష వివరాలను గురువారం ఉదయం తిరుపతి పద్మావతి మహిళ విశ్వవిద్యాలయంలో ఉపకులపతి, సిఇటిచైర్‌పర్సన్ ఆచార్య వెన్నం, ఉమ, కన్వీనర్ ప్రొఫెసర్ సీత కుమారి మీడియాప్రతినిధులకు వెల్లడించారు.

రాష్ట్ర వ్యాప్తంగా లాసెట్ పరీక్షలను మేనెల 4వతేదీన జరుగుతాయని, ఈ లాసెట్ పరీక్షలకు 30,020మంది విద్యార్థులు ధరఖాస్తు చేసుకున్నారని చెప్పారు. 20,101 మంది పురుషులు, 9,919 మంది >>2

# విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు



### ఆధునిక సాంకేతికతకు అనుగుణంగా విద్యార్థులలో అవగాహన పెంచాలి

### 100 రోజుల ప్రణాళిక రూపొందించిన, ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు సిఎం చంద్రబాబు అభినందనలు

**విజయవాడ,ఏప్రిల్ 30,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలోని విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు రావాలని సీఎం చంద్రబాబునాయుడు అన్నారు.ఆధునీక సాంకేతికత అవసరతలకు అనుగుణంగా క్షేత్రస్థాయి నుంచి విద్యార్దులకు అవగాహన కల్పించాలన్నారు.కోర్సుల ఫోర్ క్యాస్టింగ్ జరగాలని అవసరం ఉందన్నారు. పాఠశాల, ఇంటర్, ఉన్నత విద్యా విభాగాలపై సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు...రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలు అందిస్తున్న కోర్సుల రీస్ట్రక్చరింగ్ జరగాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం.రీసెర్చ్, ఇన్నోవేషన్, స్టార్టప్ లను ప్రోత్సహించేలా విద్యా వ్యవస్థ మార్పులు అందిపుచ్చుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు.క్వాంటం టెక్నాలజీపై కోర్సును ప్రారంభించిన ఆంధ్రా యూనివర్సిటీని అభినందించారు.ఏయూకి ప్రభుత్వం నుంచి రూ.500 కోట్లు ఇస్తామని చంద్రబాబు ప్రకటించిన విషయం ప్రస్తావించారు. విద్యారంగంలో ప్రత్యేకించి మంచి సంస్కరణలు తీసుకుని రావడంలో ఉన్నత విద్యాసంస్థలు ఏర్పాటులో మంత్రి లోకేష్ చేస్తున్న కృషిని ఆయన అభినందించారు.ప్రపంచ స్థాయీ వర్సిటీలతో ఏపీ విశ్వవిద్యాలయాలు పోటీ పడేలా చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. వర్సిటీలు అంటే డిగ్రీలు, పట్టాలు ఇచ్చే కేంద్రాలు కాకుండా సమాజం కోరుకునే ఆవిష్కరణలకు వేదిక కావాలన్నారు. విద్యార్థులు సంపద సృష్టించే మార్గదర్శకులుగా తయారుకావాలని సూచించారు. పదవ తరగతిలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు ముఖ్యమంత్రి చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు. గత ఏడాది 81.1 శాతంగా ఉన్న ఉత్తీర్ణత శాతం ఈ ఏడాది 85.25 శాతానికి పెరిగిందని అన్నారు. బాలుర కంటే బాలికల ఉత్తీర్ణతా శాతం 5.22 శాతం ఎక్కువగా ఉండటం సంతోషకరమని వ్యాఖ్యానించారు. మంత్రి లోకేష్ విద్యాశాఖ రూపొందించిన 100 రోజుల ప్రణాళికతో ఉత్తమ ఫలితాలను సాధించడం ప్రశంసనీయమని అన్నారు. సమీక్షకు ఐటీ, విద్యాశాఖ మంత్రి నారాలోకేష్, విద్యాశాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు.

**ప్రత్యర్థి పక్షం చేస్తున్న విమర్శలను తిప్పికొట్టాలి: సిఎం చంద్రబాబు**

ప్రత్యర్థి పక్షం ప్రభుత్వ అభివృద్ధిపై చేస్తున్న విమర్శలను ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలని మంత్రులకు ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు.సింగపూర్‌లో మంత్రుల శిక్షణపై వైసీపీ నేతలు రాద్ధాంతం చేయడంపై ఏపీ కేబినెట్‌లో చర్చించారు.ఈ సందర్భంగా ఆయన మంత్రులతో మాట్లాడుతూ మనం పాలనలో శిక్షణ కోసం, సంపద పెంపు కోసం వెళ్లాం. సింగపూర్ వాళ్లు ఎవరికీ ఇవ్వని అవకాశం మనకు ఇచ్చారు. దీనిపై కూడా వైసీపీ >>2



గురువారం కుప్పం కోర్టు నుంచి బయటకు వస్తున్న పూడి శ్రీహరి

### పూడి శ్రీహరికి

# ఇటు బెయిలు అటు అరెస్టు

**కుప్పం, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:** మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మాజీ సిపిఆర్వో పూడి శ్రీహరికి కుప్పం కోర్టులో బెయిల్ మంజూరైంది. అయితే మరో కేసులో గుంటూరు జిల్లా పోలీసులు అరెస్ట్ చేసి గుంటూరుకు తీసుకెళ్లారు. గురువారం ఉదయం పూడి శ్రీహరిని కుప్పం పోలీసులు కుప్పం కోర్టులో హాజరు పరిచారు. వాదోపవాదాలు విన్న తర్వాత న్యాయమూర్తి శ్రీహరికి యాభైవేల సొంత పూచీకత్తుతో బెయిల్ మంజూరు చేశారు. అలాగే అతనికి 35సి(3)బిఎన్ఎస్ఎస్ నోటీసులు అందించాలని ఆదేశించారు. కాగా అప్పటికే కుప్పం కోర్టు బయట గుంటూరు జిల్లా కొత్తపేట పోలీసులు వేచి ఉన్నారు. >>2

# న్యాయశాఖలో కొత్తగా 21 పోస్టులు

### హోంశాఖలో 20 యేళ్లకు పైగా పెండింగ్‌లో ఉన్న పదోన్నతులకు ఆమోదం: మంత్రి పయ్యావుల కేశవ్

**విజయవాడ,ఏప్రిల్ 30,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రాభివృద్దిని అన్ని రంగాలకు పరిమితం చేసి, కార్యదక్షతతో సీఎం చంద్రబాబు ముందుకు నడిపిస్తున్నారని ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు.హోమ్ శాఖ లో 20ఏళ్లకు పైగా పెండింగ్ లో ఉన్న పదోన్నతులకు ఆమోదం తెలిపామని వివరించారు.గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ అభివృద్దిని అన్ని దిశలో జరపడంతో ఆయా ప్రభుత్వ శాఖల్లో దీర్ఘకాలిక అపరిష్కృత అంశాలను పరిష్కరిస్తున్నామన్నారు.న్యాయశాఖలో 21పోస్టులు కొత్తగా సృష్టించామన్నారు. దాదాపు 41అంశాల పై మంత్రివర్గం



నిర్ణయం తీసుకుందని వెల్లడించారు. రాష్ట్ర విభజనలో భాగంగా వచ్చిన భూమిలో దిల్లీలో ఏపీ భవన్ నిర్మాణానికి ఎన్బీసీసీ సంస్థ ఇచ్చిన ప్రతిపాదనలకు ఆమోదం లభించిందన్నారు. రాష్ట్ర సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా నిర్మాణం ఉండాలని సీఎం ఆదేశించారని తెలిపారు. స్వర్ణాంధ్ర భవన్ తరహాలో మంచి పేరు కూడా పెట్టాలని సీఎం సూచించారన్నారు. స్థానిక సంస్థల్లో షాపింగ్ కాంప్లెక్స్, కమర్షియల్ కాంప్లెక్స్ లలో యూనిఫాం రేటు పెట్టి ప్రతి ఏడు 7 శాతం పెంచేలా చర్యలకు క్యాబినెట్ ఆమోదం తెలిపినన్నారు. రాష్ట్రంలోని అన్ని పట్టణ స్థానిక సంస్థల్లో మ్యూటేషన్ ఛార్జీలను ఒకే విధంగా అమలు చేసే చట్ట సవరణ ప్రతిపాదనలకు క్యాబినెట్ నిర్ణయం తీసుకుందని వెల్లడించారు. కృష్ణా నది కుడి కరకట్ట డిజైన్ మార్చి 443.26 కోట్ల తక్కువ ఖర్చుతో చేపట్టే మూడు ప్యాకేజీలకు సవరించిన పరిపాలనా అనుమతులు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. కరకట్ట నిర్మాణ ఖర్చును 1300కోట్ల రూపాయల నుంచి 443.26కోట్లకు తగ్గించామని అన్నారు. 11కిలోమీటర్లు మొత్తం కరకట్టలో 4 కిలోమీటర్లు మేర రోడ్డు కు సంభందించి ఈ చర్యలు ఉంటాయన్నారు. రాజధాని అమరావతి లో పరిపాలన భవనాలకు సంబంధించిన ఖర్చులకు పరిపాలన అనుమతులు మంజూరు క్యాబినెట్లో లభించింది. క్వాంటం వ్యాలీ ట్విన్ టవర్లు ఒక్కోటి 43 అంతస్తులు ఉంటాయని తెలిపారు. సెల్ అండ్ కోర్ స్ట్రక్చర్ కోసం 1200 కోట్లు క్వాంటం వ్యాలీకి 37 లక్షల చదరపు అడుగులకు >>2

# 24 X 7 నాణ్యమైన విద్యుత్

### సిఎం ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్

**విజయవాడ, ఏప్రిల్30,ప్రభాతవార్తప్రతినిధి:** వేసవితో పాటు వాతావరణంలో చోటు చేసుకుంటున్న మార్పుల కారణంగా పెరుగుతున్న పవర్ డిమాండ్ ను అందుకునేందుకు విద్యుత్ సంస్థలు సంసిద్ధంగా ఉన్నాయని సీఎం ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ స్పష్టం చేశారు.విద్యుత్ సౌధ నుంచి విద్యుత్ పంపిణీ సంస్థలతో పాటు ఏఎన్ జి ఈ యల్ (ఏపీ జెన్కో ఎన్ హెచ్ పి సి) జాయింట్ వెంచర్ కంపెనీలతో విడివిడిగా సమీక్షా సమావేశాలు నిర్వహించారు.ఈ సందర్భంగా విజయానంద్ మాట్లాడుతూ, రాబోయే మూడు నెలలు అత్యంత కీలకమని, ప్రజలకు వినియోగదారులకు నాణ్యమైన నమ్మకమైన విద్యుత్ ను 24 గంటలు సరఫరా చేసేందుకు పగడ్బందీగా ప్రణాళికలు రూపొందించుకోవాలని ఆదేశించారు.రాష్ట్రంలో ప్రస్తుతం విద్యుత్ వినియోగం గణనీయంగా పెరుగుతోందని, రోజువారీ డిమాండ్ సుమారు 275 మిలియన్ యూనిట్లు (ఎంయూ)కు చేరిందని పేర్కొన్నారు. ఉష్ణోగ్రతలు పెరగడం, లోడ్ పరిస్థితులు అధికమవుతున్న నేపథ్యంలో, రుతుపవనాలు ప్రారంభమయ్యే వరకు గరిష్ట వేసవి కాలంలో విద్యుత్ సరఫరాను సమర్థవంతంగా నిర్వహించేందుకు సమగ్ర కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. రాబోయే మే, జూన్, జూలై నెలల్లో తీవ్రమైన వేడి పరిస్థితులు, ఎల్ నినో ప్రభావం వంటి అంశాలను దృష్టిలో ఉంచుకొని ఏర్పడే >>2



వీరవాసరం మండలం మత్స్యపురి గ్రామంలో ఇళ్లను కూల్చుతున్న దృశ్యం

### కోర్టు తీర్పుతో పేద ప్రజల ఇళ్లు తొలగింపు

### ఇదేమి సంక్షేమ రాజ్యం.. నిరాశ్రయుల ఆక్రోశం

### మత్స్యపురి గ్రామంలో ఉద్రిక్తత

# గూడు కూలింది.. గుండె చెదిరింది!

**ఏప్రిల్ 30, పశ్చిమ గోదావరి జిల్లా బ్యూరో:** ఏళ్ల తరబడి గూడు కట్టుకుని కాపురముంటున్న పేద గుండెలు కోర్టు నిర్ణయంతో రోడ్డుపాలయ్యాయి. పశ్చిమగోదావరి జిల్లాలో యాదృచ్ఛికంగా ఊహించని పరిస్థితులు తలెత్తుతున్నాయి. దశాబ్దాల తరబడి రోడ్ల పక్కన, కాలువల పక్కన చెరువుల పక్కన నివాసం ఉంటున్న వందలాది మంది పేదలు నిరుపేదలు నిరాశ్రయులవుతున్నారు... కాలుష్యం పేరుతో, ట్యాంకు పోరంబోకు స్థలం పేరుతో రోడ్ల అభివృద్ధి పేరుతో పేద ప్రజల ఇళ్ళను తొలగిస్తున్నారు. వెంటనే వారికి పునారావాసం, కల్పించకపోవడం, ప్రత్యామ్నాయంగా ఇళ్ళు వారు ఇవ్వకపోవడం తో వారు రోడ్ల మీద పడడంతో జన జీవన స్రవంతిలో కలవడానికి, సాధారణ జీవనం తిరిగి ప్రారంభించడానికి ఎన్నో ఆటుపోట్లు ఇబ్బందులుకు గురవుతున్నారు.. ఉండి నియోజకవర్గంలో ఇల్లు తొలగింపు ప్రారంభమై ప్రహసనంగా మారిన విషయం తెలిసిందే.. నేడు తాజాగా భీమవరం నియోజకవర్గం వీరవాసరం మండలం మత్స్యపురి గ్రామంలో గురువారం ట్యాంక్ పోరంబోకులో నివసిస్తున్నారంటూ 27 మంది పేదల ఇళ్ళను అధికార యంత్రాంగం >>2

వార్త

ఒక పనిని బాగా చేయడం మాత్రమే కాకుండా మరింత బాగా చేయాలన్న అదనపు కోరికను కలిగి ఉండడాన్ని సామర్థ్యం అంటారు.

- హెచ్. గిల్బర్ట్స్

# వ్యయం జానెడు.. వ్యర్థం బారెడు!

శక్తికి మించిన సహాయం కానీ, సహకారం కానీ చివరకు కార్యక్రమాలు చేయడం అంత శ్రేయోస్కరం కాదు. మోయలేని భారం తలకెత్తుకుంటే అసలుకే మోసం వస్తుందన్న విషయాన్ని విస్మరించకూడదు. చరిత్రలో ఎన్నో సందర్భాల్లో ఎందరో పెద్దల విషయంలో ఇది రుజువైంది. ఏదో ఒకటి, రెండు సందర్భాల్లో అయితే అర్థం చేసుకోవచ్చు. కానీ అదేపనిగా, ధ్యేయంగా ఆర్థిక పరిస్థితి అర్థం చేసుకోకుండా అందిన కాడికి అప్పు తెచ్చి ఇష్టానుసారంగా వెచ్చిస్తుంటే ఇది వ్యక్తికి కానీ, సంస్థకు కానీ, ప్రభుత్వానికి కానీ ఏదో ఒక నాటికి చేతులు ఎత్తక తప్పని పరిస్థితులు ఏర్పడతాయి. ఇదేమీ కొత్త విషయం కాదు. ఎన్నో సంస్థలు, కుటుంబాలు, వ్యక్తులు ఒకనాడు దేదీప్యమానంగా వెలుగొంది ఆ బాటలో నడిచి పతనావస్థకు చేరుకున్న ఉదాహరణలు కోకొల్లలు. దివాలాకు సంకేతం. ఆస్తులు కుదువ పెట్టుకోవడం, అమ్ముకోవడం అవి కూడా ఆవిరైపోయిన తర్వాత చివరి అంకమే దివాలా. దివాలా అనేది వ్యక్తి విషయంలో తీవ్రంగా పరిణమిస్తారు. ఒకరకంగా సమాజ బహిష్కరణకు గురైనట్లు దివాలా తీసిన వ్యక్తిని కానీ, కుటుంబాన్ని కానీ సమాజం ఎలా చేస్తుందో వేరే చెప్పక్కర్లేదు. గత రెండు,మూడు దశాబ్దాలుగా దేశంలో అనేక రాష్ట్రాలు ఇష్టానుసారంగా అప్పుల మీద అప్పులు తెచ్చి కార్యక్రమాలకు హద్దుపద్దు లేకుండా వెచ్చిస్తున్నారు.ఓట్లకోసం, అధికారం కోసం, సీట్ల కోసం ప్రజలు అడిగినవే కాదు అడగనివి, ఊహించని వరాలు కూడా గుప్పిస్తున్నారు. వాటిని తీర్చేందుకు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీ కావు. దీంతో మిగులు, నిధులతో ఉన్న రాష్ట్రాలు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నాయి. వడ్డీయే యేటావేలాది కోట్ల రూపాయలు చెల్లించాల్సి వస్తున్నది. మరొకపక్క పన్నుల మీద పన్నులు వేసి ప్రజల నడ్డి విరుస్తున్నారు. ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వాల ఆర్థిక పరిస్థితి పిట్టను కొట్టా పొయ్యిలో పెట్ట అన్నట్లుగా ఉంది. నెలానెలా ఉద్యోగస్తుల జీతభత్యాలకు కూడా వెతుక్కోవాల్సిన పరిస్థితులు నెలకొంది. మరొకపక్క ప్రజలను ఆరోగ్య పరంగా, ఆర్థికంగా తీవ్రంగా కృంగదీస్తున్న మద్యం ద్వారా ఆదాయం సమకూర్చుకునేందుకు రకరకాల విన్యాసాలు చేస్తున్నారు. మరొకపక్క దళారులు చేసే మోసాలు అన్నీఇన్నీ కావు. కృత్రిమ కొరత సృష్టించి ధరలను సామాన్యులు అందుకో లేనంతగా పెంచేసుకుంటున్నారు. సంక్షేమ కార్యక్రమాల విషయంలో ఆర్థిక పరిస్థితిని ఏమాత్రం పట్టించుకున్నట్లు కన్పించడం లేదు. మనది సంక్షేమ ప్రభుత్వమే, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాల్సిందే. దారిద్ర్యరేఖకు దిగువ ఉన్న లక్షలాది మంది నిరుపేదలకు, బడుగు, బలహీన వర్గాలకు చేయూతనివ్వాల్సిందే. వారికి అన్నిరకాల సహకారాలు అందించాల్సిందే. అందులో మరో అభిప్రాయానికి తావులేదు. ప్రజాస్వామ్యవాదులు ఎవ్వరూదీన్ని వ్యతిరేకించరు, వ్యతిరేకించలేరు కూడా. కానీ వారి పేరుపై జరుగుతున్న దోపిడీ మాట ఏమిటి? అంతులేని అవినీతి సంగతి ఏమిటి? వేలాది కోట్ల రూపాయలు వడ్డీకి తెచ్చుకుంటున్న డబ్బులు ఇలా దుర్వినియోగం కావడం ఎంతవరకు న్యాయమో పాలకులు ఒక్కసారి మనసుపెట్టి ఆలోచించాలి. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి గ్రామీణాభివృద్ధి శాఖ ఇప్పటికే కొన్ని లక్షల కోట్ల రూపాయలు నిరుపేదల అభ్యున్నతికి వెచ్చించారు. ఏపద్దు కింద ఎన్ని వేల కోట్ల రూపాయలు వెచ్చించారో అధికారులకే లెక్కలు దొరకని పరిస్థితి. దారిద్ర్యరేఖకు దిగువనున్న కోట్లాది కుటుంబాలను ఆదుకుని వారిని ఆ దుర్భర పరిస్థితుల నుంచి దాటించామని అంకెలతోసహా వివరిస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లో పరిశీలించినా దారిద్ర్యరేఖకు దిగువనున్న వారి సంఖ్య పది, ఇరవైశాతానికి మించరనివారు స్పష్టం చేస్తున్నారు. కానీ తెలుగు రాష్ట్రాల్లో తెల్లకార్డుల సంఖ్య చూస్తే దారిద్ర్యరేఖకు దిగువనున్న వారి సంఖ్య ఎనభైశాతానికిపైగా ఉంది. రెండూ ప్రభుత్వ విభాగాలే. ఒకదానికి ఒకదానికి పొంతన ఉండదు. ఇందులో ఏది సత్యం? ఏది అసత్యమన్నది పాలకులకు తెలియంది కాదు. ఒకటి, రెండు కాదు, యేటా వేలాది కోట్ల దళారుల కైవసం అయిపోతున్నది. బినామీ, బోగస్, కార్డులను ఏరివేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నా అంతగా సఫలీకృతం కావడం లేదు. దేశవ్యాప్తంగా చూసినా ఎన్ని లక్షల బోగస్ కార్డులు ఉన్నాయో లెక్కలకు అందదు. ఈ కార్డులపై పేదలకు ప్రభుత్వం ఇచ్చే పెన్షన్లు, బియ్యం ఒకటేమిటి ఇండ్లతోసహా భోంచేశారు. ఇదంతా అందరికి తెలిసిన బహిరంగ రహస్యమే. అనర్హులను పూర్తిగా ఏరివేయలేని నిస్సహాయ, నిర్భాగ్య పరిస్థితి. దళారుల ఆట కట్టించలేని దౌర్భగ్య పరిస్థితి. మరొకపక్క అవినీతి విజృంభించిపోతున్నది. ఇంకొక పక్క రైతులకు గిట్టుబాటు కాన రావడం లేదు. అందుకే ఆత్మహత్యల పరంపర కొనసాగుతున్నది. ఈ సంక్షేమ కార్యక్రమాన్ని కొందరు దళారులకు,మరికొందరు వ్యాపారులకు కల్పతరువుగా మారుతున్నాయి. లాభాల కోసమే వ్యాపారాలు చేస్తున్నారనేది వాస్తవం. కమిషన్ల కోసమే దళారులు ఉన్నారనేది కూడా నిజం. అలా వ్యవహరిస్తే అందుకు పెద్దగా తప్పు పట్టలేం. కానీ నెలనెలా ప్రజాసొమ్మును జీతభత్యాల రూపంలో తీసుకుంటున్న కొందరు అధికారులను విమర్శించే కంటే వీరిని ప్రోత్సహిస్తున్న రాజకీయ నాయకులను నిందించాలి. ఏదిఏమైనా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, నిర్మాణాత్మక కార్యక్రమాల నిధులు పక్కదారి పట్టకుండా దళారుల పాలు కాకుండా రాజకీయాలకు అతీతంగా అందరూ నడుం కట్టాల్సిన తరుణమిది. ప్రజాపాలకులు అనేవారు ప్రతిపైసా ప్రజాసొమ్ముకు కాపలాదారులమనే విషయం విస్మరించరాదు.

గౌరవం అన్నది పదవులు, హోదాలు పొందడంలో లేదు. పదవులు, గౌరవ వాదులకు మనం అర్హులం అనే భావనలోనే గౌరవం ఉంటుంది.



అరిస్టాటిల్

అధికారం నిలుపుకోలేనివారు వేరొకరిపై అధికారం చూపడం భావ్యం కాదు.



ఆస్కార్‌వైల్డ్

## ప్రజావాక్కు



### ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలి

ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటరుతీర్పు అత్యంత పవిత్రమైనది. ప్రజలు ఒకసిద్ధాంతాన్ని నమ్మి తమ ప్రతినిధులను ఎన్నుకుంటారు. అయితే ఇటీవల రాజకీయాల్లో చోటు చేసుకుంటున్న ఫిరాయింపులు ఓటర్ల నమ్మకాన్ని వమ్ము చేస్తున్నాయి. ప్రజాప్రతినిధులు ప్రలోభాలకు గురై పక్షాలు మార్చడం ప్రజాస్వామ్యవిలువలకే గొడ్డలిపెట్టు. ప్రస్తుతం ఉన్న ఫిరాయింపు నిరోధక చట్టం ఆశించిన ఫలితాలను ఇవ్వడం లేదు. ఈ చట్టంలోని లొసుగులను వాడుకుని ప్రతినిధులు స్వార్థప్రయోజనాల కోసం పక్షాలు మారుతున్నారు. ఒక గుర్తుపై గెలిచి మరో పక్షంలోకి వెళ్లడం ఓటర్లను మోసంచేయడమే. ఫిరాయింపులకు పాల్పడినప్పుడు సభ్యత్వం తక్షణమే రద్దు అయ్యేలా కఠిన నిబంధనలు ఉండాలి. సభాపతి నిర్ణయం తీసుకోవడంలో జరుగుతున్న ఆలస్యం ఫిరాయింపుదారులకు వరంగా మారుతోంది.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### విస్తారమైన పంటలు

తెలంగాణకు ఉండే విస్తారమైన వనరులను దృష్టిలో ఉంచుకొని ఉపాధి హామీని వినియోగించి ప్రయోగాలు చేసే అవసరం ఉంది. తెలంగాణలో పెరిగిన నీటి వసతి కారణంగా విస్తారంగాపంటలు పండుతున్నాయి. అందులో మక్కలు, వరి వంటివి కొన్ని కోట్ల మెట్రిక్ టన్నులు పండుతున్నాయి. ఉదాహరణకు వరి 2014లో 48 లక్షల మెట్రిక్ టన్నులు పండితే నేడు 4 కోట్ల మెట్రిక్ టన్నులు పండుతున్నది. మరి ఇవన్నీనిల్వచేయడానికి సరిపోయిన గన్నిబాగ్స్ ఉన్నాయా అన్నది పెద్దప్రశ్న అయితే ఒక నాడు పల్లె పల్లెనపల్లెర్లు మొలిసే అనిపాడుకున్న తెలంగాణ నేడు భారతదేశ అన్నంగిన్నెగా తయారైంది.

- భారత అవినాష్, జనగామ

### నిధుల కొరత

నేటి ఆధునిక కాలంలో ఒక దేశాభివృద్ధి ఆదేశ విశ్వవిద్యాలయాలు చేపట్టే పరిశోధనలపైనే ఆధారపడి ఉంటుంది. విజ్ఞాన ఆధారిత సమాజంలో ఆవిష్కరణలు ఆర్థిక వృద్ధికి చోదకశక్తులు. అమెరికా, బ్రిటన్ వంటి అభివృద్ధి చెందిన దేశాలలో విశ్వవిద్యాలయాలు కేవలం బోధనా కేంద్రాలుగా మాత్రమేకాకుండా, అత్యాధునిక పరిశోధనా వేదికలుగా వర్ధిల్లుతున్నాయి. అమెరికా తనమొత్తం దేశీయ ఉత్పత్తిలో 3శాతం కంటేఎక్కువ నిధులను పరిశోధనల కోసం వెచ్చిస్తూ, పరిశ్రమలతో బలమైనఅనుసంధానాన్ని కలిగి ఉంది.

- కె.రామారావు, నల్గొండ

### ఉత్తుత్తి మాటలేనా!

ముఖ్యమంత్రి, అటవీశాఖామంత్రి, ప్రభుత్వభూములు అక్రమిస్తే జైలే గతి అని ఈమధ్య ప్రకటనలు ఇస్తున్నారు. మరి ఆచరణలో అది ఏమి కనపడటం లేదు. తిరుపతి జిల్లా బీఎన్ కండ్రిక మండలం కల్లివెట్టు గ్రామం దగ్గర సర్వేనంబర్ 295 లోని అంజూర్ అటవీ భూమిని కల్కి ట్రస్టు వారు ఏరకమైన అనుమతులు లేకుండా ఆక్రమించి ఆశ్రమం నిర్మించారు. ఈ భూమి నీ ఒక వ్యక్తి ఎవరికో అమ్మగా, వారినుండి మేము కొన్నాము అని కల్కి ట్రస్టు వారు ప్రభుత్వానికి సమాధానం ఇచ్చారు. ఒరిజినల్ పత్రాలు లేకుండా 21 ఎకరాల భూమిని కల్కి ట్రస్టు వారికి ఎలారిజిస్టర్ చేశారు? ఎవరికి ఎంత ముట్టినది ? తేల్చాలి. అది వాస్తవంగా అటవీ భూమి చుట్టూ డీప్ అంజూర్ అటవీ భూమి ఉండగా మధ్యలో ప్రవేట్ ల్యాండ్ ఎలా ఉంటుంది,? రెవెన్యూ వారిని మేనేజ్ చెసి కల్కి వాళ్ళు రిజిస్టర్ చేయించుకున్నారు.

- నార్నేవెంకట సుబ్బయ్య, ప్రకాశం జిల్లా

### తోటివారితో పోల్చుకోకూడదు

పబ్లిక్ పరీక్షల్లో ఏదైనా తరగతి లేదా ఇంటర్ పరీక్ష ఫలితాలు వెల్లడించిన తర్వాత కొంత మంది విద్యార్థులు వారి సహచర మిత్రులు కాస్త ఎక్కువ మార్కులు వచ్చిన తరుణంలో లేదా ఆశించిన ఫలితం రానప్పుడు కుంగుబాటు మరీ విపరీతమై అందరికీ బాధాకరమైన పనికి ఆలోచనా రహితంగా సొంత నిర్ణయాలు తీసుకోవడం ప్రసక్తే లేదు. పరీక్ష తర్వాత సంతృప్తి లేనప్పుడు వెంటనే రెండోమారు ప్రయత్నానికి పూర్తి ధ్యానంతో దృష్టిసారించాలి. జీవితంలో ఇదేమీ ఆఖరి ఛాన్సు కాదు. తోటివారితో పోల్చుకోవడం సందర్భంకానేకాదు. తల్లితండ్రులకు ఆనందం లేదా భరోసా కలిగించాలి. చదువుమీద విశ్వాసం దానికి తగిన శ్రమవారికి వారే పెంచుకోవాలి. బలహీనత ధోరణి ఎక్కడైనా కష్టాలు తెస్తుందని గుర్తెరగాలి

- బొల్లోజు మేఘనాదం, విశాఖపట్నం

### నిధులను విడుదల చేయాలి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఫీజ్ రీయంబర్స్‌మెంట్ బకాయి నిధులను సకాలంలో విడుదల చేయక పోవడం వల్ల ప్రైవేట్ కళాశాలల యాజమాన్యం ఫీజ్‌లు చెల్లించాలని విద్యార్థులపై వత్తిడి చెయడం వల్ల ఫీజ్‌లు చెల్లించే ఆర్థిక స్తోమత లేని విద్యార్థులు మధ్యలోనే చదువు మానేసే ప్రమాదం ఉంది. రాష్ట్ర ముఖ్యమంత్రి మీనమేషాలు లెక్కించకుండా ఫీజ్ బకాయినిధులను విడుదలచేసి నిరుపేదలు ఉన్నత విద్యనభ్యసించేలా సహకరించాలి.

-బూర్గుపల్లి కృష్ణ యాదవ్, హైదరాబాద్

గమనిక: ఎడిటోరియల్ పేజీలో ప్రచురితమయ్యే వ్యాసాలలోని అంశాలు, విశ్లేషణలు వ్యాసకర్త సొంత అభిప్రాయాలు. వాటితో పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. -ఎడిటర్

మన ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు
మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్
(e-mail: editpage@vaartha.com)

# పర్యావరణ అసమతుల్యంతో ఎండ తీవ్రత

**అభివృద్ధి చెందుతున్న ఆధునిక టెక్నాలజీతో సమాంతరంగా పర్యావరణానికి కూడా హాని కలుగకుండా వాతావరణాన్ని పరిరక్షించుకునే విధానాలు మానవుడు అవలంబించగలగాలి. లేకుంటే అత్యధికంగా ఎండ తీవ్రతతో వచ్చే ఉపద్రవాలు మానవాళికి తీవ్ర నష్టం కలిగించడమే కాకుండా మానవుడు ప్రకృతిలో చేసేటువంటి వ్యతిరేక కార్యకలాపాలు మానవజాతి ఒక మచ్చగా మిగిలిపోతాయి. తద్వారా భూగోళంపై జీవకోటి అస్తవ్యస్తమైపోయే ప్రమాదం లేకపోలేదు. ఎండ తీవ్రత వల్ల మానవులతో పాటు సహజంగా భూమిపై సంచరించే పక్షులు జంతు జాతి అంతరించిపోయే అవకాశం లేకపోలేదు. పరిసరాల చుట్టూ సమతుల్యమైన పర్యావరణం కొరకు అవసరమైన చోట ప్రకృతివనములను సమృద్ధిగా పెంచుకునేందుకు ప్రతి ఒక్కరు మరింత భాగస్వాములు కావాలి. ఈక్రమంలో ఇకనైనా మానవులు ప్రత్యక్షంగా పరోక్షంగా పర్యావరణానికి నష్టం కలిగించే విధానాలకు స్వస్తి పలికి పర్యావరణ పరిరక్షణకు మరింత తోడ్పాటును అందించవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంటుందేమో.**

దాడిశెట్టి శ్యామ్ కుమార్

ప్రస్తుతం ఎండాకాలం ప్రారంభ దశలోనే తీవ్రమైన వేడితోపాటు వడ గాలులు అధికమవుతున్నాయి. ఈ క్రమంలో కాలాలకు అనుగుణంగా భూగోళంపై అనేక వాతావరణ మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ముఖ్యంగా వేసవి కాలంలో నిరంతరం ఉండే వేడికన్నా అత్యధిక ఉష్ణోగ్రతలు గణనీయంగా నమోదు కావటం ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేసే విధంగా వీస్తున్న వడ గాలులతో ఇంట్లో నుండి బయటకు రావడానికి సంకోచించవలసిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. సూర్యుడి నుండి భూమి గ్రహించిన అధిక వేడిని తిరిగి భూతలం నుండి పైకి వెళ్లకుండా వేడి త్వరగా చల్లగా కాకుండా మోతాదుకు మించి భూ వాతావరణంలోకి అధికంగా విడుదలవుతున్న కార్బన్ డయాక్సైడ్ లాంటి విష వాయువులు అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నాయి. ఈ క్రమంలో భూ ఉపరితలం వాతావరణం అత్యధిక ఉష్ణోగ్రతలు కలిగి ఉండటం వల్ల మానవులు తట్టుకునే ఉష్ణోగ్రత కంటే అధికమైన ఉష్ణోగ్రతలు నమోదై తీవ్రమైన గ్లోబల్ వార్మింగ్ ప్రభావం ఏర్పడి అనేక ప్రమాదాలకు కారణం అవుతున్నాయి. దీనికి ప్రధానంగా మానవుడు భూగోళం మీద పర్యావరణ పరిరక్షణపై మరింత శ్రద్ధ తీసుకోకపోవడమే అనిపిస్తుంది. భూ వాతావరణంలో సహజంగా ఉండే వివిధ వాయువుల నిష్పత్తి కంటే భూమి పై మరింతగా కలుషిత వాయువులు ఎక్కువవుతున్నాయి. దీనికి ప్రధానంగామానవ అవసరాలకు ఉపయోగిస్తున్న మోతాదుకు మించిన ఇంధనాలు వాడకం, మితిమీరిన పారిశ్రామికీకరణ, కార్బన్డయాక్సైడ్, విషవాయువును స్వీకరించి స్వచ్ఛమైన ఆక్సిజన్ను విడుదల చేసే పర్యావరణ పరిరక్షణకు అవసరమైన వృక్ష సంపదను సమృద్ధిగా పెంచుకోలేకపోవడం, ఆటవిక ప్రాంతం తరిగిపోతుండడం వంటిఅంశాలపై మానవులు నిర్లక్ష్యధోరణి కలిగి ఉండడంవల్ల అధికంగా విషపూరిత వాయువ్యర్థాలతో వాతావరణం కలుషితం అవుతూ పర్యావరణంపై తీవ్ర ప్రభావం పడుతుంది. ఇటీవల వాతావరణ శాఖ విశ్లేషకుల సూచనలు గమనిస్తే రాబోయే సమీప కాలంలో సూపర్ ఎల్‌నినో వచ్చే అవకాశం లేకపోలేదని వార్తలు వినిపిస్తున్నాయి. అంటే భూమి వేడెక్కడం, అధిక వేడి గాలులు రావడమే కాకుండా ఉష్ణోగ్రతలు గణనీయంగా నమోదు అవుతాయని అంచనా వేస్తున్నారు. ఒకవేళ ఆ పరిస్థితి సంభవిస్తే కరవు కాటకాల వంటి పరిస్థితి ఎదురు కావచ్చుఏమో. ఎండ తీవ్రత వల్ల కూడా భూగర్భ జలాలు అడుగంటి పోవడం వల్ల బావుల్లో, బోర్లలో, చెరువుల్లో, కుంటల్లో నీరు తగినంత లేకపోవడంతో త్రాగు నీటి కరవుతోపాటు వ్యవసాయానికి నీరు లేకపోవడం, పంటలు పండకపోవడం ఇలాంటి అనేక సమస్యలు మానవ సమాజంపై తీవ్రమైన ప్రభావాన్ని చూపే అవకాశం లేకపోలేదు. కొంతమంది స్వార్థపూరిత స్వప్రయోజనాల కొరకు యధేచ్ఛగా ప్రకృతి వనరులను నాశనం చేస్తూ పర్యావరణ వినాశనానికి కారణం అవుతుండడం వల్లే వాతావరణంలో అసాధారణ పరిస్థితులు ఏర్పడుతూ అధిక ఎండ తీవ్రతలతో జనజీవనం అస్తవ్యస్త



వం కావడం సర్వసాధారణం అవుతున్నదని అనిపిస్తుంది. కొన్నిసార్లు మానవులు ఎండ తీవ్రతను తట్టుకోలేక ప్రాణాపాయ స్థితిలో పడిపోతుంటారు. బయట సంచరించే గూడు లేని మూగ జీవాలు జంతువులు, పక్షులు సైతం తీవ్రమైన ఎండ తాకిడికి అల్లాడిపోతున్నాయేమో. మానవాళి తన చుట్టూ ఉన్న పరిసరాల్లో సమతుల్యమైన పర్యావరణంకోసం వృక్ష సంపదను తగినంతగా పెంచుకోలేకపోవడం, ఇష్టానుసారంగా మోతాదుకు మించిన ఇంధనాల వాడకం దీనివల్ల గ్లోబల్ వార్మింగ్ అధికమై వాతావరణ సమతుల్యత లోపించడం వల్ల తీవ్రమైన ఉష్ణోగ్రతలు నమోదు అవుతాయని అర్థం చేసుకోవాల్సిన అవసరం మానవ సమాజానికి ఉండాల్సిందే. స్వప్రయోజనాల కొరకు కావచ్చు మానవ అవసరాలకు కావచ్చు వృక్షాలను ఉపయోగించుకునే రీతిలో మానవాళి మరల సరిపడా వృక్షాలు పెంచకపోవడం వల్ల తరుచుగా వాతావరణ పర్యావరణ సమస్యలు ఏర్పడుతున్నాయి. కానీ ప్రస్తుతం ఆధునిక నాగరికత ప్రపంచంలో మానవుని అవసరాలు సులభతరం చేసుకునే రీతిలోమానవ మేధస్సు ప్రకృతికి సమాంతరంగా కృత్రిమ వాతావరణ యంత్రాలను సృష్టిస్తున్నప్పటికీ, ఇలాంటివన్నీ కూడా సరైన పద్ధతుల్లో వాడినప్పుడు మాత్రమే ప్రయోజనం ఉంటుంది. లేకుంటే వాటి నుండి వచ్చేటువంటి విషతుల్యమైన వాయు వ్యర్థాలు వాతావరణంలో కలిసిపోయి దుష్ప్రభావాన్ని చూపెడుతూ మానవ మనుగడకే ఇబ్బందికరంగా మారే అవకాశం లేకపోలేదు. పట్టణాలు నగరాలలో జన సాంద్రత కూడా అధికం కావడం అవసరాలకు అత్యధిక ఇంధన వాహనాలను ఉపయోగించడం అందులో నుండి వచ్చేటువంటికార్బన్ డయాక్సైడ్ ,కార్బన్ మోనాక్సైడ్ లాంటి విషవాయువులు మోతాదుకు మించి వాతావరణంలో కలిసిపోవడం ఒకఎత్తు అయితే కృత్రిమ యంత్ర పరికరాలు అయినా ఎయిర్ కండిషన్స్, రిఫ్రిజిరేటర్లు, కోల్డ్‌స్టోరేజ్‌ల వాడకం అందులో నుండి తరచుగా వెలువడుతున్న క్లోరోఫ్లోరో కార్బన్లు, హైడ్రో ఫ్లోరో కార్బన్లు వంటి విషతుల్యమైన వాయు పదార్థాలు వాతావరణంలోని ఓజోన్ పొరను దెబ్బతీస్తున్నాయి. తద్వారా విభిన్న ప్రాంతాల్లో ఎండ తీవ్రతలో వ్యత్యాసం గోచరిస్తుంది. ఏదిఏమైనప్పటికీ అధునాతనమైన పద్ధతుల ద్వారా మానవుడు తన అవసరాలను సులభతరం చేసుకునే రీతిలో అనుసరిస్తున్న విధానాలతోపాటు జనసాంద్రత పెరిగిపోతున్న పట్టణ నాగరిక అభివృద్ధిలో తరచుగా పర్యావరణ సమస్యలు ఏర్పడుతున్నాయి. అభివృద్ధి చెందుతున్న ఆధునిక టెక్నాలజీతో సమాంతరంగా పర్యావరణానికి కూడా హాని కలుగకుండా వాతావరణాన్ని పరిరక్షించుకునే విధానాలు మానవుడు అవలంబించగలగాలి. లేకుంటే అత్యధికంగా ఎండ తీవ్రతతో వచ్చే ఉపద్రవాలు మానవాళికి తీవ్ర నష్టం కలిగించడమే కాకుండా మానవుడు ప్రకృతిలో చేసేటువంటి వ్యతిరేక కార్యకలాపాలు మానవజాతి ఒక మచ్చగా మిగిలిపోతాయి. తద్వారా భూగోళంపై జీవకోటి అస్తవ్యస్తమైపోయే ప్రమాదం లేకపోలేదు. ఎండ తీవ్రతవల్ల మానవులతో పాటు సహజంగా భూమిపై సంచరించే పక్షులు జంతుజాతి అంతరించిపోయే అవకాశం లేకపోలేదు. పరిసరాల చుట్టూ సమతుల్యమైన పర్యావరణం కొరకు అవసరమైన చోట ప్రకృతి వనాలను సమృద్ధిగా పెంచుకునేందుకు ప్రతిఒక్కరు మరింత భాగస్వాములు కావాలి. ఈక్రమంలో ఇకనైనా మానవులు ప్రత్యక్షంగా పరోక్షంగా పర్యావరణానికి నష్టం కలిగించే విధానాలకు స్వస్తిపలికి పర్యావరణ పరిరక్షణకు మరింత తోడ్పాటును అందించవలసిన ఆవశ్యకత ఎంతైనాఉంటుందేమో. •

# దేశ నిర్ణయాలు విదేశీ ప్రభావంలో ఉన్నాయా?

డాక్టర్ ఎ. భార్గవరాజ్

భారతదేశం చరిత్రాత్మకంగా అలీన విధానంలో కీలక పాత్ర పోషించింది. కానీ ప్రస్తుతం అమెరికా వైపు వాలుతున్నది, ఈ పరిణామాలు సమతుల్యత" నుంచి 'ఒకవైపు వాలడం' సూచిస్తున్నాయని విమర్శలు ఉన్నాయి. ఒకప్పుడు భారత్ అలీన దేశాలకు నాయకత్వం వహించి ప్రపంచానికే శాంతి దేశంగా, మధ్యవర్తిత్వం వహించే విధంగా ఉండేది. కానీ ప్రస్తుతం మన దేశ పరువు ప్రపంచ దేశాలతో ముఖ్యంగా అమెరికా అధ్యక్షుడు మాటలు, మన విదేశీ వ్యవహారాల దగ్గర పరువుపోతోంది. భారత విదేశాంగ విధానం ప్రస్తుతం మారుతున్న దిశలో వుంది. భారత్‌ను నరకంతో పోల్చడంపై విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ మాట్లాడుతూ ఆ కథనాలను చూశాము వాటిని అక్కడితో వదిలేస్తున్నామని చెప్పారు. ఇది సరైన సమాధానమేనా. ట్రంప్‌ను మాటమాటకి మా మిత్రుడు అనిచెప్పే ప్రధాని, ట్రంప్‌కి సమాధానం చెప్పలేడా లేదా నోరు రాదా? 2014 కు ముందు మన్మోహన్ సింగ్‌ను మౌనముని అని ప్రతిసారి విమర్శించిన ప్రధాని ఇప్పుడు మూగముని అయ్యాడని తెలుస్తోంది. భారతదేశం ప్రపంచ శక్తులతో భాగస్వామ్యం చేస్తుందా? లేక వాటి ప్రభావం వల్ల నడుస్తుందా? అనేది కేవలం విమర్శ కాదు, ఒక దేశ భవిష్యత్తుపై ఆలోచనను రేకెత్తిస్తోంది. ప్రధాని విదేశీ పర్యటనలలో భారత్ గురించి ఆయన చేసిన వ్యాఖ్యలు లేదా విదేశీ నేతలు భారత్ను అవమానించినప్పుడు ఆయన మౌనంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రతిపక్షాలు విమర్శకులు ప్రధాని 'దేశభక్తి'ని ప్రశ్నిస్తున్నారు. డోనాల్డ్‌ట్రంప్ వంటి విదేశీ నేతలు భారత దేశంపై అవమానకరమైన వ్యాఖ్యలు చేసినప్పుడు, ప్రధాని మౌనంగా ఉన్నారని, ఇది దేశ బలహీనతకు సంకేతమని, చేతగానితనంగా ప్రపంచ దేశాల మధ్య నిలుపుతున్నారు. ప్రపంచ వేదికలపై భారతదేశానికి గుర్తింపు పెరిగిందని, మోదీ పాలనలో దేశం 'విశ్వగురువు'గా ఎదుగుతోందని కేంద్రనాయకులు వాదిస్తారు. భారత్ పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు పతాక స్థాయికి చేరినప్పుడు, తన జోక్యంతోనే ఆపరేషన్ సిందూర్ ముగిసిందని, తద్వారా భారీ ప్రాణ నష్టాన్ని తప్పించానని ట్రంప్ పదేపదే చెప్పుకొచ్చారు. వీటిపై ప్రధాని నోరుమెదపలేదు. విదేశీ నేతల వ్యాఖ్యలపై మౌనం అనేది కొన్నిసార్లు దౌత్యపరమైన వ్యూహంకావచ్చు లేదా వాణిజ్య లేదా భౌగోళిక ప్రయోజనాల కోసం తీసుకున్న నిర్ణయం కావచ్చు. కానీ ఒక దేశాన్ని మాటమాటకి అగౌరపరచి మాట్లాడడం, దానికి ప్రధాని మౌనం వహించడం దేశ కీర్తికి మంచిదికాదు. అమెరికా పర్యటనలో ఒక అధికార పార్టీకి చెందిన రామ్‌మాధవ్ వంటి కీలక నాయకుడు ఆషామాషీ కాదు, పార్టీ వ్యూహకర్త మేము మీరు చెప్పిన అన్నింటికి ఒప్పుకున్నాము కదా ...రష్యా నుంచి ఆయిల్ కొనడం తగ్గించాము, మీరు వేసిన 50 పన్నులకు ఒప్పుకున్నాము, ఆయుధాలు మీ దగ్గరే కొన్నాము ఇలా మేము అన్నీ చేశాం, ఇంకా ఎందుకు ఒత్తిడి? అనే భావనను రామ్ మాధవ్ వెలిబుచ్చడం ఒక విధంగా అమెరికా భారత్ సంబంధాల్లో అసమానతను సూచిస్తావుంది. అంటే ఇదికేవలం భారత ప్రభుత్వంపై విమర్శ మాత్రమే కాదు, అంతర్జాతీయ సంబంధాల అసమానతపైకూడా ఎలా ఉందో తెలుస్తోంది. ఇది స్వతంత్ర విదేశాంగ విధానంపై సందేహాన్ని కలిగిస్తోంది. ఈ భరింపులు ఎవరికోసం దేశం కోసమా లేక వ్యక్తిగత పరువు కోసమా లేక కార్పొరేట్ల కోసమా అనేది ప్రధాని సెలవివ్వాలి. దేశీయ నిర్ణయాలపై బాహ్య ప్రభావం ఉందా? అనే ప్రశ్న ప్రభుత్వం ప్రచారం చేసే ఆత్మనిర్భర్ భారత్‌కు ముమ్మాటికీ వ్యతిరేక సంకేతమే. 1971లో అమెరికా అధ్యక్షుడు రిచర్డ్ నిక్సన్ పాకిస్థాన్‌కు మద్దతుగా భారత్‌ను హెచ్చరించారు. అయితే ఇందిరా గాంధీ ఏమాత్రం భయపడకుండా అమెరికా మాకు యజమాని కాదు అని ముఖంమీదే స్పష్టంచేశారు. అమెరికా బెదిరింపులకు ఆమె తలొగ్గలేదు. అమెరికా వెళ్ళినప్పుడు, నిక్సన్ ఆమెను తక్కువ చేసి మాట్లాడినా ఆమె హుందాగా, ధైర్యంగా సమాధానమిచ్చారు. మేక్ ఇన్ ఇండియా నినాదం ఉన్నప్పటికీ, రక్షణ రంగంలో విదేశాలపై ఆధారపడటం పెరిగింది. ముఖ్యంగా విదేశీ పెట్టుబడులకు అధిక ప్రాధాన్యతనివ్వడం, కార్పొరేట్ అనుకూల విధానాలు పాటించడం ప్రజా రంగసంస్థలను ప్రైవేటీకరణ చేయడం కూడా విదేశీ ప్రమేయమే ఎక్కువగా ఉందని తెలుస్తోంది. స్వతంత్రతను కోల్పోవడం ప్రమాదకరం, విదేశీ జోక్యంపెరగడం, దేశ ప్రయోజనాలు పక్కన పడే ప్రమాదం వుంది. స్వాతంత్ర్య భారతదేశ చరిత్రలో ఇటువంటి ప్రధాని లేరని భవిష్యత్తులో చరిత్రే సమాధానం చెబుతుంది. •

# శ్రమ జీవులకు నిరంతర స్ఫూర్తి మేడే



వాసం శెట్టి సుభాష్

దేశానికి కర్షకుడి అవసరం ఎంత ఉందో కార్మికుడి అవసరం కూడా అంతే ఉంది. అభివృద్ధిలో కార్మిక రంగానిది కీలక పాత్ర. శ్రీ శ్రీ అన్నట్లు శ్రమకు మించిన ఆయుధం లేదు. శ్రమ శక్తి లేనిదే ఏ దేశ అభి వృద్ధి జరగదు. అందుకే శ్రమను గౌరవించాలి, గుర్తించాలి. శ్రమ దోపి డికి వ్యతిరేకంగా ఎందరో మహానుభావులు జరిపిన పోరాట ఫలితంగా కార్మిక లోకంలో చైతన్యం వెల్లివిరిసిం ది. ఆనాటి దోపిడి విధానాలను సమూలంగా మార్చుకుని కార్మికులు తమ హక్కులను సాధించుకున్న రోజు మేడే. కార్మిక శక్తి లేనిదే సమాజం ముందుకు వెళ్ళదు. కార్మికుడు తన చెమట చుక్కలను, రక్త మాంసాలను కరిగించి పని చేస్తేనే ఈ ప్రపంచం ముందుకు సాగుతుంది. వారి శ్రమకు తగిన గుర్తింపు ఇస్తూ జరుపుకునే పండుగే కార్మిక దినో త్సవం. మే డే కార్మికుల ఐక్యత, పోరాటాలకు నిదర్శ నంగా నిలుస్తుంది. నేడు 140వ మేడే పండుగను జరుపుకోవడంతో పాటు చంద్రన్న సారథ్యంలోని కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలతో రాష్ట్ర శ్రామికుల్లో ఆనందం వెల్లివిరుస్తున్నది. 19వ శతాబ్దంలో పరిశ్రమల్లో పని చేసేందుకు అసంఖ్యాకంగా కార్మికుల అవసరం ఏర్పడింది. పెట్టుబడి దారులు శ్రామికులతో బానిసల్లాగా పని చేయించి అధిక లాభాలు పొందుతుండేవారు. కనీస వసతులైన తిండి, బట్ట, నివాసం వంటివి కల్పించకుండా కనీసం రోజుకు 16 నుంచి 20 గంటలు పని చేయించేవారు. పని స్థలాల్లో సరైన గాలి, వెలుతురు ఉండేవి కావు. దాంతో కొందరు కార్మికులు ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోయేవారు. ఈ పరిస్థితికి భిన్నంగా, శ్రమదోపిడీ నుంచి బయటపడేందుకు కార్మికులు తమ హక్కుల కోసం రక్తం చిందించి పోరాడి సాధించుకున్న రోజే మేడే. కార్మికుల శ్రమకు తగిన గుర్తింపు ఇస్తూ ఎనిమిది గంటల పని దినం అమల్లోకి రావడంతో జరుపుకునే పండుగే కార్మిక దినోత్సవం. మే డే ఒక చారిత్రాత్మక చైతన్య దినం. చికాగోలో ఉన్న కొంత మంది ప్రాణత్యాగం చేసి ప్రపంచంలోని కార్మిక వర్గాలకు కొత్త వెలుగును ప్రసాదించిన రోజు. ప్రజల శ్రమను రోజుల తరబడి దోచుకున్న సమయంలో మేమూ మనుషులమే. మా శక్తికి కూడా పరిమితులుంటాయి. ఈ చాకిరీ మేం చేయలేమని పనిముట్లు కింద పడేసి ఎనిమిది గంటల పని దినం కోసం పోరాడి చివరకు ప్రాణాలను సైతం తృణప్రాయంగా త్యజించడం కార్మిక వర్గ పోరాట పటిమకు నిదర్శనం. 24 గంటలలో ఎనిమిది గంటలు పని, ఎనిమిది గంటలు విశ్రాంతి, ఎనిమిది గంటలు రిక్రియేషన్ అన్న పద్ధతిని కార్మికులు పోరాటం ద్వారా సాధించుకున్నారు. చికాగో పోరాటం కంటే ముందే భారత దేశంలో కలకత్తాలో కార్మికులు నిర్ణీత పని గంటల కోసం హౌరా




రైల్వే స్టేషన్‌లో1862లో సమ్మె చేశారు. అప్పటివరకు రైల్వే కార్మికులు 10 గంటలు పని చేసేవారు. అయితే ఆ పోరాటం విస్తృత స్థాయిలో ప్రజా పోరుగా మారకపోవడంతో ఉద్యమ స్వరూపాన్ని అందుకోలేదు. 1920లో ట్రేడ్ యూనియన్ ఏర్పడటం మూలంగా అప్పటి నుంచే కార్మికవర్గంలో చైతన్యం పెరగడం మొదలైంది. 1923లో మొదటిసారిగా భారత దేశంలో మేడేను పాటించారు. అప్పటి నుంచి ప్రతి యేడు కార్మికులు ఐక్యంగా మే డేను పాటిస్తున్నారు. కార్మిక శక్తి లేనిదే సమాజం ముందుకెళ్ళదని నమ్మే ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రంలోని శ్రామికుల జీవితాల్లో వెలుగులు నింపుతున్నారు. కార్మికుల సంక్షేమంపై చంద్రన్న ముద్ర స్పష్టంగా కనిపిస్తున్నది. చంద్రబాబుకు ఉన్న అపార అనుభవం, ముందు చూపు వల్ల తమకు మంచిరోజులు వచ్చాయని కార్మికలోకం సంబరపడుతున్నది. అసంఘటిత రంగంలోని భవన నిర్మాణ, ఇతర కార్మికులకు గతంలో అందించిన సంక్షేమ పథకాలను పునరుద్ధరించిన ఘనత చంద్రన్నకే దక్కుతుంది. ప్రసూతికి రూ.20 వేలు, వివాహానికి రూ.40 వేలు, సహజ మరణానికి రూ.60 వేలు, అంత్యక్రియలకు రూ.20వేల చొప్పున ఆర్థిక సాయం అందిస్తున్నారు. అసంఘటిత రంగంలో ఉన్న కార్మికుల్లో ఆధునిక నైపుణ్యాలు, జీవన ప్రమాణాలను పెంచే దిశగాకూటమి ప్రభుత్వం అడుగులు వేస్తున్నది. నిర్మాణ రంగంలో ఉన్న ప్రముఖ కంపెనీలతోసహా వివిధ సంస్థల సహకారంతోవారికి అవసరమైన నైపుణ్య శిక్షణ ఇస్తున్నారు. ఆధునిక నైపుణ్య శిక్షణ ద్వారా రాష్ట్రంలోని కార్మికులు దేశ, విదేశాల్లో ఉపాధి అవకాశాలు పొంది, అధిక ఆదాయం ఆర్జించేలా అవకాశాలు మెరుగు పడతాయని చెప్పవచ్చు. ఇది కూటమి ప్రభుత్వం ఘనతే. నైపుణ్యం పోర్టల్ ద్వారా ఈ డేటాబేసను అనుసంధానించడంతోపాటు కార్మికులు లేటరల్ ఎంట్రీద్వారా వివిధ కోర్సులు అభ్యసించి ఉన్నత విద్యార్హతను సాధించేలా ప్రణాళిక రూపకల్పన జరుగుతున్నది. ఆధునిక పనిముట్లను కార్మికులకు అందించి నైపుణ్యాలు పెంచిఅధిక ఆదాయాన్ని ఆర్జించే అవకాశం కల్పనదిశగా కసరత్తు సాగుతున్నది. రాష్ట్రంలోని 20లక్షల మంది కార్మికులకు నైపుణ్యాలు పెంచేందుకు అనువుగా కార్యాచరణను కూటమిప్రభుత్వంచేస్తున్నది. తరచు కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తూ తీవ్ర అనారోగ్య సమస్యలున్న వారిని గుర్తించి, యూనివర్సల్ హెల్త్ పాలసీతోపాటు కార్మిక శాఖ ద్వారా రూ.2.5 లక్షల వరకు ఉచిత వైద్య చికిత్సలు అందిస్తున్నారు. కార్మిక, కర్షకులు అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూ ముందుకు వెళ్లడం ప్రస్తుతం అత్యంత అవసరం. కార్మికవర్గం పక్షాన నిలబడి వారికి మేలు చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోంది. నాలా చట్టంరద్దు, ఉచిత ఇసుక విధానం, భవన నిర్మాణాలకు, లేఅవుట్లకు అనుమతులు సరళతరంచేయడం వంటి నిర్ణయాలతో ఇప్పటికే నిర్మాణ రంగాన్నినిల బెట్టి లక్షల మంది జీవితాలకు భద్రత కల్పించిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుంది. 175నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కులు, అన్ని ప్రాంతాల్లో పరిశ్రమల ఏర్పాటుతో పెద్దఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు సృష్టిస్తూ కూటమి ప్రభుత్వం కార్మికుల ప్రభుత్వంగా, కష్టజీవుల ప్రభుత్వంగా మారింది. 140వ మేడే సందర్భంగా శ్రామికుల జీవితాల్లో మరిన్ని చంద్రోదయ క్రాంతులు ప్రసరించాలని ఆశిద్దాం. •

(రచయిత: కార్మిక శాఖ మంత్రి)

ong-5_ong-5.qxd 4/30/2026 9:56 PM Page 1



## టెన్త్ ఫలితాల్లో సుబ్బయ్య హైస్కూల్ విద్యార్థుల విశేష ప్రతిభ

**సంతనూతలపాడు, ఏప్రిల్ 30, ప్రభాతవార్త**



ఈ ఏడాది జరిగిన పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో సంతనూతలపాడు మండలం పేర్నమిట్టలోని బీవీ సుబ్బయ్య హైస్కూల్ విద్యార్థులు విశేష ప్రతిభను కనపరిచారు. పాఠశాల విద్యార్థి ఎం.మాధవరెడ్డి 589/600లతో ప్రథమ స్థానాన్ని సాధించారు. ఎం.రాము 583/600 మార్కులతో ద్వితీయ స్థానం సాధించారు. ఎస్.సాయి కృష్ణారెడ్డి 582/600 మార్కులతో తృతీయ స్థానం సాధించారు. గురువారం నాడు పాఠశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో బీవీ సుబ్బయ్య హైస్కూల్ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ బొద్దు కోటిలింగం, శ్రీవిశ్వేశ్వరయ్య ఎడ్యుకేషన్ సొసైటీ ట్రెజరర్ డాక్టర్ బొద్దు రవి ప్రసాద్, హెడ్‌మాస్టర్ వై.వేణుగోపాల్‌రెడ్డి, ఉపాధ్యాయులు, తదితర సిబ్బంది ఆయా ప్రతిభ చూపిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.

## పదవతరగతి పరీక్షా ఫలితాల్లో గురుదత్త విద్యార్థుల విశేష ప్రతిభ

**సంతనూతలపాడు, ఏప్రిల్ 30, ప్రభాతవార్త**




గురువారం వెలువడిన పదో తరగతి పరీక్షా ఫలితాల్లో శ్రీప్రతిభ- శ్రీ గురుదత్త విద్యాసంస్థల విద్యార్థులు విజయఢంకామోగించారు. రాష్ట్రస్థాయిలో అత్యధికంగా 583, 557, 551, 550 మార్కులతో తమ సత్తా మరోసారి నిరూపించారు. 600మార్కులకు గాను మారం ఈశ్వర్‌రెడ్డి 583, నారు అరుణ్ కుమార్ రెడ్డి 557, పి.జగన్ సాయి 551, ఎల్.వెంకట శ్రీలక్ష్మి 550 మార్కులు సాధించారు. అదే విధంగా 550 కుగా 4మంది, 540కు పైగా 6మంది, 530కు పైగా 12మంది, 520కు పైగా 15 మంది, 510పైగా 18 మంది, అదే విధంగా 500మార్కులకు పైగా 20 మంది సాధించినట్లు విద్యాసంస్థల చైర్మన్ నల్లూరి వెంకటేశ్వర్లు తెలిపారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను విద్యాసంస్థల చైర్మన్ నల్లూరి వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ నల్లూరి సీతారా మాంజనే యులు, సీఈఓ నల్లూరి జయప్రకాష్ నారాయణ్, ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.

## పదోతరగతి ఫలితాల్లో సత్తాచాటిన క్విస్ స్కూల్ విద్యార్థులు

**ఒంగోలు, ప్రభాతవార్త**



ఒంగోలు కర్నూలు రోడ్డులోని క్విస్ హైస్కూల్ విద్యార్థులు గురువారం విడుదలైన పదోతరగతి ఫలితాల్లో సత్తాచాటారు. 592 మార్కులతో పున్నాల అమృత సంతనూతలపాడు మండలంలో టాపర్ గా నిలిచింది. 18 మంది విద్యార్థులు 550కు పైగా మార్కులు సాధించి పదోతరగతి ఫలితాల్లో మెరిశారు. 28 మంది 500కు పైగా మార్కులు సాధించారు. గణిత శాస్త్రం లో 10 మందికి పైగా 100 కి 100 మార్కులు సాధించారు. సాంఘీక శాస్త్రం, తెలుగు, హిందీలో కూడా నూటికి నూరు శాతం మార్కులు సాధించి సత్తాచాటారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి,ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ నిడమానూరి శ్రీ గాయత్రిదేవి విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఉపాధ్యాయులను, సిబ్బందిని అభినందించారు. క్విస్ విద్యాసంస్థలు విద్యార్థులకు అత్యుత్తమ విద్యను అందించేందుకు ఎప్పుడూ ముందు ఉంటాయని ఈ సందర్భంగా అన్నారు. పదోతరగతి విద్యార్థులు,వారి తల్లిదండ్రులను స్కూల్ ప్రిన్సిపల్ కమలేశ్వరి, ప్లానింగ్ ఆఫీసర్ శ్రీనివాసరావు ప్రత్యేకంగా అభినందిచారు. ఉత్తమప్రతిభ కనబరిచిన విద్యార్థులకు స్కూల్‌లో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో సన్మానించారు.

## టెన్త్ ఫలితాలతో నారాయణ సిఓ ఒలంపియాడ్ స్కూల్ ప్రభంజనం

**ఒంగోలు, ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ పదవ తరగతి ఎస్ఎస్సి ఫలితాలలో స్థానిక లాయర్ పేటలోని నారాయణ సిఓ అండ్ ఒలంపియాడ్ స్కూలు ప్రభంజనం సృష్టించింది. 595 మార్కులతో షేక్ సాజిద్ వలి అగ్రస్థానంలో నిలవగా తదుపరి ద్వితీయ స్థానంలో 593 మార్కులతో షేక్ సనా ఫాతిమా నిలవగా ఆ తరువాత తృతీయ స్థానంలో 592 మార్కులతో అన్నపురెడ్డి ప్రణీత్ కుమార్ నిలిచి రాష్ట్రస్థాయిలో నారాయణ సిఓ ఒలంపియాడ్ స్కూల్ గౌరవ జయకేతనం ఎగరవేశారు. అలాగే ప్రతి విద్యార్థిలో 550 మార్కుల సరాసరిని సాధించి ప్రకాశం జిల్లాలోనే అగ్రస్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా మీడియా సమావేశంలో ప్రిన్సిపాల్ సయ్యద్ నాగూర్ వలి మాట్లాడుతూ నారాయణ సిఓ అండ్ ఒలంపియాడ్ స్కూల్ రాష్ట్రస్థాయిలోనే కాకుండా జాతీయస్థాయిలో అంతర్జాతీయ స్థాయిలో కూడా ఐఐటి అండ్ నీట్ వంటి ప్రతిష్ట ప్రతిష్టాత్మక కోర్సుల్లో కూడా తమదైన స్థానాన్ని పొందుతూ విద్యార్థులను ముందంజలో నిలబెడుతుందని చెప్పడంలో ఏ మాత్రం అతిశయోక్తి కాదు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా ఎజిఎంనర్రావుల పెద్దిరెడ్డి, విద్యార్థినీ విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఉత్తమ ఫలితాలు సాధించిన పంగులూరు హైస్కూల్ విద్యార్థులు

**జె. పంగులూరు ఏప్రియల్ 30 ప్రభాతవార్త**



ప్రైవేటు పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలోని ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థులను ఉన్నత శిఖరాలు అధిరోహించేలా వీరి బోధనలే నిదర్శనమని మండల విద్యాశాఖ అధికారులు కలేశషావళలి, జి. వీరాంజనేయులు అన్నారు. మండలంలోని స్థానిక పాఠశాలలో ప్రథమ, ద్వితీయ స్థానాలు కైవసం చేసుకున్నసొంటి మహాలక్ష్మీ 572, షేక్ మహీన్, ఎన్. అల్పిత 565 మార్కులు సాధించారు. విజేతలకు ఎంఈఓ జి వీరాంజనేయులు, ప్రధానోపాధ్యాయ సోమేపల్లి శ్రీనివాసరావు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

## జనభా గణన నిర్వహణకు ప్రజలు సహకరించాలి

**- మండల ప్రత్యేక అధికారి తాసిల్దార్ సింగారావు**

**జె. పంగులూరు, ఏప్రియల్ 30, ప్రభాతవార్త**



జనభా గణన నిర్వహ ణమే నెల 1తేదీనుండి 31తేదీవరకు నిర్వహించడం జరుగుతుందని అన్ని గ్రామ సచివాలయాల్లోని సంబంధిత సిబ్బందిని ఎమ్మమరేటర్లుగా నియమించడం జరిగిందని మండల ప్రత్యేక అధికారి తాసిల్దార్ సింగారావు గురువారం విలేకరుల సమావేశంలో తెలియజేశారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి తాసిల్దార్ సింగారావు మాట్లాడుతూ ఈ నెల రోజులు పాటు జరిగే జనభా గణన నిర్వహణకు ఎమ్మమరేటర్లుగా నియమించిన వారికి ప్రజలందరూ తమ వంతుగా సహకరించాలని కోరారు. ఈ సేకరించిన సమాచారాన్ని మొత్తం గోప్యంగా ఉంచుతామని, ఈ సమాచారం ఆధారంగా ఇటువంటి సంక్షేమ పథకాలు తీసివేయడం జరగదన్నారు. మీ వద్దనుండి ఎలాంటి డాక్యుమెంట్స్ తీసుకోరని, కేవలం మీరు అందించిన సమాచారం వరకే నమోదు చేసుకుంటారన్నారు. ప్రజలందరూ జనభా గణన సహకరించా లన్నారు.

## గాడిపర్తివారిపాలెం పాఠశాల విద్యార్థుల ప్రతిభ

**చీమకుర్తి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త**



చీమకుర్తి మండలం గాడిపర్తి వారి పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పదో తరగతి పరీక్ష ఫలితాల్లో ఉత్తమ ప్రతిభను చాటారు. బోడిపాగ అర్చన ఈ రోజు వెలువడిన 10 వ తరగతి పరీక్షలలో 582 మార్కులు సాధించి మండల స్థాయి ప్రభుత్వ పాఠశాలలో టాపర్ గా నిలిచింది. గందం దివ్య 542 మార్కులు, షైక్ శైలజ 519 మార్కులు సాధించడం జరిగింది. వీరిని మండల ఎంఈఓ శివాజీ, నరసింహ రావు, పాఠశాల హెచ్ఎం రంగారావు గారు మరియు ఉపాధ్యాయులు అందరు వారి తల్లి దండ్రులకు సన్మానం చేయడం జరిగింది.

## బండ్లమిట్ట ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలకు ఉత్తమ ఫలితాలు

**ఒంగోలు, ప్రభాతవార్త**



10వ తరగతి ఫలితాలలో బండ్లమిట్ట ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ఒంగోలుకు చెందిన విద్యార్థినులు ప్రభుత్వ పాఠశాలల నుండి ఒంగోలు డివిజన్ స్థాయిలో మొదటి స్థానం యశశ్విని సరస్వతి (591),ఒంగోలు మండల స్థాయిలో 1,2,3 స్థానాలను వరుసగా యశశ్విని సరస్వతి(591), ప్రవల్లిక(588) వేదశ్రీ (587) కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్‌యం బి.క్రిష్ణకుమారి మాట్లాడుతూ మొదటగా ఇంత మంచి ఫలితాలు సాధించిన తమ స్టాఫ్ విద్యార్థినులకు అభినందనలు తెలియచేశారు. మరి ముఖ్యంగా 100రోజుల యాక్షన్ ప్లాను అమలు చేయుటలో మమ్ములను అనుక్షణం ప్రోత్సహిస్తు ముందుండి నడిపించిన అడిషనల్ డైరెక్టర్ సుబ్బారెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారిణి రేణుక, యంఇఓ, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.




## కంటివైద్య శిబిరాన్ని ప్రారంభించిన డాక్టర్ జవహర్

**చీమకుర్తి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త**



చీమకుర్తి పట్టణంలోని శ్రీ లక్ష్మి ఆప్టికల్స్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని డాక్టర్ బి జవహర్, స్థానిక మున్సిపల్ ఛైర్మన్ వై రామకృష్ణయ్య ప్రారంభించారు. డాక్టర్ అగర్వాల్స్ కంటి ఆసుపత్రి వారి సౌజన్యంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు వద్ది అనిల్ తెలియజేసారు. కంటి పరీక్షలు నిర్వహించే విభాగాలను జవహర్ పరిశీలించారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన వారికి కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి తగు కంటి అద్దాలు వ్రాసి ఇవ్వడం జరుగుతుందని నిర్వహకులు తెలిపారు. ఈ కార్యక్రమం లో వద్ది శ్రీనివాసరావు, గోనుగుంట సుబ్బారావు, తుపాకుల రవి, పోతురాజు శ్రీనివాసరావు, శ్రీధర్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# తడిపితే.. పత్రం మీదేనోయ్..

**- చుక్కలు చూపిస్తున్న రెవెన్యూ శాఖ**

**- జిల్లాలోని కొందరు తహసీల్దార్ల తీరిది**

**ఒంగోలు, ప్రభాతవార్త**

జిల్లాలో కొందరు అధికారులు చేతులు తడపనిదే పనులు చేయడం లేదు. ప్రతి పనికి ధరను నిర్ణయించి సొమ్ము ఇస్తే గాని దస్త్రం ముట్టడం లేదు. అన్ని సక్రమంగా ఉన్నాయి కాస్త సమస్య పరిష్కరించమని తెలిసిన వారిని పంపిస్తే లంచం తీసుకుంటే గాని పని చేయడం లేదు. ప్రభుత్వానికి వచ్చే అర్జీలలో సింహభాగం రెవెన్యూ శాఖకు చెందినవే. వీటిని ఎటూ తేల్చకుండా కాళ్ళు అరిగేలా తిప్పుతున్నారు. అర్జీదారులే డబ్బులు ఏమైనా ఇవాలా అని అడిగి పని చేయించుకోవాల్సిన పరిస్థితి. ఆఖరికి కుటుంబ ధృవీకరణ పత్రానికి అన్ని బాగుంటే కనీసం వెయ్యి, పత్రాలు సరిగ్గా లేకుంటే దరఖాస్తు అవసరాన్ని బట్టి వేలల్లో అడుగుతున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఇటీవల ఆస్తికి సంబంధించిన విషయంలో కుటుంబం పత్రం కావాలని కార్యాలయంలో అధికారులు అడిగినంత ఇచ్చినా మూడు నెలలు వారిని తిప్పారు. ఇటీవల ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికేట్ కోసం ఒకరు ఒంగోలు ఎమ్మార్వో ఆఫీసుకు వెళ్తే భారీగా డిమాండ్ చేశారని సమాచారం. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో కొందరు అధికారులు ఆన్‌లైన్‌లో రికార్డులు, పేర్ల మార్పు కొత్త పట్టాదారు పాస్ పుస్తకాల జారీ, కుల, ఆదాయ, మ్యూటేషన్, అడంగల్ పత్రాల జారీకి కార్యాలయం కింది స్థాయి సిబ్బంది ద్వారా వసూళ్లకు పాల్పడుతున్నారు. రెవెన్యూ శాఖలో ముడుపులు ముట్టచెప్పనిదే దస్త్రం కదలదు. ప్రతి దానికి ఎంతో కొంత ఇవ్వాల్సిందేనని బాధితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ స్థాయి మొదలుకుని జిల్లా కేంద్రం దాకా వసూళ్ల రాజాలదే హవా. కలెక్టర్ పి.రాజాబాబు బాధ్యతలు తీసుకున్న తరువాత దీర్ఘకాలిక భూదస్త్రాలపై శ్రద్ధ పెట్టారు. తొలి వారం నుంచే 22ఏ, చుక్కల భూములు, దస్త్రాల పరిష్కారమే లక్ష్యంగాప్రత్యేక డ్రైవ్ చేపట్టారు. వీలున్నప్పుడల్లా కలెక్టరేట్‌లో దస్త్రాల పరిష్కారం చేస్తున్నారు. పెండింగ్ దస్త్రాల పరిశీలన, పరిష్కార డ్రైవ్ చేపట్టారు. కలెక్టర్, జేసీ, వీఆర్వో, ముగ్గురు ఆర్డీవోలు, 28 మండలాల తహసీల్దార్లు, డీటీ, ఆర్ఐ వీఆర్వో ఇలా యావత్ రెవెన్యూ యంత్రాంగం ఇక్కడే మకాం వేసి వీలైనన్ని దస్త్రాలు పరిశీలించి పరిష్కరిస్తారు. ఇదంతా



బాగుంది. తెరవెనుక అసలు తతంగం గుట్టుగా నడుస్తుంది. లంచం ఇచ్చిన వారి దస్త్రాలే ప్రత్యేక డ్రైవ్‌కు ఇస్తున్నాయన్న విమర్శలు ఉన్నాయి. ముడుపు ఇవ్వన్ని దస్త్రాలపై ఏదొక కొర్రీ పెట్టి తిరస్కరణ జాబితాలో చేరుస్తున్నారన్న చర్చ జరుగుతుంది. 22ఏ చుక్కల భూములు, పెండింగ్ దస్త్రాలు వీఆర్వో దగ్గర మొదలుకుని తహసీల్దార్, ఇక్కడ నుంచి ఆర్డీవో కార్యాలయానికి దాటుకుని కలెక్టరేట్‌కు రావాలంటే ఎక్కడదెక్కడ చేయ్యి తడపాల్సిందే. లేదంటే క్షేత్ర స్థాయిలోనే కొర్రీలు పెట్టేసి ఆపేస్తున్నారు. మర్రిపూడి మండలంలో అయితే కలెక్టరేట్, సబ్ కలెక్టర్ అన్ని సక్రమంగా ఉన్నాయి. ఎమ్మార్వోని చేయమని ఆదేశించినా కంటెంట్ ఆఫ్ కోర్టుకు వెళ్లినా అక్కడి ఎమ్మార్వో చేయడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. అక్కడ పని చేస్తున్న ఎమ్మార్వో భారీగా డిమాండ్ చేస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఒకసారి తన భూమిని ఆన్‌లైన్‌లో ఎక్కించమని కోరగా, చేస్తాను అని అతను చేయలేదని కోర్టును ఆశ్రయించగా కంటెంట్ ఆఫ్‌కోర్టు కింద చేయమని కోర్టు ఆదేశించడం జరిగింది. అయితే ఆ ఎమ్మార్వో భూ యజమానిని కోర్టులో విత్‌డ్రా చేసుకుంటే నేను చేస్తానని హామీ ఇచ్చినట్లు సమాచారం. ఆ భూమి యజమాని కోర్టును ఆశ్రయించి కంటెంట్ ఆఫ్ కోర్టును విరమించినట్లు తెలిసింది. ఆన్‌లైన్ చేయడానికి పక్కా ఆధారాలు ఉన్నప్పటికి అతను, కింది స్థాయి సిబ్బంది భారీగా డిమాండ్ చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఇక కనిగిరి ఎమ్మార్వో పరిస్థితి అయితే అన్ని ఫైళ్లు ఇంట్లోనే చూసి భారీగా డబ్బులు వసూళ్లు చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. డైరెక్ట్‌గా వీఆర్వోలే ఆమెకు వసూళ్ల రాజాలుగా మారారన్న ఆరోపణలు ఉన్నాయి. ఒక వ్యక్తికి సంబంధించిన పొలానికి సంబంధించి జిల్లా స్థాయి అధికారుల నుంచి కాగితాలు వచ్చినా ఆ ఎమ్మార్వో డిజిటల్ సైన్ చేయడానికి అంగీకరించక పోవడం విస్మయాన్ని కలిగిస్తుంది. మద్దిపాడు ఎమ్మార్వో అయితే ప్రతి దానికి చేయి తడపనిదే ఫైల్ మీద సంతకం పెట్టరన్న ఆరోపణలు ఉన్నాయి. వెంకటరాజుపాలెంకు చెందిన పెట్రోల్ బంకు సంబంధించిన వారు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. ఆమెపై చర్యలు తీసుకోమని చెప్పినట్లు సమాచారం. చీమకుర్తి, పొదిలి, కొండపి, కందుకూరు, సింగరాయకొండ, తాళ్లూరు మండలాల్లో ఇదే పరిస్థితి నెలకొందన్న ఆరోపణలు ఉన్నాయి. కనిగిరి తహసీల్దార్ కార్యాలయంలో గతంలో పని చేసిన ఎమ్మార్వో అవినీతి అక్రమాలు అంతాఇంతా కాదని తెలిసింది. తాజాగా టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత కారణాలు ఏమైనా కనిగిరిలో ఇప్పుటికి ఇద్దరు ఎమ్మార్వోలు సస్పెండ్ అయ్యారు. తాజాగా రెవెన్యూ రికార్డుల మాయం ఘటన వెలుగు చూడడం జిల్లాలో చర్చనీయాంశంగా మారింది. జిల్లాలో రెవెన్యూ శాఖలో అవినీతికి అంతం లేకుండా పోయిందని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రతి పనికి ఓ రేటు అన్న విధంగా తయారైంది. వారి పొలాలు సర్వే జరిపించుకోవాలంటే ముందుగా వారికి డబ్బులు చెల్లిస్తే గాని పొలంలో దిగరన్న ఆరోపణలు ఉన్నాయి. జిల్లా ఉన్నతాధికారులు ఇప్పటికైనా స్పందించి జిల్లాలో మండల కార్యాలయాల్లో జరుగుతున్న అవినీతి అక్రమాలపై చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

# ఫలించిన కలెక్టర్ కృషి

**- టెన్త్ ఫలితాలలో రాష్ట్రంలో నాలుగో స్థానంలో ప్రకాశం జిల్లా**

**ఒంగోలు కలెక్టరేట్, ప్రభాతవార్త**

పదో తరగతి పరీక్ష ఫలితాలలో ప్రకాశం జిల్లా విద్యార్థులు అద్భుత ప్రతిభ చూపడంపై జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రకాశం జిల్లా రాష్ట్రంలో నాలుగో స్థానంలో నిలిచింది. జిల్లా కలెక్టర్ మార్గనిర్దేశం, ఆయా విభాగాధిపతుల పర్యవేక్షణ, అధికారుల ఉమ్మడి కృషితోనే ఉత్తమ ఫలితాలు వచ్చాయని అధికార యంత్రాంగం వర్గం వ్యక్తం చేసింది. వన్ ఆఫీసర్.. వన్ ఇన్స్టిట్యూట్.. కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టినప్పుడే విద్య, వైద్యం, త్రాగునీటికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తానని రాజాబాబు స్పష్టం చేశారు. చెప్పినట్లుగానే పరిపాలనలో ఈ దిశగా చర్యలు తీసుకున్నారు. ఇందులో భాగంగానే పదో తరగతి పరీక్షలలో ఉత్తమ ఫలితాలు వచ్చేలా దృష్టి సారించారు. జిల్లాలోని అన్ని సంక్షేమ హాస్టళ్ల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. ప్రతి అధికారి ఒక హాస్టల్ను సందర్శించి వాటిలోని పరిస్థితులను పరిశీలించి, విద్యార్థులు మెరుగైన సాధించేలా, ఆయా హాస్టళ్లలో ఏమైనా సమస్యలు ఉంటే సత్వరమే పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలని దిశ నిర్దేశం చేశారు. కలెక్టర్ మార్గదర్శకత్వంలో అధికారులు ఆయా హాస్టళ్లను సందర్శించి అవసరమైన చర్యలు తీసుకున్నారు. పక్కాగా 100 రోజుల ప్రణాళిక తొలిసారి పబ్లిక్ పరీక్షలు రాయబోతున్న విద్యార్థులలో భయాన్ని తొలగించేలా, మంచి మార్కులు సాధించేలా వందరోజుల పాటు అమలు చేసేలా కలెక్టర్ ప్రత్యేక ప్రణాళికను రూపొందించారు. ఇందులో



భాగంగా ప్రతి విద్యార్థి పై శ్రద్ధ పెట్టి వారి ప్రతిభను మెరుగుపరిచేలా చర్యలు తీసుకు న్నారు. ఈ క్రమంలో ప్రతిరోజు రోజు స్లిప్ టెస్టులు పెట్టి, విద్యార్థులకు వెంటనే మార్కులను అధికారులు తెలియజేశారు. బలహీనతలను అధిగమించేలా స్టడీ అవర్స్ నిర్వహించారు. ప్రభుత్వ స్కూళ్లను కూడా అధికారులు దత్తత తీసుకునేలా ఆదేశాలు ఇచ్చారు. దీనితో అన్ని శాఖల మండల స్థాయి అధికారులు ఆయా స్కూళ్లను నిరంతరం సందర్శించి కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రణాళిక అమలవుతున్న తీరును పర్యవేక్షించారు. మొత్తం ప్రణాళిక అమలును ప్రతిరోజు టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి కలెక్టర్ ఆరా తీశారు. ఫలితంగా వివిధ విభాగాలలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు అద్భుత స్థాయిలో మార్కులు సాధించారని ఉపాధ్యాయ వర్గం హర్షం వ్యక్తం చేస్తోంది. జిల్లాలోని ఏపి రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ సొసైటీ పాఠశాలల విద్యార్థులు మొత్తం 375 మంది 10వ తరగతి పరీక్ష వ్రాయగా 348 మంది విద్యార్థులు పాసు కావడం జరిగింది. 93.98 శాతం ఉత్తర్ణత సాధించగా రాష్ట్ర స్థాయిలో రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ సొసైటీ పాఠశాలల విద్యార్థులకు సంబంధించి జిల్లా 2వ స్థానంలో నిలిచింది. కొండపి రెసిడెన్షియల్ స్కూల్ కు సంబందించిన విద్యార్థి లక్ష్మీప్రణతి 587 మార్కులతో జిల్లాలో మొదటి స్థానం సాధించగా, అదే రెసిడెన్షియల్ కు సంబందించిన విద్యార్థి పౌర్ణమి 580 మార్కులతో రెండు స్థానం సాధించడం జరిగింది.

# జిల్లా పరిషత్‌లో 10మందికి నియామక పత్రాల పంపిణీ

**ఒంగోలు కలెక్టరేట్, ప్రభాతవార్త**

ఒంగోలు జిల్లా పరిషత్ కార్యాలయంలో నూతనంగా నియమితులైన 10 మంది జూనియర్ అసిస్టెంట్లకు జిల్లా పరిషత్ ఛైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ నియామక పత్రాలను అందజేశారు ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగం సాధారణ ఉద్యోగం కాదని బాధ్యతగా తీసుకుని ప్రజలకు నిష్పక్షపాతంగా సేవలు అందించాలని సూచించారు ప్రజల సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించడంలో ఉద్యోగుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. విధి నిర్వహణలో నిజాయితీ క్రమశిక్షణ మరియు పారదర్శకత పాటించడం అత్యంత అవసరమని ఆమె స్పష్టం చేశారు ప్రతి ఉద్యోగి తన బాధ్యతలను పూర్తిగా అవగాహన చేసుకుని ప్రజల నమ్మకాన్ని నిలబెట్టాలని సూచించారు ప్రభుత్వ విధానాలు మరియు పథకాలు సమర్థంగా అమలు కావడానికి కార్యాలయ సిబ్బంది కృషి అవసరమని తెలిపారు. ఉద్యోగులు సమయపాలన పాటిస్తూ కార్యాలయ విధుల్లో చురుకుగా పాల్గొనాలని పేర్కొన్నారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా



వ్యవహరించడం ద్వారా ప్రభుత్వంపై విశ్వాసం పెరుగుతుందని చెప్పారు తమ పనితీరుతో మంచి పేరు సంపాదించాలని నూతనంగా నియమితులైన సిబ్బందికి సూచించారు కార్యక్రమంలో జిల్లా పరిషత్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు కొత్తగా చేరిన ఉద్యోగులకు అభినందనలు తెలియజేస్తూ వారు తమ బాధ్యతలను సమర్థంగా నిర్వహించాలని ఆకాంక్షించారు.

## అత్యధిక మార్కులతో శాంతినికేతన్ విద్యార్థి

**- ఉత్తీర్ణతలో సహజనంద హైస్కూల్, ప్రథమం**

**కొండపి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త**



పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో మండలంలోని శాంతినికేతన్ హై స్కూల్ విద్యార్థి 596 మార్కులు సాధించి మండలంలో ప్రథమ స్థాయిలో నిలిచారు. అదే విధంగా మండలంలోని సహజనంద హై స్కూల్, నూరు శాతం సాధించి ప్రథమ స్థానంలో నిలిచింది. శాంతినికేతన్ విద్యార్థి రావెళ్ళ భ్రమరాంబ దేవి 596 మార్కులు సాధించినందుకు పాఠశాల డైరెక్టర్ హరినాథ్ ప్రత్యేకంగా అభినందించారు అదేవిధంగా ద్వితీయ తృతీయ స్థాయిలో మార్కులు సాధించిన జల్లి సంజన 587 గోనుగుంట పుష్ప పెద్దినేని రోహిత 585 అభినందించారు పెట్లూర్ సహజనంద పాఠశాలలో గుమ్మల చంద్రిక 590 మార్కులు సాధించి ప్రథమంలో నిలిచారు కొల్లూరి హర్షిత 588 చెరుకూరు మనీషా 585 మార్కులతో ద్వితీయ తృతీయ స్థానాల్లో నిలిచారు అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ అడ్డాల శ్రీనివాసరావు విద్యార్థులు అభినందించారు. కొండపి గురుకుల పాఠశాల విద్యార్థి లక్ష్మీప్రశాంతి 587 ముప్పవరం హై స్కూల్ విద్యార్థి రావులపల్లి అనూష 580 కే ఉప్పరపాడు హై స్కూల్ సోమరాజుపల్లి శృతిలావణ్య 567 సాధించి పాఠశాల ప్రథమంలో నిలిచారు. మండలంలో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులను పాఠశాల ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులను వారి తల్లిదండ్రులను విద్యాశాఖ అధికారి ప్రత్యేకంగా అభినందించారు.

## ఉలవపాడు మండలంలో 89 శాతం ఉత్తీర్ణత

**ఉలవపాడు ఏప్రిల్ 30 ప్రభాతవార్త**

మండలంలో 10వ తరగతి ఫలితాలలో 89 ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ రమణయ్య తెలిపారు. గురువారం విడుదలైన ఫలితాలలో 12 పాఠశాలల్లోని 574 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 509 మంది ఉత్తీర్ణులయ్యారు. సెయింట్ జోసెఫ్ పాఠశాలకు చెందిన భార్గవ రెడ్డి, శ్రీవల్లి 591 మార్కులతో మండలంలో మొదటి స్థానంలో నిలిచారు. 590 మార్కులతో సాయి లక్ష్మీ జస్వంతి వీరేపల్లి ఆదర్శ పాఠశాలకు చెందిన విద్యార్థిని ద్వితీయ స్థానంలో నిలిచింది. శ్రీ సాయి పాఠశాల కు చెందిన జాహ్నవి 588 మార్కులు కరేడు జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన శ్రీ కన్య 587 మార్కులతో ఆ తరువాత స్థానాల్లో నిలిచారు.

## మేలో ఇంటింటి జనగణనకు పటిష్ట ఏర్పాట్లు

**ఒంగోలు కలెక్టరేట్, ప్రభాతవార్త**



మే నెలలో నిర్వహించనున్న ఇంటింటి జనగణన కార్యక్రమానికి పటిష్టమైన ఏర్పాట్లు చేపట్టాలని రాష్ట్ర సాధారణ పరిపాలన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్.ఎస్.రావత్ అన్ని జిల్లాల కలెక్టర్లకు స్పష్టం చేశారు. గురువారం రాష్ట్ర సచివాలయం నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర సెన్సస్ డైరెక్టర్ జె.నివాస్‌తో కలిసి ఆయన జిల్లాల కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. మే 1వ తేదీ నుండి 30వ తేదీ వరకు చేపట్టనున్న ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని ఆయన సూచించారు. జనగణన ప్రక్రియలో ఎలాంటి లోపాలు లేకుండా ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని అధికారులను ఆదేశించారు. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ఫీల్డ్ సిబ్బందికి తగిన ఏర్పాట్లు చేయాలని, పని గంటలను సౌకర్యవంతంగా ప్రణాళిక చేయాలని సూచించారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. జనగణన ప్రక్రియ సజావుగా సాగేందుకు అవసరమైన లాజిస్టికల్ ఏర్పాట్లు కూడా పూర్తి చేసినట్లు వివరించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, ఒంగోలు మున్సిపల్ కమిషనర్ రాంభూపాల్ రెడ్డి, వివిధ విభాగాల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు. జనగణన కార్యక్రమం విజయవంతం కావడానికి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

## అంబేద్కర్ గురుకుల విద్యార్థుల సత్తా మరోసారి రుజువు

**- మంత్రి బాల వీరాంజనేయ స్వామి**

**ఒంగోలు కలెక్టరేట్, ప్రభాతవార్త**



రాష్ట్ర వ్యాప్తంగా విడుదలైన 10వ తరగతి ఫలితాల్లో డా. బి.ఆర్ అంబేద్కర్ గురుకుల విద్యాసంస్థల విద్యార్థులు విశేష ప్రతిభ కనబర్చారు. మొత్తం 13,538 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, అందులో 12,115 మంది ఉత్తీర్ణత సాధించి 89.49 శాతం ఫలితాలు నమోదు చేశారు. ఈ ఫలితాలు గురుకుల విద్యాసంస్థల స్థాయిని మరింతగా ప్రతిష్టాత్మకంగా నిలబెట్టాయి. ఈ సందర్భంగా రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బందిని అభినందించారు. ప్రైవేటు పాఠశాలలకు సమానంగా గురుకుల విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించడం గర్వకారణమని పేర్కొన్నారు. మంత్రి లోకేశ్ తీసుకొచ్చిన నూతన విద్యా విధానాలు విద్యా రంగంలో మార్పులకు దోహదపడ్డాయని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంకల్పంతో పేద విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరేం దుకు నీట్, ఐఐటీ ఎక్సలెన్సీ సెంటర్ల సంఖ్యను 3 నుంచి 10కి పెంచినట్లు తెలిపారు. నాణ్యమైన విద్య అందించేందుకు అవసరమైన ఖర్చును ప్రభుత్వం భరిస్తుందని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి స్పష్టం చేశారు.

6_6.qxd 4/30/2026 11:51 PM Page 1



# రక్షించండి బల్లికురవ మండలం వైసీపీని ప్రత్యేక వాట్సప్ గ్రూపు ఏర్పాటు

**బల్లికురవ, ఏప్రిల్ 30, ప్రభాతవార్త**

అద్దంకి వైసీపీ ఇన్చార్జి చింతలపూడి అశోక్‌కుమార్ వ్యవహార శైలితో విసిగిపోయిన వైసీపీ కార్యకర్తలు, సేవ్ బల్లికురవ మండలం వైసీపీ పేరుతో వాట్సప్ గ్రూపును ప్రారంభించారు. గురువారం సోషల్ మీడియాలో ఈ వాట్సప్ గ్రూపు హల్చల్ చేస్తుంది. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విదానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీని బలపరుచుకోవాల్సిన అద్దంకి వైఎస్సార్‌సీపీ, తమలోని అంతర్గత గ్రూపులను మరింత బలోపేతం చేసుకునే దిశగా వెళ్తుంది. ఇదే పరిస్థితి కొనసాగితే స్థానిక సంస్థల ఎన్నికలలో ఏజెంట్లను సైతం ఏర్పాటు చేసుకోలేని దుస్థితి దాపరిస్తోంది. క్షేత్ర స్థాయిలో పార్టీ కార్యకర్తల మనోగతాన్ని పరిగణలోకి తీసుకుని, అంతర్గత విభేధాలను మరింత ముదిరి పాకాన పడకముందే కట్టడి చేయకపోతే పార్టీ కష్టకాలాన్ని ఎదుర్కోక తప్పదు.

# నేడు ముక్తేశ్వరం రానున్న హనీమిరెడ్డి

**బల్లికురవ, ఏప్రిల్ 30, ప్రభాతవార్త**



అద్దంకి నియోజకవర్గ పూర్వ వైసీపీ ఇన్‌ఛార్జి పాణెం చిన్న హనీమిరెడ్డి నేడు మండలంలోని ముక్తేశ్వరం గ్రామం రానున్నారు. సీతారామాంజనేయ ఆలయ ప్రతిష్ఠ సందర్భంగా శుక్రవారం నిర్వహించే పూజా కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. హనీమిరెడ్డి అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని బల్లికురవ మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రక్షక దళం పిలుపునిచ్చింది.

## నూరుశాతం ఉత్తీర్ణత సాధించిన కూకట్లపల్లి ఉన్నత పాఠశాల

### - సత్తా చాటిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు





**బల్లికురవ, ఏప్రిల్ 30 ,ప్రభాతవార్త**

గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లోని పదవ తరగతి విద్యార్థులు ఘనమైన ఫలితాలను సాధించారు. కార్పొరేట్ పాఠశాలకు ధీటుగా ప్రభుత్వం తమకు అందజేస్తున్న సకల సౌకర్యాలను సద్వినియోగం చేసుకుంటూ గ్రామీణ సరస్వతి దేవి పుత్రులు, తమ ప్రతిభను చాటారు. మండలంలోని కూకట్లపల్లి ఉన్నత పాఠశాల నూరుశాతం పూర్తి ఉత్తీర్ణత సాధించింది. కూకట్లపల్లి ఉన్నత పాఠశాలలో 19 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తే అందరూ ఉత్తీర్ణులు అయ్యారు. ఈ పాఠశాలకు ప్రియాంక, కే.లోహిత్ దత్త 576 మార్కులు సాధించి మండలంలో ప్రధమ స్థానాన్ని పొందారు. అదే విధంగా వైదన ఉన్నత పాఠశాలకు చెందిన ఏ.ప్రియాంక 576 మార్కులు సాధించి మండల ప్రధమ స్థానాన్ని, కూకట్లపల్లికి చెందిన సీహెచ్ ద్రాక్షాయిని 571 మార్కులు సాధించి రెండవ స్థానాన్ని, సురపనేని అమూల్య 569 మార్కులు సాధించి మండల మూడవ స్థానాన్ని సొంతం చేసుకున్నారు.





మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలో సాధించిన ఉత్తీర్ణత శాతాలు ఈ విధంగా ఉన్నాయి. బల్లికురవ 45 మంది పరీక్షలురాయగా 39 మంది ఉత్తీర్ణులై 86.66శాతం సాధించారు. ఉప్పుమాగులూరులో 38 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 35 మంది ఉత్తీర్ణత సాధించి 92.1శాతం ఉత్తీర్ణత సాధించారు. కొణిదెనలు 58 మంది పరీక్షలు రాయగా 49 మంది ఉత్తీర్ణులై 84.48 ఉత్తీర్ణత శాతం సాధించారు. పెద్ద అంబటిపూడిలో 32 మంది పరీక్షలు రాయగా 31 మంది ఉత్తీర్ణత 96.87శాతం సాధించారు. కొమ్మినేని వారిపాలెంలో 19 మంది పరీక్షలు రాయగా 16 మంది ఉత్తీర్ణులై 84.21 శాతం ఉత్తీర్ణత సాధించారు. వైదనలో 42 మంది పరీక్షలు రాయగా 40 మంది ఉత్తీర్ణులై 95.24శాతం ఉత్తీర్ణత సాధించారు. కొప్పెరపాడులో 82 మంది పరీక్షలు రాయగా 76 మంది ఉత్తీర్ణులై 92.68 శాతం ఉత్తీర్ణత సాధించారు. కూకట్లపల్లి పాఠశాలలో 19 మంది పరీక్షలు రాయగా అందరూ ఉత్తీర్ణులై నూరుశాతం ఉత్తీర్ణత సాధించారు. కస్తూరిబా గురుకుల విద్యాలయంలో 39 మంది పరీక్షలు రాయగా 35 మంది ఉత్తీర్ణులై 89.74శాతం ఉత్తీర్ణత సాధించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ రవి నాయక్, ఎంపీడీవో కుసుమకుమారి, ఎంఈఓలు శ్రీనివాసరావు, రమేష్‌బాబులు విద్యార్థులను అభినందించారు.

## రామనామ జపంతో పరవశించిన ముక్తేశ్వరం







**బల్లికురవ, ఏప్రిల్ 30, ప్రభాతవార్త**

మండలంలోని ముక్తేశ్వరం గ్రామం రామనామ జపంతో పరవశించిపోతుంది. గ్రామానికి పడమర వైపున ఉన్న కొండపై ముక్తిలింగేశ్వరుడు గ్రామానికి క్షేత్ర పాలకుడుగా వ్యవహరిస్తూ, ముక్కంటి చూపులకు ఎదురుగా కొనసాగుతున్న శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయ ప్రతిష్ఠాపన మహోత్సవాలు రెండవ రోజున మరింత భక్తి శ్రద్ధలతో కొనసాగాయి. మానవ జీవితాన్ని సంస్కరించగల మహా కావ్యం రామాయణం అని, సూర్య చంద్రులు ఉన్నంతకాలం రామాయణ మహాకావ్యం భూమండలంపై విరాజిల్లుతుందని ప్రతిష్ఠాకార్యక్రమంలో పాల్గొన్న వేద పండితులు ఉద్ఘాటిస్తున్నారు. గురువారం ఉదయం సుప్రభాత సేవ, వేద పారాయణం, గణపతి పూజ, క్షీరాధివాసం, మంత్రపుష్పం, సాయంత్రం సామూహిక కుంకుమార్చన, గ్రామోత్సవం, ధాన్యాధివాసం, కూష్మాండ బలిహరణ కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో కొనసాగాయి. వేద పండితులు పడగండ్ల వెంకటాచార్య గురుకుల్ పర్యవేక్షణలో,ఆలయ ప్రధాన అర్చకులు చెన్నుపల్లి యామలేశ్వరరావు ఆధ్వర్యంలో అర్చక బృందం పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో సుబ్బయ్య హైస్కూల్ విద్యార్థుల విశేష ప్రతిభ

**సంతనూతలపాడు, ఏప్రిల్ 30, ప్రభాతవార్త**




ఈ ఏడాది జరిగిన పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో సంతనూతలపాడు మండలం పేర్నమిట్టలోని బీవీ సుబ్బయ్య హైస్కూల్ విద్యార్థులు విశేష ప్రతిభను కనపరిచారు. పాఠశాల విద్యార్థి ఎం.మాధవరెడ్డి 589/600లతో ప్రధమ స్థానాన్ని సాధించారు. ఎం.రాము 583/600 మార్కులతో ద్వితీయ స్థానం సాధించారు.ఎస్.సాయికృష్ణారెడ్డి 582/600 మార్కులతో తృతీయ స్థానం సాధించారు.గురువారం నాడు పాఠశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో బీవీ సుబ్బయ్య హైస్కూల్ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ బొడ్డు కోటిలింగం, శ్రీవిశ్వేశ్వరయ్య ఎడ్యుకేషన్ సొసైటీ ట్రెజరర్ డాక్టర్ బొడ్డురవి ప్రసాద్, హెడ్‌మాస్టర్ వై.వేణుగోపాల్‌రెడ్డి, ఉపాధ్యాయులు, తదితర సిబ్బంది ఆయా ప్రతిభ చూపిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.

## పది ఫలితాల్లో రాయల్ హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ

**మార్టూరు, ఏప్రిల్ 30, ప్రభాతవార్త**





గురువారం వెలువడిన పదో తరగతి పరీక్షా ఫలితాల్లో రాయల్ హైస్కూల్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని సంస్థ సెక్రటరీ, కరస్పాండెంట్ పేరం రవీంద్రబాబు తెలిపారు. ఎస్.నవదీప్586/600, సీహెచ్ చాముండేశ్వరి 585/600 మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించారు. 76 మంది విద్యార్థులు 500లకు పైగా సాధించారని,సంస్థ ఇన్‌ఛార్జి మధుబాబుతెలిపారు.ఇంతటి ఘనవిజయాన్ని సాధించిన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.

## పది ఫలితాల్లో ప్రతిభ కనపరిచిన శ్రీచైతన్య స్కూల్ విద్యార్థులు

**మార్టూరు, ఏప్రిల్ 30, ప్రభాతవార్త**



పదో తరగతి పరీక్షా ఫలితాల్లో మార్టూరు శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనపరిచి మండలంలో మొదటి మూడు స్థానాలు సాధించారు. 600 మార్కులకు గాను 590 మార్కులతో తవ్వా యజ్ఞశ్రీలక్ష్మి మొదటి స్థానం, 589 మార్కులతో వావిలాల దివ్యశ్రీ నిధి 2వ స్థానం, 587 మార్కులతో బట్ట యషిత 3వ స్థానంలో నిలిచారని పాఠశాల ప్రిన్సిపాల్ కే.సంపత్ కుమార్ తెలిపారు. విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల శ్రమ వల్ల ఈ విజయం సాధ్యమైందని ఆయన పేర్కొన్నారు. మొదటి మూడు స్థానాలు సాధించిన విద్యార్థులను మార్టూరు మండల విద్యాశాఖ అధికారి ఎంసీహెచ్ వస్త్రం నాయక్ అభినందించారు. ఈ సందర్భంగా నిర్వహించిన అభినందన కార్యక్రమంలో శ్రీ చైతన్య పాఠశాల ఏజీఎం డాక్టర్ నూతలపాటి అంజయ్య,రీజనల్ ఇన్‌ఛార్జి జి.అప్పాజీ, కోఆర్డినేటర్ కే.శ్రీనివాసరావు విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఏవో ఏలూరి శేషగిరి, డీన్ కార్తీక్, ఇన్‌చార్జిలు రాజ్యలక్ష్మీ, గీత,సునీత,విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## శీలంవారిపల్లి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం

**సీఎస్‌పురం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త**



కదిరి బాబురావు వ్యవసాయ కళాశాలలో నాల్గో సంవత్సరం చదువుతున్న విద్యార్థులు జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరంలో భాగంగా ఆరో రోజు ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. గురువారం శీలంవారిపల్లి గ్రామంలో డాక్టర్ పుండరీకాక్షరావు గ్రామంలోని ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి వివిధ ఆరోగ్య సమస్యలకు మందులు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయుర్వేదం యొక్క ప్రయోజనాలను, సహజ ఆరోగ్య సంరక్షణ పద్దతుల ప్రాముఖ్యతను వివరించారు. అదే విధంగా ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారి పి.మధుబాబు, ఏఈఓ శ్రీను పాల్గొని వివిధ వ్యవసాయ పథకాలు రైతుల కోసం డిజిటల్ అప్లికేషన్, వాటి సమర్ధవంతమైన వినియోగంపై అవగాహన కల్పించారు.

## పది పరీక్షా ఫలితాల్లో తిమ్మారెడ్డిపాలెం ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

**లింగసముద్రం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త**




గురువారం వెలువడిన పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో లింగసముద్రం మండలం తిమ్మారెడ్డిపాలెం నందు గల ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు విజయఢంకా మోగించారని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ఎం హాష్తర్ పేర్కొన్నారు. మొత్తం 47 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగావారిలో 39 మంది ఉత్తీర్ణులయ్యారు. వారిలో మేఘన 576, మాదాల మణి కార్తీక్ 575, మూలగిరి సాయి చందన 565 మార్కులు సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## చినపవనిలో పర్యటించిన జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు

**లింగసముద్రం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త**



లింగసముద్రం మండలం చిన పవని గ్రామ పంచాయతీ ఎస్సీ కాలనీని జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు గురువారం సందర్శించారు. జలద్వారా జలహారతి 100 రోజుల కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని చెరువులను,కాలువలను పరిశీలించారు. చెరువులు, కాలువలు పూడికలు తీయాలని ఆదేశించారు. హరిత రాయబారులకు సూచనలు చేశారు. తమకు కేటాయించిన ప్రతి ఇంటిని ప్రతి రోజు తప్పనిసరిగా సందర్శించాలని సూచించారు. తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించాలని అన్నారు. ప్రజలకు ఐవీఆర్ఎస్ కాల్స్ గురించి అవగాహన కల్పించారు. మీ ఇంటి నుండి చెత్త సేకరణ జరుగుతుందా అని అడిగినప్పుడు ఒకటి నొక్కే విధంగా వాళ్ళకి అవగాహన కలిగించాలని సూచించారు. చెత్త నుండిసంపద తయారీ కేంద్రం విజిట్ చేశారు. అక్కడ ఎటువంటి కార్యకలాపాలు జరగకపోవడం వలన అసంతృప్తి వ్యక్తం చేశారు. వారం రోజుల్లోగా పూర్తి స్థాయి అమలులోనికి తీసుకురావాలని ఆదేశించారు. వన్ బిన్ వన్ బ్యాగ్ విధానం తప్పనిసరిగా పాటించాలని,వీధులలోగాని రోడ్డు పక్కల గాని ఎక్కడ గార్బేజ్ హిప్స్, కాటెల్ డంగ్స్ ఉండకూడదన్నారు. బహిరంగ ప్రదేశాలలో ఎక్కడా ప్లాస్టిక్ తగలబెట్టకుండా చూసుకోవాలన్నారు. ఎంజీఎన్ఆర్ఈజీఎస్ వర్కర్లతో ఇంటరాక్షన్ అవడం జరిగింది. ప్రతి ఒక్కరికి ఉపాధి కల్పించబడుతుంది. వేతనం 307 రూపాయలు కల్పించబడింది. ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని తెలియజేశారు.స్వచ్ఛ రథం,జలసురక్ష మిషన్ క్యాంపెయిన్‌పై సమీక్షించారు. మండలంలోని పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించి, అన్ని గ్రామ పంచాయతీల నందు చెత్త సేకరణ, ఎస్‌డబ్ల్యూపీసీ నిర్వహణపై తగు సూచనలు చేశారు. ఈకార్యక్రమంలోఎంపీడీవో, డిప్యూటీ ఎంపీడీవో కే.శ్రీనివాసులు, డిప్యూటీ ఎంపీడీవోఎం.పూర్ణచంద్రరావు, పీడీఓ షేక్ రషీద్ భాషా, నాయకులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్, సచివాలయ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## మాజీ సీఎంకు నివాళులర్పించిన జనసేన ఐటీ కోఆర్డినేటర్

**లింగసముద్రం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త**



రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తండ్రి నాదెండ్ల భాస్కరరావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. కందుకూరు నియోజకవర్గం జనసేన పార్టీ ఐటీ కోఆర్డినేటర్ బింకం నరేంద్ర, ఇతర జనసేన కోఆర్డినేటర్లతో కలిసి హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ లో ఉన్న నాదెండ్ల మనోహర్ నివాసానికి వెళ్లి మాజీ సీఎం నాదెండ్ల భాస్కరరావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మంత్రి మనోహర్, కుటుంబ సభ్యులకు సంతాపం తెలియజేశారు.

# మండల టాపర్‌గా ఆక్రిడ్జ్ హైస్కూల్

### - 592 మార్కులతో లీలావతి సంచలనం

**నాగులుప్పలపాడు, ఏప్రిల్ 30, ప్రభాతవార్త**





మండలంలో నాగులుప్పలపాడు ఆక్రిడ్జ్ హైస్కూల్ ఘన విజయంసాధించి మొదటి స్థానాన్ని కైవసం చేసుకుంది. పాఠశాల విద్యార్థినీ తాళ్లూరి లీలావతి 592 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచి అందరి ప్రశంసలు అందుకుంది. కొరిశపాడు మండలం అమ్మనబ్రోలువారిపాలెం కు చెందిన లీలావతి ఈ ఫలితంతో తన ప్రతిభను చాటగా, కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు ఆనందంతో మునిగిపోయారు. ఈ సందర్భంగా స్కూల్ డైరక్టర్ తోకల బాలకృష్ణ మాట్లాడుతూ విద్యార్థుల పట్టుదల, ఉపాధ్యాయుల కృషి ఫలితమే ఈ విజయమని తెలిపారు. భవిష్యత్తులో మరింత మెరుగైన ఫలితాలు సాధించేందుకు పాఠశాల కృషి చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. అనంతరం మండల ఎంఈఓలు రవికుమార్, రమణయ్యలను కలిసి ఆక్రిడ్జ్ హైస్కూల్ సిబ్బంది, విద్యార్థినీ లీలావతి శుభాకాంక్షలు తెలియజేశారు.

## విజయ దుందుభి మోగించిన పదవ తరగతి విద్యార్థులు





**నాగులుప్పలపాడు, ఏప్రిల్ 30, ప్రభాతవార్త**

గురువారం వెలువడిన పదో తరగతి పరీక్షల ఫలితాల్లో విద్యార్థులు విజయఢంకా మోగించారు. మొత్తం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు 419 మంది హాజరు కాగా 394 మంది పాసై 94శాతం ఉత్తీర్ణతసాధించారు. అలాగే ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు 223 మంది హాజరు కాగా221 మంది పాసై 99 శాతం ఉత్తీర్ణత సాధించారు. మండలం మొత్తం 642 మంది విద్యార్థులకు గాను 615 మంది పాసై 95.8శాతం ఉత్తీర్ణత సాధించారు. ప్రభుత్వ పాఠశాలలో గురుకుల పాఠశాల విద్యార్థినీ ఆర్.రాజ్య వర్షిత 584 మార్కులతో మొదటి స్థానం, టి.స్వాతి 586 మార్కులతో రెండో స్థానం, కనపర్తి జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థి కే.పూజా వైష్ణవి 581 మార్కులతో మూడవ స్థానం సాధించారు. అలాగే ప్రైవేటు పాఠశాలలో ఆక్సఫర్డ్ హైస్కూల్ విద్యార్థి యు.అభిజిత్ 592 మార్కులు, ఆక్రిడ్జ హైస్కూల్ విద్యార్థి బి.లీలావతి 592 మార్కులతో మొదటి స్థానం, రెండవ, మూడవ స్థానాలలో ఆక్స్‌ఫర్డ్ హైస్కూల్ విద్యార్థులు డి.ఉమామహేశ్వరి-591, పి.మనోజ్ 591, పి.జశ్విత 590,ఏ.భరత్ కుమార్ 590, జే.లక్ష్మి కోమలి 590,మార్కులు సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులను, వారి తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను మండల విద్యాశాఖాధికారులు టి.రవి, ఈవీ రమణయ్యలు అభినందించారు.





# వీవీపాలెం 10వ తరగతిలో 73 శాతం పాస్

**కందుకూరు ఏప్రిల్ 30,ప్రభాతవార్త**



వలేటివారిపాలెం మండలంలోని పోకూరు,వలేటివారిపాలెం,శాఖవరం, నలదలపూరు ఉన్నత పాఠశాలలనుంచి ఈ ఏడాది మార్చి లో జరిగిన 10వ తరగతి పరీక్షలకు 343మంది హాజరయ్యారు. ఇందులో 252మంది పాసై 73.47శాతం ఉత్తీర్ణత సాధించారు. పోకూరులోని సాయిసిద్దార్ధ స్కూలు విద్యార్ది భూమిరెడ్డి మదన్‌మోహనరెడ్డి 583మార్కులతో మండలంలో ప్రథమశ్రేణివిద్యార్ధిగానూ, 95.56శాతం పలితాలుతో ఈ ప్రైవేటు పాఠశాల మండలంలోనే ప్రథమస్ధానంలో నిలిచింది. చుండి మోడల్‌స్కూలు విద్యార్ధిని చెరువుపల్లి మణిదీపిక 552మార్కులుతో ద్వితీయస్ధానం పొందింది. కాగా కేజీబీవి 92.30శాతం, మోడల్‌స్కూలు 72.72శాతం,శాఖవరం 57.14శాతం,నలదలపూరు 53.85 శాతం,పోకూరు 40.74శాతం, వీవీపాలెం 56శాతం పలితాలు సాధించాయి. పోకూరు హైస్కూలు బాగా వెనుకబడింది. 27మందికి కేవలం 11మంది మాత్రమే పాసయ్యారు.కస్తూరిబాలో ఐరాణి 546మార్కులు, జెడ్‌పీహెచ్ఎస్ వీవీపాలెంలోఅస్మిత 535మార్కులు, పోకూరులో పొదిలి మోహన్ 482మార్కులు, నలదలపూరులో పులి లక్ష్మిహేమంత్ 553మార్కులుతోనూ,శాఖవరంలో బానుశ్రీ 457మార్కులతో ఆయా పాఠశాలలో ప్రదమస్ధానంలోనిలిచారు. వీరందరిని ఎంఈవో మాల్యాద్రి రెడ్డి మల్లికార్జునలు అభినందించారు.

# టెన్త్ ఫలితాల్లో జడ్పీ స్కూల్ విద్యార్థిని సత్తా

**సింగరాయకొండ, ఏప్రిల్ 30, ప్రభాతవార్త**



రాష్ట్ర వ్యాప్తంగా గురువారం విడుదల చేసిన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో మండలంలోని తీర ప్రాంత గ్రామం ఊళ్లపాలెం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని వర్షిత 588 మార్కులుతో సత్తా చాటింది. గణితం, సైన్స్, సోషల్ సబ్జెక్టుల్లో నూటికి నూరు మార్కులు సాధించి ప్రత్యేక గుర్తింపు పొందింది.ఇతర విషయాల్లోనూ మెరుగైన ఫలితాలు సాధించిన ఆమె మొదటి భాషలో 99, రెండో భాషలో 95, మూడో భాషలో 94 మార్కులు సాధించి మొత్తం 588 మార్కులు సాధించింది. సాధారణ కుటుంబానికి చెందిన వర్షిత తండ్రి బాడుగ కార్లకు వెళ్లే డ్రైవర్. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ చదువులో వెనుకడుగు వేయకుండా కృషి చేసింది.రాష్ట్ర స్థాయి పోటీల్లో ఎదురైన అనుభవాలు ఆమెను మరింత కసితో ముందుకు నడిపించాయి. గురువుల మార్గదర్శకం, తల్లిదండ్రుల ప్రోత్సాహం,తన పట్టుదల ఈ విజయానికి కారణమని వర్షిత తెలిపింది.గ్రామీణ పాఠశాలల విద్యార్థులు కూడా పట్టుదలతో చదివితే ఉన్నత ఫలితాలు సాధించగలరని ఆమె నిరూపించింది.

# టెన్త్ ఫలితాల్లో శ్రీ విద్యానికేతన్ విద్యార్థుల సత్తా

### - జిల్లా ఫస్ట్‌గా షేక్ షమియా




**సింగరాయకొండ, ఏప్రిల్ 30, ప్రభాతవార్త**

రాష్ట్ర వ్యాప్తంగా గురువారం విడుదల చేసిన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో శ్రీ విద్యానికేతన్ పాఠశాల విద్యార్థులు అద్భుతప్రతిభ కనబరిచారు.ఈ ఫలితాల్లో షేక్. షమియా 600కి 597 మార్కులు సాధించి జిల్లా ప్రథమ స్థానం పొందింది. కీర్తన 591 మార్కులతో ద్వితీయ స్థానం, డి. గణేష్ 590 మార్కులతో తృతీయ స్థానం దక్కించుకున్నారు.ఈ పరీక్షలకు హాజరైన 134 మందిలో 132 మంది ఉత్తీర్ణులయ్యారు. 590కు పైగా ముగ్గురు, 550కు పైగా 36 మంది, 500కు పైగా 72 మంది విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు.జిల్లా ఫస్ట్ సాధించిన షేక్ షమియాను పాఠశాల కరస్పాండెంట్ ఎస్. వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు అభినందించారు. విజయానికి సహకరించిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు.

# మండలంలో 89 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత

**తాళ్లూరు, ఏప్రిల్ 30,ప్రభాతవార్త**



మండలంలో పదవ తరగతి పరీక్షలలో 629 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 558 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధంచి 89శాతం సాధించినట్లు మండల విద్యాశాఖాధికారి జి.సుబ్బయ్య తెలిపారు. అందులో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు 237 మందికి గాను 181 మంది 76శాతం, ప్రవేట్ పాఠశాల విద్యార్థులు 392 మందికి గాను 377 మంది అనగా 96శాతం ఉతీర్ణత సాధించినట్లు తెలిపారు . ప్రవేట్ పాఠశాలల్లో గీతాంజలి పాఠశాలకు చెందిన జి అక్షయ (589), షేక్ తస్నీనా బేగం (589), గంగా హైస్కూల్ కి చెందిన డి.కార్తీక్ (588), శ్రీ సరస్వతి హైస్కూల్ కి చెందిన కె.సుగుణ హేలీ (585), శారద హైస్కూల్ కి చెందిన షేక్ ఆషాబి (583), ఏబీసీ హైస్కూల్‌కి చెందిన స్వాతి(580) ఉత్తమ మార్కులు సాధించారు. ప్రభుత్వ పాఠశాలల్లో జెడ్పీ హెచ్ఎస్ లక్కవరంకు చెందిన బి. కార్తిక్ (673), జెడ్పీహెచ్ ఎస్ నాగంబొట్లపాలెం కు చెందిన వి. శ్రీ వల్లిక (567), బొద్దికూరపాడు యూపీఎస్ శ్రీజ (551), తూర్పుగంగవరం జెడ్పీ హెచ్ఎస్ షేక్ షఫియా (553), కేజీబీవీ తాళ్లూరుకు చెందిన పి. అమూల్య (546), వీకే ప్రభుత్వ ఉన్నత పాఠశాల కు చెందిన షేక్ మనీషా (517), శివరామపురం జెడ్పీహెచ్ఎస్ పాఠశాలకు చెందిన డి.విష్ణు (499)లు సాధించి ఆయా పాఠశాలల్లో ప్రతిభ చాటారు. ప్రభుత్వ పాఠశాలలో ఉత్తమ మార్కులు సాధించిన లక్కవరం బి.కార్తిక్‌కు మండల విద్యాశాఖాధికారి జి సుబ్బయ్య, ఎంఈఓ2 సుధాకర్, పాఠశాల హెచ్ఎం పి అనంత పద్మనాభ రావులు ఒంగోలు వెళ్లి విద్యార్థుల తల్లిదండ్రులను సన్మానించి. విద్యార్థికి స్వీటు తినిపించి అభినందించారు.

## నూరుశాతం ఉత్తీర్ణత సాధించిన ఏబీసీ హైస్కూల్ విద్యార్థులు

**తాళ్లూరు, ఏప్రిల్ 30,ప్రభాతవార్త**

పదవ తరగతి పరీక్షా ఫలితాలలో స్థానిక ఏబీసీ హైస్కూల్ విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించినట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.వెంకటేశ్వరరావు తెలిపారు.70 మంది విద్యార్థులు పరీక్షకు హాజరైతే అందరూ పాసయ్యారు. నూరుశాతం ఉత్తీర్ణత నమోదు చేసినట్లు చెప్పారు. 70 మంది విద్యార్థులకు గాను 38 మంది విద్యార్థులు అనగా 54శాతం మంది 500 మార్కులు పైన, 16 మంది విద్యార్థులు 550 మార్కులు పైన సాధించినట్లు చెప్పారు.పాఠశాలలకు చెందిన కొడిమెళ్ల స్వాతి (580), కుమ్మిత వెంకట ప్రసన్న మమతా లక్ష్మి (579), గుణపాటి నవదీప్ రెడ్డి (577), కంచర్ల నాగ విఘ్నేష్ (577), బంటుపల్లి అఖిల్ వర్మ (576) మార్కులు సాధించి పాఠశాల స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ,చతుర్ధ ర్యాంకులు సాధించినట్లు చెప్పారు.ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కరస్పాండెంట్ తూము శ్రీనివాస రెడ్డి, ప్రిన్సిపాల్ కె.వెంకటేశ్వర రావు, డైరెక్టర్ కాలేషా బాబు, ఉపాధ్యాయులు అభినందించారు.

# జయంతికి సర్వం సిద్ధం - ఎమ్మెల్యే ఇంటూరి

**కందుకూరు ఏప్రిల్ 30, ప్రభాతవార్త**



మే 2వ తేదీ శనివారం మాలకొండస్వామి జయంతికి హాజరయ్యే భక్తులకు స్వామివారి దర్శనార్థం సర్వం సిద్ధం చేశామని స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు. గురువారం ఆయన మాలకొండ విచ్చేశారు. ఆలయ సన్నిదిలో శ్రీ మాల్యాద్రి లక్ష్మినరసింహం స్వామి జయంతి ఉత్సవ ఏర్పాట్లును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తులుకు స్వామివారి దర్శనార్థం సర్వం సిద్ధం చేశామన్నారు. జయంతి సందర్భంగా ఆలయసిబ్బందికి సుమారు 123మందికి యూనిఫాం దుస్తులను అందచేశారు.అదనపు క్యూలైన్లు, తాగునీరు, భోజనం, లడ్డుప్రసాదం, వాహనాల పార్కింగ్, పోలీసు బందోబస్తు, తదితర అంశాలను ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు. ఆలయ అధికారులుకు పోలీసులకు పలు సూచనలు చేశారు.30 వేల మందికి పైగా భక్తులు తరలి రావచ్చని అంచనా వేశారు. ఇందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు... మంచినీరు, మజ్జిగ ప్యాకెట్లు,వాటర్ బాటిల్స్, చలువ పందిళ్లు, కార్పెట్లు, కూలర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.భారీ వాహనాల పార్కింగ్ కోసం,కొండ కింద ఆర్చ్ సమీపంలో విశాలమైన ప్రదేశాన్ని సిద్ధంగా ఉంచామన్నారు. కొండపైకి ద్విచక్ర వాహనాలు పరిమిత సంఖ్యలో కార్లను మాత్రమే అనుమతిస్తామని ఎమ్మెల్యే వెల్లడించారు.సుమారు 100 మందికి పైగా పోలీసు సిబ్బంది విధుల్లో ఉంటారన్నారు.ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు మాదాల లక్ష్మినరసింహం, నేతలు పెగడ శ్రీనివాసులు, బొల్లినేని నాగేశ్వరరావు, కామినేని అశోక్,శనివారపు మాల్యాద్రి తదితరులు ఉన్నారు.

## పదవ తరగతి ఫలితాలలో జడ్పీహెచ్ఎస్ విద్యార్థుల సత్తా

**సీఎస్‌పురం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త**





2025-26 విద్యా సంవత్సరం 10వ తరగతి వార్షిక పరీక్షా ఫలితాలు గురువారం విడుదల కాగా ఫలితాల్లో మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సత్తా చాటారు. మండలంలో ఒక కేజీబీవీ , 8 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. మండలంలోని సి.నాగులవరం జడ్పీహెచ్ఎస్ పాఠశాల నూరుశాతం ఫలితాలు సాధించింది.కాగా ఇంగ్లీష్ మీడియంలో మండలంలోని సి.నాగులవరం జడ్పీహెచ్ఎస్ విద్యార్థి చింతలపూడి వెంకట చరణ్‌తేజ 586/600 మార్కులతో మండలంలో ప్రథమ స్థానం, శీలంవారిపల్లె కేవీఎన్ నగర్ జడ్పీహెచ్ఎస్ విద్యార్థిని గుర్రం సుప్రజ 583 మార్కులతో ద్వితీయ, పెద్దరాజుపాలెం జడ్పీహెచ్ఎస్ విద్యార్థి ఎంవీ లోకేష్ 582/600 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచారు. కాగా కేజీబీవీలో పి.నవ్యశ్రీ 546/600 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచింది. సత్తా చాటిన విద్యార్థులను ఎంఈఓలు జే.ప్రసాదరావు, రాజాల కొండారెడ్డి, కేజీబీవీ ప్రిన్సిపాల్ షేక్ రేష్మ, ఆయా పాఠశాలల హెచ్ఎంలు అభినందించారు.





# పదో తరగతిలో సత్తా చాటిన పొదిలి

## మాంటిస్సోరి ఉన్నత పాఠశాల విద్యార్థిని పవన్ కుమారి

**పొదిలి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త**



పొదిలి మాంటిస్సోరి ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల విద్యార్థినీ జి.పవన్ కుమారి 594 /600 మార్కులతో ఘన విజయం సాధించి పొదిలి పట్టణంలో ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా పవన్ కుమారిని స్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయ సిబ్బంది ప్రత్యేకంగా అభినందించారు. బాణసంచా కాల్చి సంబరాలు జరిపారు. తన అసాధారణ ప్రతిభతో పొదిలి టౌన్ సెకండ్ స్థానాన్ని కైవసం చేసుకుని, పాఠశాల కీర్తిని వ్యాపింపచేశారు. అత్యుత్తమ ఫలితాలు సాధించిన కారణంగా స్కూల్ కరస్పాండెంట్ యు.శ్రీనివాసరావు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం సన్మానించారు. భవిష్యత్తులో పవన్ కుమారి మరిన్ని విజయాలు సాధించాలని యాజమాన్యం, ఉపాధ్యాయులు ఆకాంక్షించారు.

mrk-7_mrk-7.qxd 4/30/2026 11:57 PM Page 1



# ప్రైవేట్‌కు పోటీగా సర్కార్ బడులు

## - ఎస్ఎస్సీ ఫలితాల్లో మార్కాపురం జిల్లా రికార్డ్ జోరు!

## - 91.09 ఉత్తీర్ణత - బాలికల ఆధిక్యం





**మార్కాపురం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త**



మార్కాపురం జిల్లాలో 2026 సంవత్సరానికి సంబంధించిన పదో తరగతి (ఎస్ఎస్సీ) ఫలితాలు ఆశాజనకంగా నమోదయ్యాయి. జిల్లా వ్యాప్తంగా మొత్తం 14,587 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా, అందులో 13,288 మంది ఉత్తీర్ణత సాధించారు. మొత్తం ఉత్తీర్ణత శాతం 91.09గా నమోదైంది. ఈసారి కూడా బాలికలు బాలుర కంటే మెరుగైన ప్రతిభ కనబరిచారు. బాలురలో 90.19!! ఉత్తీర్ణత నమోదు కాగా, బాలికలు 91.96!! ఉత్తీర్ణత సాధించి ఆధిక్యం ప్రదర్శించారు. ప్రభుత్వ పాఠశాలలు ఈసారి విశేష ప్రతిభ కనబరిచి ప్రైవేట్ పాఠశాలలకు గట్టి పోటీ ఇచ్చాయి. ఏపీఆర్ఈఐ సొసైటీ పాఠశాలలు 98.63!! ఉత్తీర్ణతతో అగ్రస్థానంలో నిలవగా, ఏపీ మోడల్ స్కూల్స్ 94.67!!, ఏపీఎస్‌డబ్ల్యూఆర్ఈఐ పాఠశాలలు 94.74!! ఉత్తీర్ణతతో మెరుగైన ఫలితాలు సాధించాయి. దీంతో "ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ విద్యార్థులు" అనే అభిప్రాయం మరింత బలపడింది. మండలాల వారీగా, పి.సి.పల్లి మండలం 99.35!! ఉత్తీర్ణతతో ప్రథమ స్థానంలో నిలిచింది. అర్ధవీడు (98.40), వెలిగండ్ల (96.90!!), కొనకనమిట్ల (96.76!!) మండలాలు తదుపరి స్థానాల్లో నిలిచాయి. మార్కాపురం మండలం 90.19!! ఉత్తీర్ణత నమోదు చేసింది. జిల్లా మెరిట్ జాబితాలో, ఉమ్మడిశెట్టి పవన్ సాయి 594 మార్కులతో మొదటి స్థానంలో నిలిచాడు. అల్లు హేమంత, మేకల బాల వెంకటేశ్వర్లు, ఉప్పలపాటి భావ్యాంజలి 592 మార్కులతో ద్వితీయ స్థానం సాధించారు. కొల్లి మధు వెంకటేశ్వర రెడ్డి, మన్నె కార్తిక్ 591 మార్కులతో తృతీయ స్థానం పొందారు. ఈ విజయాల వెనుక విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల మార్గదర్శనం, తల్లిదండ్రుల సహకారం కీలకమని విద్యాశాఖ అధికారులు పేర్కొన్నారు. జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల పెరుగుతున్న ప్రతిభ భవిష్యత్తులో మరింత మెరుగైన ఫలితాలకు దారితీస్తుందని ఆశాభావం వ్యక్తమవుతోంది.

మార్కాపురం వార్త



# జిల్లా వ్యాప్తంగా జనగణనకు ఏర్పాట్లు పూర్తి

## - పకడ్బందీగా నిర్వహణకు ఆదేశాలు - జిల్లా కలెక్టర్ ఎం.విజయ సునీత

**మార్కాపురం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త**



మార్కాపురం జిల్లాలో మే 1 నుంచి 31వ తేదీ వరకు నిర్వహించనున్న జనగణన కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత తెలిపారు. ఈ కార్యక్రమం కోసం జిల్లాలోని 21 మండలాల్లో ఉన్న497 గ్రామాలు, 4 మున్సిపాలిటీలలో మొత్తం 2073 మంది ఎన్యూమరేటర్లు, 350 మంది సూపర్వైజర్లను నియమించినట్లు ఆమె పేర్కొన్నారు. జనగణన ప్రక్రియలో భాగంగా అధికారులు, సిబ్బంది ఉదయం మరియు సాయంత్రం వేళల్లో ప్రతి ఇంటికి వెళ్లి వివరాలు సేకరించనున్నారని తెలిపారు. ప్రజలు సహకరించి పూర్తి సమాచారం అందించాలని కలెక్టర్ కోరారు. జిల్లా అభివృద్ధి ప్రణాళికలకు జనగణన కీలకమని పేర్కొంటూ, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రజలందరూ సహకరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

## పదవ తరగతి ఫలితాల్లో వాసవి విద్యార్థుల విజయకేతనం

**కంభం, ఏప్రిల్ 30 ప్రభాతవార్త**

పదవ తరగతి పరీక్ష ఫలితాలలో కంభం పట్టణానికి చెందిన వాసవి పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు విజయకేతనం ఎగుర వేసినట్లు పాఠశాల కరస్పాండెంట్ గోళ్ల సుబ్బరత్నం (బాబు) తెలిపారు. ఈ సందర్భంగా ప్రతిభ చూపిన విద్యార్థిని విద్యార్థులను ఆయన ప్రత్యేకంగా సన్మానించి అభినందించారు. పాఠశాలకు చెందిన ఎన్ విష్ణువర్ధన్ రెడ్డి 595 మార్కులు, సాదియా బేగం 592 మార్కులు, ఎన్ చంద్రిక 592 మార్కులు, ఏ అఖిల 590 మార్కులు, జీ సాయి శరణ్య 590 మార్కులు సాధించి ప్రతిభ చూపారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులను, తల్లిదండ్రులను పాఠశాల ఉపాధ్యాయులను, పాఠశాల యాజమాన్యం ప్రత్యేకంగా అభినందించారు.

# మార్కాపురంలో ఎస్ఎస్సీ ఫలితాల జోరు

**మార్కాపురం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త**



**శ్రీ వివేకానంద విద్యాపీఠం :**

**మార్కాపురం:** పదవ తరగతి ఫలితాల్లో శ్రీ వివేకానంద విద్యాపీఠం విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి టౌన్ ఫస్ట్ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. లంకలపల్లి నాగ అశ్విని 600లో 595 మార్కులతో అగ్రస్థానంలో నిలిచింది. పూటుకూరి రామ సాయి దీప్ 593, గుండె అనన్య, చిర్రెడ్డి నిఖిలేశ్ తలా 592 మార్కులు సాధించారు. మొత్తం 71 మంది విద్యార్థుల్లో 54 మంది 500కి పైగా మార్కులు సాధించడం పాఠశాల విజయాన్ని చాటుతోంది.

**శ్రీ చైతన్య స్కూల్ :**

**మార్కాపురం:** శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులు కూడా ఈసారి ఎస్ఎస్సీ ఫలితాల్లో సత్తా చాటారు. ఎస్. శశాంక్ రెడ్డి 595 మార్కులతో టాప్‌లో నిలవగా, జి రక్షిత 594 మార్కులతో ద్వితీయ స్థానం సాధించింది. జీటీఎస్‌జె సుష్మ 593, బివి వర్షిణి 592 మార్కులతో ప్రతిభ కనబరిచారు.

**కమల కాన్సెప్ట్ స్కూల్‌కు టౌన్ సెకండ్ ప్లేస్ :**

కమల కాన్సెప్ట్ స్కూల్ 2026 ఎస్ఎస్సీ ఫలితాల్లో అద్భుత ఫలితాలు సాధించి టౌన్‌లో ద్వితీయ స్థానం పొందింది. 57 మంది విద్యార్థుల్లో 34 మంది 550కి పైగా, 50 మంది 500కి పైగా మార్కులు సాధించడం విశేషం. ఏలూరి బ్రాహ్మరెడ్డి ఫస్ట్, ఎం శశి కుమార్ రెడ్డి సెకండ్, గుమ్మ యామిని యాదవ్ థర్డ్ ర్యాంకులు సాధించారు.

**ఇతర పాఠశాలల ప్రతిభ :**

ఆరవింద స్కూల్‌కు చెందిన ఒక విద్యార్థి, నారాయణ స్కూల్‌కు చెందిన మరో విద్యార్థి తలా 594 మార్కులు సాధించి ద్వితీయ స్థాయిలో నిలిచి తమ పాఠశాలలకు గౌరవం తీసుకొచ్చారు. ఈ అద్భుత ఫలితాల వెనుక ఉపాధ్యాయుల కృషి, విద్యార్థుల పట్టుదల, తల్లిదండ్రుల సహకారం కీలకమని పాఠశాల యాజమాన్యాలు పేర్కొన్నారు.

# మెరిసిన కమలా కుసుమాలు

## - ఎస్ఎస్సీలో అద్భుత ఫలితాలు

**మార్కాపురం, ఏప్రిల్ 30,ప్రభాతవార్త**



మార్కాపురం పట్టణంలోని స్థానిక కమలా కాన్సెప్ట్ పాఠశాల 2026 ఎస్ఎస్సీ ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనబరిచి మరోసారి తన సత్తాను చాటుకుంది. విద్యార్థుల ప్రతిభతో పాఠశాల పేరు ప్రతిష్ఠలు మరింతగా పెరిగాయి. ఈ ఏడాది నిర్వహించిన పదో తరగతి పరీక్షల్లో పాఠశాల నుంచి మొత్తం 57 మంది విద్యార్థులు హాజరుకాగా, వారిలో 34 మంది 550కు పైగా మార్కులు సాధించారు. అలాగే 50 మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించడం విశేషంగా నిలిచింది. మొత్తం ఫలితాల్లో అత్యుత్తమ ప్రదర్శనతో కమలా కాన్సెప్ట్ స్కూల్ టౌన్‌లో ద్వితీయ స్థానం కైవసం చేసుకుంది పాఠశాలలో ఫస్ట్ ర్యాంక్‌ను ఏలూరి బ్రాహ్మరెడ్డి 594/600 మార్కులతో సాధించగా, ఎం శశికుమార్ రెడ్డి 590 మార్కులతో ద్వితీయ స్థానం, గుమ్మ యామిని 587 మార్కులతో తృతీయ స్థానం సాధించి పాఠశాలకు గర్వకారణంగా నిలిచారు. ఈ సందర్భంగా కమలా విద్యా సంస్థల సెక్రటరీ పెనుగొండ పవన్ కుమార్, ఆకాడమిక్ డైరెక్టర్ పి సింధూజ, ప్రిన్సిపాల్ ఎం పుల్లయ్య విద్యార్థులను మరియు అధ్యాపకులను అభినందించారు. విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల అంకితభావం వల్లే ఈ అద్భుత ఫలితాలు సాధ్యమయ్యాయి. భవిష్యత్తులో కూడా ఇలాంటి విజయాలు కొనసాగాలని ఆశిస్తున్నాం" అని వారు తెలిపారు. అలాగే ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందిస్తూ, వారికి మార్గనిర్దేశం చేసిన ఉపాధ్యాయులను ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ విజయోత్సవంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొని ఆనందాన్ని పంచుకున్నారు.

## 10వ తరగతి ఫలితాల్లో ఇండో హై స్కూల్ విద్యార్థుల విజయ దుందుభి

**గిద్దలూరు, ఏప్రిల్ 30 ప్రభాతవార్త**

గిద్దలూరు పరిధిలోని ఇండో హై స్కూల్ 10వ తరగతి ఫలితాల్లో అద్భుత విజయాన్ని సాధించింది. ఈ సంవత్సరం నిర్వహించిన ఎస్ఎస్సి పరీక్షల్లో పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తూ విజయ దుందుభి మోగించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థిని ఆకుల నవ్య అత్యధికంగా 583 మార్కులు సాధించి పాఠశాలకు గర్వకారణంగా నిలిచింది. ఆమె ప్రతిభ, కృషి అందరికీ ఆదర్శంగా నిలుస్తుందని యాజమాన్యం పేర్కొంది. ఇతర విద్యార్థులు కూడా మంచి మార్కులు సాధించి పాఠశాల ప్రతిష్ఠను మరింతగా పెంచారు. పరీక్షలు రాసిన 19 మందిలో 16 మందికి 500 మార్కులు పైగా వచ్చాయి. ఈ విజయానికి కృషి చేసిన విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు సహకరించిన తల్లిదండ్రులకు పాఠశాల యాజమాన్యం హృదయపూర్వక అభినందనలు తెలిపింది. ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండెంట్ డా జెవి నారాయణ మాట్లాడుతూ మావిద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల అంకిత భావం, తల్లిదండ్రుల సహకారం వల్లే ఈ విజయం సాధ్యమైంది. భవిష్యత్తులో మరిన్ని విజయాలను సాధించేందుకు పాఠశాల కట్టుబడి ఉందని తెలిపారు.

# దేవరాజు గట్టులో చోరీ

## -180 తులాల బంగారం - రెండు లక్షల నగదు అపహరణ



చోరీ జరిగిన ప్రాంతాన్ని పరిశీలిస్తున్న పోలీసులు



దుండగుల ఆధారాలు సేకరిస్తున్న పోలీసులు

**పెద్దారవీడు, ఏప్రిల్ 30, ప్రభాతవార్త**

ఇంటి తాళం పగలగొట్టి సుమారు 30 లక్షల విలువ చేసే బంగారు ఆభరణాలతో పాటు నగదు దుండగలు చోరీకి పాల్పడిన సంఘటన పెద్దారవీడు మండలం దేవరాజజట్టులో బుధవారం తెల్లవారు జామున జరిగింది. దేవరాజు గట్టు గ్రామానికి చెందిన ఆనేకాళ్ళ వెంకటేశ్వర రెడ్డి అనారోగ్యానికి గురి కావడంతో కుటుంబ సభ్యులు గుంటూరు వైద్యశాలకు వెళ్లారు. చికిత్స చికిత్స చేయించుకొని ఇంటికి వచ్చి చూడగా బీరువా తాళాలు పగలగొట్టి సొమ్ము దోచుకు వెళ్లారు. సుమారు 180 గ్రాముల బంగారు ,వెండి వస్తువులతో పాటు రెండు లక్షల నగదును దొంగలు దోచుకుని వెళ్లారు. బాధితుల ఫిర్యాదు మేరకు పెద్దారవీడు ఎస్సై సైదుబాబు సంఘటన ప్రాంతాన్ని చేరుకొని చోరీ జరిగిన తీరు గురించి బాధితులను అడిగి తెలుసుకున్నారు. చోరీకి గురైన వస్తువుల వివరాలను బాధితులను అడిగి తెలుసుకున్నారు. వెంకటేశ్వరరెడ్డి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సైదుబాబుతెలిపారు. చోరీ సంఘటనపై ఆధారాలు సేకరించారు. తాళాలు వేసిన ఇళ్ల ను లక్ష్యంగా చేసుకొని దొంగలు చోరీకి పాల్పడుతున్నారు.

# రాచర్లలో ప్రభుత్వ పాఠశాలల ప్రభంజనం



**రాచర్ల, ఏప్రిల్ 30, ప్రభాతవార్త**



రాచర్ల మండలంలో ప్రభుత్వ పాఠశాలలు ప్రభంజనం సృష్టించాయి. ఆకవీడు హై స్కూల్ విద్యార్థులు నూరు శాతం ఫలితాలు సాధించారు. జేపీ చెరువు, చోళవీడు, రాచర్ల, అనుమలవీడు, ఎడవల్లి హైస్కూల్, మోడల్ స్కూల్, కేజీబీవీ, గురుకుల పాఠశాలల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి తమ సత్తా చాటుకున్నారు ఆకవీడు హై స్కూల్ విద్యార్థి వై ధరణి 587 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచింది. ఇకపోతే చోళ వీడు హై స్కూల్ విద్యార్థిని వై కావ్య 576, జేపీ చెరువు హైస్కూల్ విద్యార్థిని జి సుప్రజ 570, రాచర్ల హై స్కూల్ విద్యార్థిని జి మోహన రూప 541, అనుముల వీడు హై స్కూల్ విద్యార్థి షేక్ సుభాన్ వలి 527, ఎడవల్లి హైస్కూల్ విద్యార్థిని ఈ బ్రహ్మ కావ్య 575, గురుకుల పాఠశాల విద్యార్థిని కే సుచిత్ర 530 కేజీబీవీ పాఠశాల విద్యార్థిని ఏ రాజా చైతన్య 532 ఒద్దుల వాగుపల్లి ఎయిడెడ్ పాఠశాల విద్యార్థి జీ మధు 530 మార్కులతో స్కూల్ టాపర్లుగా నిలిచారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఆయా పాఠశాల యాజమాన్యాన్ని మండల ఎంఈఓ వి గిరిధర్ శర్మ అభినందించారు.

## పది ఫలితాల్లో ప్రభంజనం సృష్టించిన స్పందన విద్యాసంస్థ

**రాచర్ల, ఏప్రిల్ 30 ,ప్రభాతవార్త**



రాచర్ల స్పందన విద్యా సంస్థ పది ఫలితాల్లో ప్రభంజనం సృష్టించింది 75మంది విద్యార్థులు పరీక్షలుకు హాజరుకాగా 70మంది 93శాతం ఫలితాలు సాధించింది. ఈ సందర్భంగా ఎండి సుధీర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తమ పాఠశాలలో కే రిహానా 588 మార్కులు సాధించి మండల టాపరుగా నిలిచిందని వి నాగ సురేంద్ర 587 మార్కులు సాధించి రెండవ స్థానంలో ఉన్నాడని పి దివ్య ఓ అక్షయ్ ఇరువురు 585 మార్కులు సాధించి మూడో స్థానంలో నిలిచారని తెలిపారు. ఇంతటి ఘన విజయాన్ని సాధించడానికి కారకులైన విద్యార్థులకు తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు ఆయన అభినందనలు తెలిపారు.

# మత్తులో డ్రైవింగ్‌కు ఇదే ఫలితం

## - ముగ్గురికి రూ.10,000 చొప్పున జరిమానా

**మార్కాపురం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త**



మార్కాపురం మండలంలో డ్రంక్ అండ్ డ్రైవ్‌పై పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. ట్రాఫిక్ నిబంధనల అమలులో భాగంగా గురువారం ఎస్సై వేమన ఆధ్వర్యంలో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. పట్టణంలోని ప్రధాన రహదారులు, రద్దీ కూడళ్ల వద్ద ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి వాహనదారులను పరిశీలించారు. ఈ తనిఖీలలో మద్యం సేవించి ద్విచక్ర వాహనాలు నడుపుతున్న ముగ్గురు వ్యక్తులను పోలీసులు గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. వారి వాహనాలను స్వాధీనం చేసుకుని కేసులు నమోదు చేశారు. తరువాత నిందితులను కోర్టులో హాజరుపరచగా, రెండో తరగతి న్యాయ మేజిస్ట్రేట్ డి శాంత కుమారి విచారణ జరిపి ఒక్కొక్కరికి రూ.10వేల చొప్పున జరిమానా విధించారు. ఈ సందర్భంగా పోలీసులు హెచ్చరిస్తూ, మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ప్రజలు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.

## 10వ తరగతి పరీక్షల్లో అటవీ ప్రాంతం గంజివారిపాలెం గ్రామంలో హైస్కూల్ విద్యార్థుల విజయదుందుభి

**యర్రగొండపాలెం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త**



బుధవారం విడుదలైన పదో తరగతి ఫలితాలలో యర్రగొండపాలెం మండలంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణత పొంది ప్రభంజనం సృష్టించారు. మండల కేంద్రంతో పాటుగా, గంజివారిపల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పదో తరగతి విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత పొంది విజయ దుందుభి మోగించారు. ముఖ్యంగా పాఠశాలలో అదే గ్రామానికి చెందిన విద్యార్థినీ దశరథ రామ్ 552, పి.నందిని 538, డి.నందిని 536, బి.అఖిల్ కుమార్ 532, సీహెచ్ సరిత 524, వై.శ్రీజకుమార్ 541,బి.భరత్ చంద్ర 514 మార్కులతో ప్రధమ స్థానంలో నిలిచారు. యర్రగొండపాలెం మండలం గంజివారిపల్లి అటవీ ప్రాంతం గ్రామంలోని ప్రభుత్వ హైస్కూల్‌లో 7 మంది విద్యార్థులు 552 మార్కులతో ఉత్తీర్ణత సాధించడం పట్ల ఆ గ్రామం మాజీ సర్పంచ్ సంతోషం వ్యక్తం చేశారు. గంజివారిపాలెం గ్రామానికి మంచి పేరు తెచ్చిన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులు మాజీ సర్పంచ్ దుగ్గెపూడి సుబ్బారెడ్డి అభినందనలతో పాటు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఏకలవ్య మోడల్ స్కూల్‌లో దినసరి ఉద్యోగి అక్రమ నియామకంపై ఫిర్యాదు

## - నిబంధనలు పాటించని ప్రిన్సిపాల్ - ప్రభుత్వ నిబందనలు తుంగలో

**పెద్దదోర్నాల, ఏప్రిల్ 30, ప్రభాతవార్త**



దోర్నాల ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్లో ఓ దినసరి ఉద్యోగ నియామకంపై ప్రిన్సిపాల్‌ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా తాను ఉపాధ్యాయులతో తీర్మానం చేయించి అక్రమ నియామకం జరిపాడని, అతనికి నెలకు రూ.8వేల వరకు ఉన్నతాధికారుల ఆదేశాలు లేకుండా స్కూల్ నిధుల నుండి వేతనం ఇవ్వడంపై వివాదం నెలకొంది. ఈ మేరకు శ్రీశైలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారికి ఓ గిరిజనుడు ఫిర్యాదు చేశాడు. స్పందించిన ఐటీడీఏ అధికారి యర్రగొండపాలెం ట్రైబల్ స్కూల్ ప్రిన్సిపాల్ కన్వీనర్‌ను విచారణ అధికారిగా నియమించి విచారణ చేయించారు. తాత్కాలిక ఉద్యోగమైన, రెగ్యులర్ ఉద్యోగమైన నియమించడానికి ప్రభుత్వ నియమ నిబంధనలు అనేవి ఉంటాయి. ఉద్యోగ నోటిఫికేషన్ వేయాలి. అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని ప్రకటన కోరుతారు. ఆ తర్వాత ఉద్యోగ దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల సంఖ్యను బట్టి రాత పరీక్ష లేదా ఇంటర్వ్యూ నిర్వహిస్తారు. ఇంటర్వ్యూలో అర్హత సాధించిన అభ్యర్థులకు ఉద్యోగ నియామక ఉత్తర్వులు ఇస్తారు. తాత్కాలిక ఉద్యోగమైన, పర్మినెంట్ ఉద్యోగమైన ప్రభుత్వం చేసే పక్రియ ఇది. అట్టి వారికి ప్రభుత్వం ప్రొసిడింగ్స్ ఇచ్చి జీతాలు ఇస్తారు. కానీ ఏకలవ్య మోడల్ స్కూల్‌లో మాత్రం ప్రిన్సిపాల్ నిబంధనలను తుంగలో తొక్కి తాను, ఉపాధ్యాయులతో తీర్మానం చేయించుకుని ఉన్నతాధికారుల ప్రొసిడింగ్స్ ఉత్తర్వులు లేకుండానే తాను నియమించిన ఎలక్ట్రీషియన్ దినసరి ఉద్యోగికి స్కూల్ నిధుల నుండి ఓచర్‌పై సంతకాలు చేయించుకుని జీతాలు ఇవ్వడం భిన్న విధానంగా ఉంది. ఈ ఎలక్ట్రీషియన్ పోస్టుకు ఐటీఐ లేదా పాలిటెక్నిక్ చదువు అర్హతై ఉండాలి. ఆ తాత్కాలిక డైలీ వేజ్ ఉద్యోగికి ఎటువంటి సాంకేతిక అర్హతలు లేకపోవడం గమనార్హం. దోర్నాల ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్లో మాత్రం ప్రభుత్వ నిబందనలను పక్కన పెట్టి ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు తామంతట తామే డైలీవేజ్ ఎలక్ట్రీషియన్ ఉద్యోగిని భర్తీ చేసుకోవడం ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. విచారణ అధికారి జీతాల రిజిస్టర్, ఓచర్లు తనిఖీ చేశారో లేదో తెలియదు. ఆ ఎలక్ట్రీషియన్‌పై వచ్చిన ఆరోపణలుపై విచారణ చేసి నివేదికను ఐటీడీ అధికారికి పంపారు.

**వివరణ :**

ఈ విషయమై దోర్నాల ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఈశ్వర్ సింగ్ భరద్వాజ్‌ను వివరణ కోరగా పాఠశాలలో ఎలక్ట్రీషియన్ పోస్టు ఖాళీగా ఉండటంతో నోటిఫికేషన్ లేనప్పటికి పాఠశాలకు అవసరమైనందున తాను, ఉపాధ్యాయులము కలిసి తీర్మానం చేసి దినసరి ఉద్యోగిగా నియమించుకున్నానని వివరణ ఇచ్చారు.

## నేడు ఎమ్మెల్యే కందుల ఆధ్వర్యంలో జాబ్ మేళా

**మార్కాపురం టౌన్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త**

జిల్లా కేంద్రమైన మార్కాపురం పట్టణంలోని కోర్టు సెంటర్‌లో గల ప్రెస్‌క్లబ్ నందు ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం జాబ్ నిర్వహించనున్నట్లు నిర్వాహకులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐటిఐ, పాలిటెక్నిక్, ఇంజనీరింగ్ పూర్తి చేసిన నిరుద్యోగులకు శుక్రవారం ఉదయం 9 గంటల నుండి జాబ్ మేళా నిర్వహించన్నుట్లు తెలిపారు. ఐటిఐ నందు ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, ఫిట్టర్, సిఎన్‌సి మెషినిస్ట్, వెల్డర్, ఎలక్ట్రానిక్స్, మెకానిక్ ట్రేడ్‌లు, పాలిటెక్నిక్, ఇంజనీరింగ్ విభాగం నందు మెకానికల్, ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రికల్ పూర్తిచేసిన నిరుద్యోగులు ఇంటర్వ్యూలకు హాజరు కావచ్చని తెలిపారు.

# మండలంలో పదో తరగతి ఫలితాలు శుభప్రదం

## - 587 మార్కులతో షేక్ ఆర్షియా టాపర్

**యర్రగొండపాలెం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త**



2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించిన పదోతరగతి ఫలితాల్లో యర్రగొండపాలెం మండలం సంతృప్తికర ఫలితాలు సాధించిందని మండల విద్యాధికారి ఏ.ఆంజనేయులు మల్లునాయక్‌లు తెలిపారు. మండల వ్యాప్తంగా మొత్తం 904 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా, అందులో 722 మంది ఉత్తీర్ణులు కావడంతో 80.6 శాతం ఉత్తీర్ణత నమోదు అయిందన్నారు. ఈ ఫలితాల్లో యర్రగొండపాలెం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థినులు 587 మార్కులుసాధించి మండల టాపర్‌గా నిలిచి షేక్ అర్షియాతో పాటు నాగలక్ష్మి 581, భవ్యశ్రీ 577 నిలిచినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ప్రతిభ కనపరిచిన విద్యార్థులను వారి తల్లిదండ్రులను ఎంఈఓలు పాఠశాల హెచ్‌ఎం, ఉపాధ్యాయులు అభినందించారు. అలాగే గంజివారిపల్లి, పాఠశాలలో 7 మంది విద్యార్థులు 500లకు పైగా మార్కులు రావడం విశేషమన్నారు. ప్రభుత్వ పాఠశాలలు ఈ సారి మంచి ప్రదర్శన కనబర్చాయని, విద్యార్థులకృషి, ఉపాధ్యాయుల నిబద్ధత, తల్లిదండ్రుల సహకారం వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని ఎంఈఓ ఆంజనేయులు అభినందించారు. భవిష్యత్తులో మరింత మెరుగైన ఫలితాల కోసం ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు చేపడతామని ఆయన తెలిపారు.

## బీజేపీ బిఎల్ఏ 2 సమీక్షా సమావేశం నిర్వహించిన బీజేపీ నాయకులు

**గిద్దలూరు, ఏప్రిల్ 30, ప్రభాతవార్త**



భారతీయ జనతా పార్టీ జాతీయ రాష్ట్ర జిల్లా అధ్యక్షుల ఆదేశాల మేరకు గిద్దలూరు పట్టణ బూత్ కమిటీలు అధ్యక్షుల నియామకం పూర్తి చేయడానికి గిద్దలూరు పట్టణ అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ్ శంకర్ ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం గిద్దలూరు పట్టణ బీజేపీ ఆఫీసు లో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ జిల్లా ఉపాధ్యక్షులు భవనాషి వెంకట రామాంజనేయులు మాట్లాడుతూ బిఎల్ఏ 1 గా గిద్దలూరు అసెంబ్లీ డాక్టర్ ఆకుల నాగేష్ నియామకం చేయడం జరిగింది. ఆయన ఆదేశాల మేరకు గిద్దలూరు పట్టణ 20పోలింగ్ బూత్ లెవెల్ ఏజెంట్ ఏజెంట్ నియామకం చేయడం ద్వారా పార్టీ గ్రౌండ్ లెవెల్‌లో బలోపేతానికి ఎంతో ఉపయోగపడుతుందని, అంతే కాకుండా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల లో బీజేపీ అభ్యర్థుల గెలుపుకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా ఎస్ సి మోర్చా ప్రధాన కార్యదర్శి మట్టే మల్ల పుల్లయ్య, పట్టణ బీజేపీ నాయకులు జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ నేషనల్ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి శివ ప్రసాద్‌కు ఘన సత్కారం

**సంతనూతలపాడు, ఏప్రిల్ 30, ప్రభాతవార్త**



గత 40 సంవత్సరాల క్రితం ప్రకాశం జిల్లా ఆర్టీసీలో కండక్టర్‌గా చేరి సుమారు 25 సంవత్సరాల పాటు రీజనల్ మేనేజర్ కార్యాలయంలో అకౌంట్స్ విభాగంలో జూనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తూ ప్రకాశం జిల్లా నేషనల్ మజ్దూర్ యూనియన్‌లో డిపో సెక్రటరీగా జిల్లా అధ్యక్షునిగా, జిల్లా సెక్రటరీగా రాష్ట్ర కార్యదర్శి పదవీ బాధ్యతలు నిర్వహిస్తూ గురువారం పదవీ విరమణ చేసిన యద్దనపూడి శివప్రసాద్ ను వారి బాల్య స్నేహితులు, యూనియన్ నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ సంస్థకు, యూనియన్‌కు శివప్రసాద్ చేసిన సేవలు మరువలేనివని రాష్ట్ర అధ్యక్షులు వై.శ్రీనివాసరావు కొనియాడారు. రాష్ట్ర కార్యదర్శులు రాజేష్ కుమార్, రాజు, జిల్లా మాజీ కార్యదర్శి ఎస్‌పీ రావు జిల్లా స్కూల్ కార్యదర్శి ఆర్.అంజయ్య, జిల్లా మాజీ చైర్మన్ బొబ్బా శివాజి, జిల్లా అధ్యక్షులు కృష్ణా రెడ్డి, గౌరవ అధ్యక్షులు బచ్చల శివప్రసాద్ తదితరులు ఘనంగా సత్కరించారు. ముందుగా శివ ప్రసాద్ బాల్యస్నేహితులు వేమూరి నాగేంద్ర ప్రసాద్‌రావు, కొప్పోలు రామారావు, మద్దాల రాజశేఖర్, కామేపల్లి రామారావు, ముప్ప నారాయణ, సముద్రాల ఆదిమూర్తి, తిరుపాలు, శ్రీమన్నారాయణ, ఉమాదేవి, శారద తదితరులు ఘనంగా సత్కరించారు.

8_8.qxd 4/30/2026 11:55 PM Page 1



## వివాహ వేడుకలో పాల్గొన్న టీడీపీ

## విభిన్న ప్రతిభావంతుల ప్రధాన కార్యదర్శి అడుసుమల్లి

**పామూరు, ఏప్రిల్ 30, ప్రభాతవార్త**



పాలకొల్లులో బుధవారం రాత్రి జరిగిన పామూరు మండల తెలుగు యువత ఉపాధ్యక్షులు శ్రీరాయవరపు శ్రీకాంత్ సోదరి వివాహ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ విభిన్న ప్రతిభావంతుల ప్రధాన కార్యదర్శి అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమర్షియల్ టాక్స్ ఆఫీసర్ దుగ్గినేని వీరబ్రహ్మం, నాదెళ్లప్రభాకర్, పరిమి మురళి, రాయవరపు రాజేంద్ర, మందలపు శివ, బొట్లగూడూరు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## వైభవంగా నరసింహస్వామి జయంతి ఉత్సవాలు

**కనిగిరి(ఉదయగిరి), ఏప్రిల్ 30, ప్రభాతవార్త**



కనిగిరి పట్టణంలోని కేటీఆర్ టెక్నో స్కూల్ ప్రాంగణంలో వెలసిన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయంలో గురువారం నరసింహస్వామి జయంతి ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉదయం తెల్లవారుజామున నుంచే భక్తులు భారీగా తరలివచ్చి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవాల సందర్భంగా స్వామివారికి పంచామృత అభిషేకం ఘనంగా నిర్వహించారు. అనంతరం వేద పండితుల ఆధ్వర్యంలో సుదర్శన హోమం, ధన్వంతరి హోమం, మహా పూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహించగా, తర్వాత స్వామివారికి శాంతి కళ్యాణ మహోత్సవం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమాలు భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని పంచాయి. జయంతి ఉత్సవాలలో మాజీ మంత్రి ముక్కు కాశిరెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ శ్యామల కాశిరెడ్డి, వాసవీ సత్ర సముదాయాల చైర్మన్ దేవకి వెంకటేశ్వర్లు, ముక్కు నర్సారెడ్డి తదితరులు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన అన్నసంతర్పణ కార్యక్రమంలో వేలాది మంది భక్తులు పాల్గొని ప్రసాదం స్వీకరించారు. స్వామివారి పల్లకి సేవ కూడా భక్తుల మధ్య విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో దేవస్థానం కమిటీ అధ్యక్షులు కుందురు తిరుపతిరెడ్డి దంపతులు, కార్యదర్శి కొప్పరపు సత్యాలు, కోశాధికారి ఉప్పాల నరసింహారావు, ఉపాధ్యక్షులు సింగరాజు మాలకొండేశ్వరరావు, మాకినేని సాయిరాం, జాయింట్ సెక్రటరీ ఉప్పాల సుబ్బారావు, కమిటీసభ్యులు సూర రఘురామిరెడ్డి, ఎంవీఎస్ నారాయణరావు, దూళిపాళ్ల మల్లిఖార్జునరావు, కంబాలదిన్నె శ్రీనివాసులు, పైడిమర్రి ప్రసాద్, కుందురు వెంకటేశ్వరరెడ్డి, అగస్త్యరాజు హనుమంతరావు, వాగిచెర్ల వెంకటేశ్వర్లు, వాణి, వెంకట నరసయ్య, చక్కా హేమలత తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులైన దత్త పూజ

## - విష్ణువర్ధన్‌రెడ్డిలను ఆశీర్వదించిన ఎమ్మెల్యే ఉగ్ర

**కనిగిరి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త**



కనిగిరి పట్టణంలో దత్త పూజ- విష్ణువర్ధన్ రెడ్డి వివాహ వేడుక గురువారం అంగరంగ వైభవంగా జరిగింది. కనిగిరి పట్టణానికి చెందిన వాకమల్ల కిషోర్ కుమార్‌రెడ్డి, పద్మ దంపతుల కుమార్తె దత్త పూజ వివాహం పవిత్ర కళ్యాణ మండపంలో సంప్రదాయ బద్దంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆశీర్వదించారు. వివాహ వేడుకకు డీసీఎంఎస్ చైర్మన్ శ్యామల కాశిరెడ్డి , షేక్ ఫిరోజ్, కాసు రమణారెడ్డి, బేరి వెంకటేశ్వరరెడ్డి, తదితరులు హాజరై వధూవరులకు ఆశీస్సులు అందించారు. అలాగే కనిగిరి తాలూకాలోని రాజకీయ నాయకులు, ఉద్యోగులు, వ్యాపారవేత్తలు, పట్టణ ప్రముఖులు, బంధుమిత్రులు, జర్నలిస్టులు, న్యాయవాదులు, వైద్యులు, స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. వివాహం సందర్భంగా ఆత్మీయ వాతావరణం నెలకొనగా, వధూవరులకు అక్షింతలతో ఆశీర్వాదాలు అందించారు. దత్తపూజ-విష్ణువర్ధన్‌రెడ్డి దంపతులు నిండునూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని అతిధులు ఆకాంక్షించారు. కార్యక్రమానికి విచ్చేసిన అతిధులను ప్రముఖ ఐ న్యూస్ జర్నలిస్టు హైటెక్ నారాయణరెడ్డి, జ్యోతి దంపతులు ఆహ్వానించారు. సంప్రదాయబద్ధంగా శాస్త్రోక్తంగా నిర్వహించిన ఈ వివాహ వేడుక పట్టణంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

## వర్షాలకే ముందు సిద్దం.. దొరువు పనులను ఎమ్మెల్యే ఉగ్ర పరిశీలన

**కనిగిరి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త**





కనిగిరి పట్టణంలోని మంచినీటి దొరువులో కొనసాగుతున్న అభివృద్ది పనులను ఒంగోలు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు, కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి గురువారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. వర్షాకాలం సమీపిస్తున్న నేపధ్యంలో పనులను వేగవంతం చేసి సమయానికి పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు, కాంట్రాక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈసందర్భంగా దొరువులో జరుగుతున్న పూడికతీత పనులను ఎమ్మెల్యే స్వయంగా పర్యవేక్షించారు. నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచేలా పూర్తి స్థాయిలో పూడికను తొలగించాలని సూచించారు. అలాగే ఆర్‌ఆర్ వాల్, స్టోన్ పిచ్చింగ్ రివెట్‌మెంట్ పనులను పరిశీలించి, నాణ్యతలో ఎలాంటి రాజీ పడకూడదని అధికారులకు హెచ్చరించారు. భారీ వర్షాలు పడే లోపు అన్ని పనులు పూర్తి చేసి దొరువును సిద్దం చేయాలని, ఆలస్యం జరిగితే బాధ్యులపై చర్యలు తప్పవని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారకెడ్డి స్పష్టం చేశారు. కాంట్రాక్టర్లు సమన్వయంతో పని చేసి నిర్ధేశిత గడువులో పనులను ముగించాలని సూచించారు. ఈ పనులు పూర్తయితే పట్టణానికి తాగునీటి సరఫరా మెరుగుపడడంతో పాటు,వర్షాకాలంలో నీటి నిల్వలు పెరిగి భవిష్యత్తులో నీటి సమస్యలు తగ్గుతాయని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు షేక్ ఫిరోజ్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## 595 తో శిఖరాన్ని తాకిన ప్రతిభ.. ఎంహెచ్‌ఆర్ విద్యార్థుల విజయం

**కనిగిరి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త**




కనిగిరి పట్టణంలోని ఎంహెచ్‌ఆర్ హైస్కూల్ విద్యార్థులు పదోతరగతి ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనబర్చి పాఠశాలకు గౌరవం తీసుకొచ్చారు. తాజాగా విడుదలైన ఫలితాల్లో పి.ఈశ్వర్‌రెడ్డి 595 మార్కులతో కనిగిరి పట్టణంలో ప్రథమ స్థానంలో నిలిచి అందరి ప్రశంసలు అందుకున్నారు. డి.వర్షిద్ 591 మార్కులతో ద్వితీయ స్థానం సాధించారు. ఇతర ప్రతిభావంతులైన విద్యార్థుల్లో బివి గణేష్ 589 మార్కులు, సీహెచ్ భార్గవి 587 మార్కులు సాధించి విశేష ప్రతిభ కనపర్చారు. మొత్తం 46 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా, అందులో 38 మంది 500 పైగా మార్కులు సాధించడం పాఠశాల విద్యా ప్రమాణాలకు నిదర్శనంగా నిలిచింది. విద్యార్థుల విజయంపై పాఠశాల కరస్పాండెంట్ఎం.హనుమంతరావు, డైరెక్టర్ పి.వరుణ్‌కుమార్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుల కృషి విద్యార్థుల పట్టుదల వల్ల ఈ విజయాలు సాధ్యమయ్యాయని తెలిపారు. ఉపాధ్యాయులు, విద్యార్థులను అభినందిస్తూ భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

## పదిలో మెరిసిన విద్యాకుసుమాలు

### - 588 మార్కులతో తిరుమల స్కూల్‌కు ప్రథమ స్థానం





**కురిచేడు, ఏప్రిల్ 30, ప్రభాతవార్త**

గురువారం వెలువడిన పదవ పరీక్షా ఫలితాల్లో కురిచేడు మండలంలోని పదవ తరగతి విద్యార్థులు 88.2 శాతం ఉత్తీర్ణత సాధించారని ఎంఈఓ పామిశెట్టి కోటయ్య తెలిపారు. ఇందులో 588 మార్కులతో ఎన్నెస్పీ అగ్రహారంలో గల తిరుమల హైస్కూల్‌కు చెందిన షేక్ జాస్మిన్ భాను, క్రిష్టిపాటి వెంకట నాగ బాల అమృత అను విద్యార్థినులిద్దరూ ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. తదుపరి కురిచేడులో గల సెయింట్‌జోసఫ్ స్కూల్‌కు చెందిన పి.సాయిలక్ష్మీ అనే విద్యార్థిని 585 మార్కులతో రెండో స్థానాన్ని సంపాదించింది. కాగా ప్రభుత్వ పాఠశాలల్లో మండలంలోని దేకనకొండ పాఠశాలకు చెందిన కే.హారిక 578 మార్కులతో తన ప్రతిభను కనపరిచింది. కాగా కురిచేడు మండల విద్యావనరుల కేంద్రం వద్ద ఎంఈఓ ఈ నలుగురు విద్యార్థులను దుశ్శాలువాతో సత్కరించి అభినందించారు. భాగా చదువుకుని ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంకించారు. ఉత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థులను తిరుమల హైస్కూల్ కరస్పాండెంట్ కేవీ రత్నాచారి సన్మానించి అభినందనలు తెలిపారు.

## దర్శి వ్యవసాయ పరిశోధన స్థానం అధిపతిగా డాక్టర్ వరప్రసాదరావు

**దర్శి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త**



ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయానికి అనుబంధంగా దర్శిలో ఉన్న వ్యవసాయ పరిశోధన స్థానానికి ప్రధాన శాస్త్రవేత్త, హెడ్‌గా డాక్టర్ సీహెచ్ వరప్రసాదరావు నియమితులయ్యారు. 29వ తేదీ వ్యవసాయ విశ్వవిద్యాలయం నుంచి ఉత్తర్వులు అందగా వ్యవసాయ పరిశోధన స్థానానికి ప్రధాన శాస్త్రవేత్త, అధిపతిగా బాధ్యతలు తీసుకున్నారు. ప్రకాశం జిల్లాలో ఉన్న ఏకైక వ్యవసాయ పరిశోధన స్థానం దర్శి ప్రాంతంలో ఉన్నందున, మెట్ట పంటలు, వర్షాధార పంటలపై పరిశోధనలు చేస్తున్నందున, ఈపరిశోధన స్థానానికి అధిపతిగా రావడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. వ్యవసాయ శాఖకు, రైతులకు అనుసంధానంగా ఉంటూ మెట్ట పంటలపై పరిశోధనలు సాగిస్తూ విశ్వవిద్యాలయం అభివృద్ధికి తోడ్పడుతానని తెలిపారు. వ్యవసాయ పరిశోధన స్థానానికి డాక్టర్ వరప్రసాదరావు అధిపతిగా బాధ్యతలు తీసుకున్నందుకు వ్యవసాయ పరిశోధన స్థానం సిబ్బంది, కృషి విజ్ఞాన కేంద్రం సిబ్బంది, వ్యవసాయాధికారులు పలువురు రైతులు అభినందనలు తెలియజేశారు.

## పదవ తరగతి ఫలితాల్లో పీఆర్‌కేఆర్ గౌతమి గ్రామ్ స్కూల్ టౌన్ ఫస్ట్

### - విద్యార్థులను అభినందించిన కరస్పాండెంట్ పాపసాని రాజకేశవరెడ్డి









**దర్శి, ఏప్రిల్30, ప్రభాతవార్త**

దర్శి టౌన్‌లోని పీఆర్‌కేఆర్ గౌతమి గ్రామర్ స్కూల్ 2026 పదో తరగతి పరీక్షా ఫలితాలలో సంచలన విజయం సాధించింది. ఈ ఫలితాలలో ఉప్పతి బిందు వైష్ణవి-595/600, పవని గీతిక 593/600, అనుమలమూరి సోఫియా 593/600, ఎనిమిరెడ్డి పవన్ కుమార్‌రెడ్డి 593/600, షేక్ రుబీనా భాను 593/600 మార్కులు సాధించారు. 550 మార్కులు పైన 46 మంది విద్యార్థులు మార్కులు సాధించారు. 500 పైన 85 మంది విద్యార్థులు మార్కులు సాధించారు. టౌన్ టాప్ సాధించిన ఉప్పతి బిందు వైష్ణవిని ప్రశ్నించగా ఈ విద్యార్థిని అతిసాధారణ కుటుంబం నుండి వచ్చినట్లుగా, ఈ విద్యార్థినీ కనిగిరి దగ్గర బైనపాలెం గ్రామం. నిరుపేద కుటుంబం నుండి వచ్చి అత్యధిక మార్కులు సాధించడం గమనార్హం. ఈమె తల్లి అనారోగ్యం కారణంతో గత సంవత్సరం మరణించగా, తండ్రి కూలీ చేసుకొని తనను చదివిస్తున్నాడని, మా కష్టాలు చూస్తున్న నేను చదువుపై మమకారం పెంచుకుని శ్రద్దగా చదివానని, నేను ఇంకా భాగా చదువుకుని సివిల్ సర్వీస్‌కు వెళ్లి నాగోల్ సాధిస్తానని చెప్పింది. ఇంతటి విజయం సాధించడానికి కారణమైన మా డైరక్టర్ పాపసాని రాజకేశవరెడ్డికి, ప్రిన్సిపాల్, మా అధ్యాపక బృందానికి ఎంతో రుణపడి ఉంటానని చెప్పింది. అలాగే అత్యధిక మార్కులు సాధించిన మిగతా విద్యార్థులను, తల్లిదండ్రులు, డైరక్టర్ పాపసాని రాజకేశవరెడ్డి, ప్రిన్సిపాల్ అధ్యాపక బృందాన్ని అభినందించారు.

## వేసవి కాలం తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలి

### - మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య

**దర్శి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త**



దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య ఆధ్వర్యంలో మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశం మున్సిపల్ కౌన్సిలర్లు అధికారులు పాల్గొన్నారు. ఈ వేసవి కాలంలో తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలని బస్టాండ్ సెంటర్లలో చలివేంద్రాలలో తాగునీటిని నిత్యం పర్యవేక్షించాలని ఆదేశించారు. జరుగుతున్న అభివృద్ది పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ప్రతి వార్డులలో మురుగునీరు లేకుండా చూడాలని, బ్లీచింగ్‌ను చల్లాలని ఆయన తెలిపారు. నూతన గృహాలను నిర్మించే వారు మున్సిపల్ అప్రూవల్ తీసుకుంటే టాక్స్‌లో ఉపయోగకరం ఉంటుంది, లేదంటే పెనాల్టీ పడుతుందన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమీషనర్ అర్జునరావు, వార్డు కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

## పదవ తరగతి ఫలితాల్లో ఎస్‌వీఆర్ స్కూల్ విజయ దుందుభి

**దర్శి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త**



గురువారం విడుదల అయిన పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో ఎస్వీఆర్ హైస్కూల్‌కి చెందిన విద్యార్థులు 600మార్కులకు గాను సందు లక్ష్మీ నిఖిత 586, పడిగపాటి సునీల్ 581, చిన్నపురెడ్డి గోపిక పూర్ణిమ 577, మార్తుల విజయ లక్ష్మీ 577, పాణెం శ్వేతారెడ్డి 573, ముప్ప రాజు భాను572, గన్నిసాయి సరిత 571 సాధించారు. మొత్తం 42 విద్యార్థులలో 550పైన 12 మంది విద్యార్థులు, 500పైగా 21 మంది సాధించారు. పాఠశాల డైరక్టరన చింత సునీతరెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు స్వీట్లు పంచి అభినందనలు తెలిపారు.

## పదవ తరగతి ఫలితాల్లో ప్రభుత్వ ఆణిముత్యాలు

**దర్శి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త**



గురువారం వెలువడిన పదవ తరగతి పరీక్షా పలితాల్లో దర్శి మండలం నందు ప్రభుత్వ పాటశాలల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చందలూరు దర్శి మండలం నందు ఎన్.గీతామాధురి మండలం ఫస్ట్ 590 మార్కులు రావడం జరిగింది. ఈ సందర్భంగా వారి తల్లిదండ్రులు నాదెండ్ల యల్లయ్య, కాశమ్మలను కలిసి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి కే.మాలకొండయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.శ్రీనివాస్‌రెడ్డి, పాఠశాల ఎస్ఎంసీ చైర్మన్ బాల నరసింహులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

**కొత్తపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థుల ప్రతిభ :**



గురువారం వెలువడిన పదో తరగతి పరీక్షా ఫలితాల్లో దర్శి మండలంలోని కొత్తపల్లి పాఠశాల విద్యార్థులు 93 శాతం ఉత్తీర్ణత సాధించి దర్శి మండలంలో ప్రథమ స్థానం సాధించారు. ఈసందర్భంగా పాఠశాలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ, చతుర్ధ స్థానాలు సాధించిన జి.బ్రహ్మేంద్ర 539, నీలిమ 519, ఓ.విష్ణు చరణ్(511), పి.శృతి (509)లను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్.కిరణ్ కుమారి, ఎస్ఎంసీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వర్లు, పాఠశాల ఉపాధ్యాయులు జనార్ధన్‌రెడ్డి, నారాయణరెడ్డి, నాయక్, జీనత్ బేగం తదితరులు విద్యార్థులను అభినందించారు.

## మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రభంజనం

**ముండ్లమూరు, ఏప్రిల్ 30, ప్రభాతవార్త**




గురువారం వెలువడిన పదవ తరగతి ఫలితాలలో ముండ్లమూరులో ఉన్న ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు విజయ దుందుభి మోగించారు. వీరిలో తాపి మేస్త్రీగా పని చేస్తూ వాళ్ల కూతురిని ముండ్లమూరులోని మోడల్ స్కూల్‌లో చదువుకుంటూ జీవనం కొనసాగిస్తున్న ఆంజనేయరెడ్డి వాళ్ళ కుమార్తె కాకునూరి లక్ష్మీ ప్రసన్న 591/600 మార్కులు సాధించి మండలంలో ప్రథమ స్థానం సాధించి మంచి పేరు సంపాదించుకున్నారు. అలాగే మరో విద్యార్థి పులి శ్రీనిధి నిరుపేద కుటుంబంలో ఉండి ఎంతో కష్టపడి చదివి 591 మార్కులు సాధించారు. పాఠశాల హెడ్‌మాస్టర్‌కి పూర్ణచంద్రరావు ఉత్తీర్ణులైన విద్యార్థులను అభినందించారు.

## పది పరీక్షా ఫలితాల్లో నారాయణ హైస్కూల్ ప్రభంజనం

**దర్శి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త**

గురువారం వెలువడిన పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో పట్టణంలోని నారాయణ హైస్కూల్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనపరిచారు. 600కు గాను 591 మార్కులతో జిల్లాలో ఉత్తమ మార్కులు సాధించడంతో పాటు, 525.06 సగటు మార్కులతో ప్రత్యేక గుర్తింపు పొందింది. ఈ ఫలితాలలో లక్కింశెట్టి వెంకట నాగ రిషిత 591 మార్కులతో స్కూల్ ఫస్ట్‌గా నిలవగా, పెదకంటి మహాలక్ష్మీ 590 మార్కులతో ద్వితీయ స్థానం సాధించారు. బ్రాంచ్‌లో మొత్తం 57 మంది విద్యార్థుల్లో 590 పైగా మార్కులు సాధించిన వారు ఇద్దరు, 580పైగా నలుగురు, 550కు పైగా 21మంది, 500లకు పైగా 41మంది ఉండడం గమనార్హం. ఈ సందర్భంగా జీఎం విజయ భాస్కర్‌రెడ్డి, ఏజీఎం పెద్దిరెడ్డి కోఆర్డినేటర్ శ్రీహరి ప్రతిభ కనపరిచిన విద్యార్థులను అభినందించారు. ప్రిన్సిపాల్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ సెంట్రల్ ఆఫీసర్ మార్గదర్శకత్వంతో పాటు నిబద్దత కలిగిన ఉపాధ్యాయుల కృషి వల్ల ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ డీన్ సందీప్, ఇన్‌చార్జి ప్రభాకర్, వైస్ ప్రిన్సిపాల్ బీజాన్, కళ్యాణి, ఏవో నారాయణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకు పని ప్రదేశంలో కనీస సౌకర్యాలు కల్పించాలి

### - ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రామారావు

**కొనకనమిట్ల, ఏప్రిల్ 30, ప్రభాతవార్త**

ఎంజీఎన్ఆర్ఈజీఎస్ పథకం కూలీలకు పని ప్రదేశంలో కనీస సౌకర్యాలు కల్పించాలని, కొత్తగా అమలులోకి తెచ్చిన వీబీజీరాంజి పథకాన్ని రద్దు చేయాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జీపీ రామారావు కోరారు. గురువారం స్థానిక ఉపాధి హామీ పథకం కార్యాలయంలో ఏపీవో బులెన్ రావుకు వినతిపత్రం అందజేశారు. రోజువారి కనీస వేతనం చెల్లించాలని, మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మందుల కిట్లు అందుబాటులో ఉంచాలని కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో నాయకులు కొండయ్య, పిచ్చయ్య తదితరులు ఉన్నారు.

## ఘనంగా లక్ష్మీనరసింహస్వామి జయంతి

**అద్దంకి, ఎఫ్రియల్ 30, ప్రభాతవార్త**



సింగరకొండపై వేంచేసి ఉన్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానంలో గురువారం స్వామివారి జయంతి సందర్భంగా ఉదయం8 గంటలకు స్వామివారికి మల్లెపూలతో అర్చన, స్వామివారి కల్యాణ మహోత్సవం ఘనంగా జరిగింది. కళ్యాణ కళ్యాణ మహోత్సవం వచ్చిన భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు. అనంతరం కోలాట కార్యక్రమం కూడా జరిగినది భక్తులు స్వామిని దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి మద్దినేని శ్రీనివాసరావు, ఆలయ చైర్మన్ గుంజి శ్రీనివాస రావు, ధర్మకర్తల మండలి సభ్యులు కోడిమెల కోటేశ్వరమ్మ, మంగమూరు సురేష్, కస్తూరి ప్రసూన, అద్దంకి ఆదిలక్ష్మిలతోపాటు భక్తులు పాల్గొన్నారు.

## రోటరీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

**అద్దంకి, ఎఫ్రియల్ 30,ప్రభాతవార్త**



రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం చీరాల వాస్తవ్యులు జాహ్నవి ,జస్వంత్ సాయి గార్ల వివాహ ప్రథమ వార్షికోత్సవ సందర్భంగా, వారి తల్లితండ్రులు ఈమని మల్లికార్జునరావు,నాగ శివకోటేశ్వరి సౌజన్యంతో, సింగరకొండలో శ్రీరామ వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు బాచిన శివ ధర పూర్ణ చంద్రరావు, కార్యదర్శి అళహరి హరి ప్రసాద్,ట్రెజరర్ తమ్మన శ్రీనివాసరావు, చప్పిడి వీరయ్య, అద్దంకి లేవి ప్రసాద్, పువ్వాడ రామకోటేశ్వరావు, అంజాద్ భాషా, లక్ష్మీ రెడ్డి, శేషగిరి నాయుడు,ఆశ్రమ నిర్వాహకులు పూర్ణయ్య, కోటయ్య, దాతల కుటుంబ సభ్యులు పాల్గొని జాహ్నవి, జస్వంత్‌లకు శుభాకాంక్షలు తెలిపారు.

## సామాజిక చైతన్యమే శ్రీ శ్రీ

**అద్దంకి , ఎఫ్రియల్ 30,ప్రభాతవార్త**



శ్రీశ్రీ జయంతి సందర్భంగా నందమూరి కళాపరిషత్ అద్దంకి కార్యాలయంలో శ్రీ శ్రీ చిత్ర పటానికి పూలమాలతో మహాకవి శ్రీశ్రీ జోహార్ ఘనమైన నివాళులు అర్పించారు. కళాపరిషత్తు అధ్యక్షులు మన్నం త్రిమూర్తులు అధ్యక్షత వహించిన, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అభ్యుదయవాది, సినీ విమర్శకులు అన్నమనేని వెంకట్రావు మాట్లాడుతూ నాటి సమాజంలోని రుగ్మతలను ఎండగట్టేందుకు 20వ శతాబ్దంలో అభ్యుదయ,విప్లవ సాహిత్యానికి ఊపిరి పోసిన మహాకవి శ్రీశ్రీ చిరంజీవులని, శ్రీశ్రీ సాహిత్యాన్ని భావితరాలకు మనం అందించాలని వెంకట్రావు అన్నారు. రిటైర్ తెలుగు ఉపాధ్యాయులు, పద్య కవి చెన్నుపాటి రామాంజనేయులు మాట్లాడుతూ శ్రీ శ్రీ కు నివాళులు అర్పించడం అంటే వెలకట్టలేని వారి సాహిత్యాన్ని గుర్తు చేసుకోవడమే అని, వారుసినీ రంగానికి ఎంతో అభ్యుదయ సాహిత్యాన్ని అందించినప్పటికీ కటిక పేదరికంలోనేవిలువైన సాహిత్యంతో మరణించాడని, వారి రచనలైన మరో ప్రపంచం, మహాప్రస్థానం, ఖడ్గ సృష్టి, అనంతం మొదలగు విప్లవాత్మక రచనలతో సాహిత్యంలో పెను మార్పులు తెచ్చిన మహాకవి శ్రీశ్రీ ప్రజల హృదయాల్లో ఎప్పటికీ నిలిచే ఉంటారని రామాంజనేయులు అన్నారు. ఈ కార్యక్రమంలో విద్వాన్ జ్యోతి చంద్రమౌళి, ప్రజారోగ్య వేదిక అధ్యక్షులు హోమియోపతి వైద్యులు డాక్టర్ కావూరి రఘు చంద్, బాలు, కరిముల్లా, శ్రీకాంత్, సుబ్బయ్య,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## జంగమహేశ్వరపురంలో విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమాలలో చింతలపూడి







**అద్దంకి , ఎఫ్రియల్ 30,ప్రభాతవార్త**

జంగమహేశ్వరపురంలో పల్నాడు యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వార్షికోత్సవాల్లో అద్దంకి నియోజకవర్గవైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ దంపతులు పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణంలో 36 అడుగుల శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి,శ్రీ గరుడ స్వామి(గరుత్మంతుడు) వార్ల విగ్రహాల నిర్మాణానికి తమ వంతు ఆధ్యాత్మిక సేవగా డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ సోదరులు 25 లక్షల రూపాయల విరాళాన్ని అందచేశారు.

## నేడు చింతలపూడి పర్యటన

**అద్దంకి , ఎఫ్రియల్ 30, ప్రభాతవార్త**



అద్దంకి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఉదయం 9.30 గంటలకు కొరిశపాడు మండలం, బొడ్డువానిపాలెం గ్రామంలో శివాలయం వార్షికోత్సవ కార్యక్రమం, 10 గంటలకు, మేదరమెట్ల గ్రామంలోని చిత్రాలయం పక్కన రాజ్యసభ సభ్యులు,టీటీడీ మాజీ ఛైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి,జన్మదినం సందర్భంగా ఎయిమ్స్ హాస్పిటల్ ఒంగోలు వారి ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత మెగా వైద్య శిబిరం ప్రారంభోత్సవం, అద్దంకి మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్, వైఎస్ఆర్సీపీ సీనియర్ నాయకులు వై.వి.భద్రా రెడ్డితో పాల్గొంటారు.11 గంటలకు, ప్రాసంగులపాడు గ్రామంలో ఇటీవల వివాహం చేసుకున్న పొదిలి వారి నూతన దంపతులను ఆశీర్వదిస్తారని ఆయా కార్యక్రమాలలో పాల్గొంటారని పార్టీ కార్యాలయం ప్రతినిధి ఒక ప్రకటనలో తెలిపారు.

## నేడు అద్దంకి పట్టణంలో విద్యుత్‌కు అంతరాయం

**అద్దంకి, ఎఫ్రియల్ 30,ప్రభాతవార్త**

అద్దంకి పట్టణంలో శుక్రవారం విద్యుత్ పలు కొత్త లైన్లు ఏర్పాటు కారణంగా ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు, విద్యుత్ వినియోగదారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకుని సంస్థకు సహకరించాలని విద్యుత్ అధికారులు తెలిపారు. నరసరావుపేట రోడ్ లోని విద్యుత్ కార్యాలయం నుండి బస్టాండ్ వరకు, కొత్తదామా వారి పాలెం, రేణంగి వరం రోడ్డు, కాకాని పాలెం మండపం వరకు ,పోతురాజు గండి వద్ద రోడ్డుకి ఇరు వైపులా ,భవాని సెంటర్, పాత విజయలక్ష్మిహాలు, బస్టాండ్ ,స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రోడ్డు, రామశాస్త్రి వారి వీధి ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపియబడుతుందని డిఇఇ దామోదర్ తెలిపారు.

## దుండి రాకేశ్‌పై జరిగిన దాడి అత్యంత అమానుషం

**చీరాల, ఏప్రిల్ 30, ప్రభాతవార్త**



రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ దుండి రాకేశ్‌పై జరిగిన దాడి అత్యంత అమానుషమని చీరాల తెలుగు యువత అధ్యక్షుడు దోగుపర్తి బాలకృష్ణ మండిపడ్డారు. గురువారం ఆయన చీరాలలో విలేకర్లతో మాట్లాడారు. రాజకీయాల్లో విభేదాలు ఉండడం సహజమని, అయితే వాటిని హింస ద్వారా వ్యక్తపరచడం ప్రజాస్వామ్య స్ఫూర్తికే విరుద్దమని ఆయన స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే అంతిమ నిర్ణేతలని ఎలాంటి అసంతృప్తి ఉన్నా ఓటు ద్వారానే సమాధానం చెప్పాలి తప్ప, భౌతిక దాడులకు దిగడం సరైన పద్దతి కాదని హితవు పలికారు. దాడులు, బెదిరింపులు వంటి హింసాత్మక చర్యలు రాజకీయ సంస్కృతికి మచ్చ తెస్తాయని ఇటువంటి ఘటనలు సమాజంలో అశాంతికి దారితీస్తాయని ఆయన హెచ్చరించారు. భవిష్యత్తులో ఇలాంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని దోగుపర్తి బాలకృష్ణ డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. దుండి రాకేశ్‌పై జరిగిన దాడి ప్రజాస్వామ్యానికి విరుద్దమన్నారు.

## ఓటర్ల నమోదుపై పొలిటికల్ పార్టీలతో సమావేశం

**చీరాల, ఏప్రిల్ 30, ప్రభాతవార్త**



ఆర్డీవో ఆఫీస్‌లో పొలిటికల్ పార్టీ మీటింగ్ గురువారం జరిగింది. ఈ సమావేశంలో ఇప్పటి వరకు నియోజక వర్గంలో నమోదైన ఓటర్లు, రాబోయే సంస్థ ఎన్నికల్లో ఇప్పటికే వరకే ఉన్న 218 బూత్‌లు కాను ఇంకా బూత్‌లు పెరిగే విషయం గురించి చర్చించారు. అలాగే కొన్ని పార్టీలు బీఎల్ఏల లిస్టు ఇచ్చారని కొంత మంది ఇంకా ఇవ్వలేదని ఆ విషయంలో బీఎల్ఏల లిస్టు ఇచ్చిన తరువాత అందరికి కలిపి ఒక సమావేశం ఏర్పాటు చేస్తానని తెలియజేశారు. ఈసమావేశంలో జనసేన పార్టీ నుండి ఉమ్మడి ప్రకాశం జిల్లా కార్యదర్శి గూడూరు శివరాం ప్రసాద్, బీజేపీ పార్టీ నుండి సోషల్ మీడియా ఇన్‌ఛార్జి తాడివలస దేవరాజు, బీఎస్పీ పార్టీ నుండి భగత్ సింగ్, తెలుగుదేశం పార్టీ నుండి వెంకటేశ్వర్లు,కాంగ్రెస్ పార్టీ నుండి ఆ పార్టీ ప్రతినిధులు, ఎంపీడీవో, ఎంఆర్ఓ, ఆర్డీవో, స్టాఫ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఇరాన్ యుద్ధంతో పాక్ కుదేలు

- పెనుభారం మోపిందని కేబినెట్‌లో ప్రధాని షరీఫ్ ఆందోళన
- 800 మిలియన్ డాలర్లకు పెరిగిన చమురు దిగుమతి బిల్లు

**ఇస్లామాబాద్, ఏప్రిల్ 30:** అమెరికా ఇరాన్ మధ్య జరుగుతున్న యుద్ధం గత రెండేళ్లలో తాము సాధించిన ఆర్థిక పురోగతిపై తీవ్ర ప్రభావం చూపిందని పాకిస్తాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ఆందోళన వ్యక్తం చేశారు. యుద్ధం కారణంగా దేశ చమురు దిగుమతి బిల్లు 300 మిలియన్ డాలర్ల నుంచి 800 మిలియన్ డాలర్లకు పెరిగిపోయిందని, ఇది ఆర్థిక వ్యవస్థపై పెనుభారం మోపుతోందని కేబినెట్ సమావేశంలో తెలిపారు. పశ్చిమాసియా లో శాంతిని పునరుద్ధరించి, ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలను తగ్గించడానికి తమ ప్రభుత్వం చిత్త శుద్ధితో ప్రయత్నిస్తోందని ఆయన స్పష్టం చేశారు. ప్రాంతీయ స్థిరత్వం కోసం పాకిస్థాన్ చేస్తున్న ప్రయత్నాలను కేబినెట్‌కు వివరిస్తూ ఏప్రిల్ 11న ఇస్లామాబాద్ వేదికగా అమెరికా,ఇరాన్ ప్రతినిధుల మధ్య ఏకంగా 21 గంటల పాటు మారథాన్ చర్చలు జరిగాయని, ఇది దౌత్యపరంగా ఒక ముఖ్యమైన ముందడుగు అని షెహబాజ్ పేర్కొన్నారు. ఫీల్డ్ మార్షల్ అసిమ్ మునీర్, ఉప ప్రధాని ఇషాక్ దార్ వంటి సీనియర్ అధికారుల సమన్వయంతో ఈ చర్చలు విజయవంతమయ్యాయని, దాని ఫలితం గానే ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణ కొన సాగుతోందని వివరించారు. ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరఘ్చి తన బృందంతో పాకిస్థాన్‌లో పర్యటించి, పలు దఫాలు చర్చలు జరిపారని ప్రధాని వెల్లడించారు. తనతో రెండు గంటల పాటు సమావేశమయ్యారని, తమ నాయకత్వంతో సంప్రదించిన తర్వాత సానుకూల నిర్ణయం తీసుకుంటామని అరఘ్చి హామీ ఇచ్చారని చెప్పారు. అరఘ్చి రష్యా పర్యటనకు ముందు ఫోన్‌లో మాట్లాడానని, ఒమన్‌లో జరిగిన సమావేశాలు సానుకూల దృక్పథంతో జరిగాయని ఆయన చెప్పినట్లు షెహబాజ్ తెలిపారు. త్వరలోనే ఈ వివాదం ముగుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. త్వరలో రెండో విడత చర్చలకు పాకిస్థాన్ ఆతిథ్యం ఇవ్వడానికి ప్రణాళికలు రచిస్తోంది. శాంతి పరిష్కారం కోసం ఇరాన్‌తో చర్చలకు సిద్ధంగా ఉన్నామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇటీవల పునరుద్ఘాటించారు. ఫిబ్రవరి 28న అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా జరిపిన దాడిలో ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ, పలువురు ఉన్నత కమాండర్లు మరణించడంతో ఈ యుద్ధం ప్రారంభమైంది. ఇరాన్ ప్రతీకార చర్యలతో ఈ ఘర్షణ గల్ఫ్ ప్రాంతమంతటా విస్తరించిన విషయం తెలిసిందే.



పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్

### ఇరాన్ యుద్ధంకోసం రూ.2.1 లక్షలకోట్లు ఖర్చు

**వాషింగ్టన్, ఏప్రిల్ 30:** ఇరాన్‌తో యుద్ధం అమెరికా ఆర్థిక వ్యవస్థపై పెనుభారాన్ని మోపింది. ఈ యుద్ధం కారణంగా ఇప్పటివరకు 25 బిలియన్ డాలర్లు భారత కరెన్సీలో దాదాపు రూ.2.1 లక్షల కోట్లు ఖర్చయినట్లు పెంటగాన్ బడ్జెట్ చీఫ్ అధికారికంగా ప్రకటించారు. యుద్ధం ప్రారంభమైన తర్వాత అమెరికా ప్రభుత్వం విడుదల చేసిన అత్యంత సమగ్రమైన అంచనా ఇదే కావడం గమనార్హం. ఇరాన్‌పై జరిపిన దాడుల వల్ల అమెరికా వద్ద ఉన్న అత్యాధునిక క్షిపణులు, బాంబుల నిల్వలు గణనీయంగా తగ్గిపోయాయని తెలిపారు. యుద్ధం ప్రారంభమైన మొదటి రెండు రోజుల్లోనే సుమారు 5.6 బిలియన్ డాలర్ల విలువైన ఆయుధాలను వినియోగించినట్లు తేలింది. ఈ నేపథ్యంలో రక్షణ బడ్జెట్‌పై జరిగిన కీలక సమావేశంలో అమెరికా రక్షణ శాఖ మంత్రి పీట్ హెగ్సెత్ పాల్గొన్నారు. రక్షణ బడ్జెట్‌ను 40 శాతం పెంచడం ద్వారా గతంలో జరిగిన తక్కువ పెట్టుబడుల లోటును పూడ్చుకోవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. ఇదే సమయంలో, యుద్ధంపై ప్రతిపక్ష డెమొక్రాట్లు, కొందరు రిపబ్లికన్ల వ్యాఖ్యలు "ఓటమిని కోరేవిగా" ఉన్నాయని ఆయన విమర్శించారు. చైనాతో ఆధిపత్యం కోసం కాకుండా, ఒక సమతుల్య సంబంధాన్ని కొనసాగించడానికే అమెరికా ప్రయత్నిస్తుందని హెగ్సెత్ స్పష్టం చేశారు. ఇరాన్‌తో యుద్ధంలో సహకరించని మిత్రదేశాలు, ముఖ్యంగా నాటో సభ్య దేశాలు, తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఇజ్రాయెల్, దక్షిణ కొరియా, పోలెండ్ వంటి దేశాలను ఆదర్శవంతమైన మిత్రదేశాలుగా ఆయన కొనియాడారు. గతంలో ఇరాన్ కూడా యుద్ధం వల్ల తమకు రూ. 25 లక్షల కోట్లకు పైగా నష్టం వాటిల్లిందని, దానికి అమెరికా పరిహారం చెల్లించాలని డిమాండ్ చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఇరుదేశాల మధ్య కాల్పుల విరమణ కొనసాగుతోంది.

# ఆపరేషన్ సిందూర్ నిలిపివేత మా సొంత నిర్ణయమే!

### రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 30:** ఆపరేషన్ సిందూర్ నిలిపివేతపై కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌ను భారత్ తన సొంత నిర్ణయం మేరకే నిలిపివేసిందని ఆయన అన్నారు. కానీ అవసరమైతే సుదీర్ఘ యుద్ధానికి తాము సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఏఎన్ఐ నిర్వహించిన నేషనల్ సెక్యూరిటీ సమ్మిట్ 2.0లో ఆయన మాట్లాడారు. ఆపరేషన్ సిందూర్ నిలిపివేత వ్యూహాత్మక నిర్ణయమేనని అన్నారు. కానీ సామర్థం లేక నిలిపివేయలేదని స్పష్టం చేశారు. ఈ ఆపరేషన్ మన సాయుధ దళాల సమైక్యతకు ఒక ఉదాహరణ అన్నారు. మన త్రివిధ దళాలు సమన్వయంతో ముందుకు వెళ్లాయని ప్రశంసించారు. సొంత నిబంధనలు, నిర్ణయం ప్రకారమే సరైన సమయంలో దానిని ముగించామని తెలిపారు. ఇది మనం స్వచ్ఛందంగా తీసుకున్న నిర్ణయమని పునరుద్ఘాటించారు. పాకిస్థాన్ అంతర్జాతీయ ఉగ్రవాదానికి కేంద్ర బిందువు అని రాజ్‌నాథ్ తీవ్ర విమర్శలు గుప్పించారు. ఉగ్రవాదం కేవలం దేశ వ్యతిరేక చర్య మాత్రమే కాదని, దానికి బహుముఖ కోణాలు ఉన్నాయని అన్నారు. దానిని కూకటివేళ్లతో పెకలించాలని ఆయన పిలుపునిచ్చారు. పాకిస్థాన్ అనునిత్యం ఉగ్రవాదానికి మద్దతుగా నిలుస్తోందని ఆరోపించారు. భారత్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీకి కేంద్రమైతే పాకిస్థాన్‌మాత్రం తీవ్రవాదానికి కేంద్రబిందువు అని రాజ్‌నాథ్ సింగ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.



రాజ్‌నాథ్‌నాథ్‌సింగ్

# మూడో కాన్పుకు ప్రసూతి సెలవు ఇవ్వాల్సిందే

- తమిళనాడు ప్రభుత్వానికి మద్రాసు హైకోర్టు ఆదేశం
- మెటర్నిటీ లీవ్స్ విషయంలో వివక్ష చూపకూడదని వ్యాఖ్య



**చెన్నై, ఏప్రిల్ 30:** ఉద్యోగులకు ప్రసూతి ప్రయోజనాలను, ముఖ్యంగా మూడో కాన్పుకు ఇచ్చే సెలవును మంజూరు చేయడంలో ప్రభుత్వం ఎలాంటి వివక్ష చూపకూడదని మద్రాస్ హైకోర్టు స్పష్టం చేసింది. షాయీ నిషా దాఖలు చేసిన పిటిషన్‌ను అనుమతిస్తూ, జస్టిస్‌లు ఆర్. సురేష్ కుమార్, ఎన్. సెంథిల్ కుమార్‌లతో కూడిన డివిజన్ బెంచ్ ఈ మేరకు తీర్పు ఇచ్చింది. ఫిబ్రవరి 2, 2026 నుండి ఫిబ్రవరి 1, 2027 వరకు ప్రసూతి సెలవు కోరుతూ పిటిషనర్ దాఖలు చేసిన విజ్ఞప్తిని తిరస్కరిస్తూ విల్లుపురం ప్రధాన జిల్లా జడ్జి మార్చి 27, 2026న జారీ చేసిన ఉత్తర్వులను, ఏప్రిల్ 27, 2026న తిరిగి విధుల్లో చేరమని ఆమెను కోరిన విల్లుపురం మోటార్ యాక్సిడెంట్స్ క్లెయిమ్స్ ట్రిబ్యునల్ ఉత్తర్వులను ధర్మాసనం రద్దు చేసింది. మార్చి 13, 2026 నాటి ప్రభుత్వ ఉత్తర్వు (జీవో)ను పరిగణనలోకి తీసుకోకుండా, నిషా సమర్పించిన దరఖాస్తును పరిశీలించి, మొదటి, రెండవ గర్భం దాల్చిన మహిళలకు ఇచ్చే ప్రసూతి సెలవుతో సమానంగా ఒక వారంలోగా ప్రసూతి సెలవును మంజూరు చేయాలని ధర్మాసనం జిల్లా జడ్జిని ఆదేశించింది.

# వారి కోసం ఆ చట్టాలను మార్చండి

- కేంద్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టు ఆదేశం.. బాలిక అబార్షన్ కేసులో ధర్మాసనం కీలక వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 30:** మైనర్ బాలికలపై జరిగిన అత్యాచారాల కారణంగా ఏర్పడిన గర్భాలను చట్టబద్ధంగా తొలగించుకోవడానికి ఉన్న కాల పరిమితిని తొలగించేందుకు, వైద్యపరమైన గర్భ విచ్ఛేద చట్టాన్ని (మెడికల్ టెర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ యాక్ట్) సవరించాలని సుప్రీంకోర్టు కేంద్ర ప్రభుత్వానికి సూచించింది. ప్రస్తుతం 30 వారాల గర్భంతో ఉన్న 15 ఏళ్ల బాలిక గర్భాన్ని తొలగించాలన్న ఇద్దరు న్యాయమూర్తుల ధర్మాసనం ఆదేశానికి వ్యతిరేకంగా, న్యూఢిల్లీలోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(ఎయిమ్స్) దాఖలుచేసిన క్యూరేటివ్ పిటిషన్‌ను భారత ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్, జస్టిస్ జయమాల్య బాగ్చీలతో కూడిన ధర్మాసనం గురువారం విచారించింది. గర్భం 24 వారాల గరిష్ట పరిమితిని దాటిందని అదనపు సొలిసిటర్ జనరల్ ఐశ్వర్య భాటి ధర్మాసనం దృష్టికి తీసుకొచ్చారు. ఈదశలో, మైనర్లపై అత్యాచారాల కేసులలో గరిష్ట పరిమితిని తొలగించేందుకు చట్టాన్ని సవరించాలని ప్రధాన న్యాయమూర్తి వ్యాఖ్యానించారు. "మైనర్ బాలికపై అత్యాచారం కారణంగా అవాంఛిత గర్భం దాల్చిన సందర్భాలలో,కాలపరిమితి వర్తించకుండా ఉండేలా దయచేసి మీ చట్టాన్ని సవరించండి," అని సిజెఐ అన్నారు. మైనర్ బాధితురాలు గర్భం దాల్చిన విషయాన్ని గ్రహించి, చట్టబద్ధమైన పరిష్కారాల గురించి తెలుసుకునేలోపే, కాలపరిమితి ముగిసిపోతుందని ధర్మాసనం పేర్కొంది. చాలా మంది బాధితులు ఈ విషయాన్ని బయట పెట్టడానికి వెనుకాడతారని కూడా ధర్మాసనం ఎత్తి చూపింది. అటువంటి పరిస్థితిలో, పరిష్కారాలను నిలిపివేయలేమని తెలిపింది. బాలికలపై అత్యాచారాల కేసులలో విచారణలు వీలైనంత త్వరగా జరిగేలా చట్టాన్ని సవరించాలని సిజెఐ అన్నారు. నేటి విచారణ సందర్భంగా, రాజ్యాంగంలోని ఆర్టికల్ 142 కింద తన అధికారాలను ఉపయోగించి గర్భస్రావానికి అనుమతి ఇచ్చినప్పుడు, చట్టబద్ధమైన పరిమితులు వైద్యులకు మాత్రమే వర్తిస్తాయని, అవి కోర్టుకు వర్తించవని ధర్మాసనం ఏఎస్‌జీకి తెలిపింది. ఎయిమ్స్ అభ్యర్థనను స్వీకరించడానికి కోర్టు నిరాకరించింది. ఆసుపత్రి తన నిర్ణయాన్ని మైనర్‌పై రుద్దలేదని పేర్కొంది. గర్భాన్ని కొనసాగించాలా లేదా తొలగించుకోవాలా అనేది నిర్ణయించుకోవాల్సింది ఆ బాలికేనని ధర్మాసనం వ్యాఖ్యానించింది.



## ఇరాన్ అమ్ములపొదిలోకి కొత్త అస్త్రం!

**టెహ్రాన్, ఏప్రిల్ 30:** పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్నాయి. శాంతి చర్చలు విఫలమవుతున్న తరుణంలో అమెరికాకు ఇరాన్ నౌకాదళ కమాండర్, రియర్ అడ్మిరల్ షహ్రామ్ ఇరానీ సరి కొత్త హెచ్చరిక జారీ చేశారు. శత్రువు వెన్నులో వణుకుపుట్టించే ఒక ఆయుధాన్ని టెహ్రాన్ త్వరలో మోహరిస్తుందని, వారికి గుండెపోటు రాదని ఆశిస్తున్నానని ఆయన తెలిపారు. ఆయన ఆ ఆయుధం వివరాలను వెల్లడించనప్పటికీ, అది యుద్ధభూమిలో పరిస్థితిని ఏకపక్షంగా మార్చివేస్తుందని పేర్కొన్నారు. యుద్ధం మొదలైనప్పటి నుంచి ఇరాన్ అనేక ప్రతీకార చర్యలు చేపట్టిందని, వాటిలో అమెరికా విమానవాహక నౌక అబ్రహం లింకన్‌ను లక్ష్యంగా చేసుకుని జరిపిన పలు క్షిపణి దాడులు కూడా ఉన్నాయని హ్రామ్ ఇరానీ తెలిపారు. ఈ దాడులు అమెరికా వైమానిక కార్యకలాపాలకు తాత్కాలికంగా అంతరాయం కలిగించాయని వివరించారు. పశ్చిమాసియా అంతటా అమెరికా, ఇజ్రాయెల్ లక్ష్యాలపై ఇరాన్ బలగాలు 100కు పైగా విడత దాడులు చేసినట్లు గుర్తు చేశారు. మా కొత్త ఆయుధం అమెరికా గుండెల్లో రైళ్లు పరిగెత్తించడం ఖాయమన్నారు.

### పర్షియన్‌గల్ఫ్‌లో 2379

## అమెరికా సైనికుల డేటా లీక్..

హండాలా సైబర్‌గ్రూప్ వాట్సాప్‌లలో సందేశాలు

**టెహ్రాన్, ఏప్రిల్ 30:** ఇరాన్‌తో సంబంధాలున్న ఓ హ్యాకర్ల బృందం అమెరికాకు గట్టి షాక్ ఇచ్చింది. పర్షియన్ గల్ఫ్‌లో మోహరించిన 2,379 మంది అమెరికా మెరైన్స్ వ్యక్తిగత వివరాలను లీక్ చేసినట్లు హండాలా అనే సైబర్ గ్రూప్ ప్రకటించింది. తమ టెలిగ్రామ్ ఛానెల్‌లో సైనికుల పేర్లు, ఇతర వివరాలను విడుదల చేసినట్లు తెలిపింది. తమ నిఘా సామర్థ్యాలను చాటుకునేందుకే ఈ లీక్‌కు పాల్పడినట్లు హ్యాకర్లు పేర్కొన్నారని అమెరికా పత్రిక ఒకటి వెల్లడించింది. అంతటితో ఆగకుండా ఆ సైనికుల వాట్సాప్‌కు మేం మిమ్మల్ని గమనిస్తున్నాం, మిమ్మల్ని లక్ష్యంగా చేసుకోవచ్చు అంటూ బెదిరింపు సందేశాలు పంపినట్లు ఇరాక్‌కు చెందిన షఫాక్ న్యూస్ రిపోర్ట్ చేసింది. సైనికుల కుటుంబ సభ్యుల వివరాలు, ఇంటి చిరునామాలు, వారి దినచర్యలు, కదలికల సమాచారం తమ వద్ద ఉందని హ్యాకర్ల బృందం హెచ్చరించింది. ఈ ఘటనపై అమెరికా రక్షణ శాఖ పెంటగాన్ తీవ్రంగా స్పందించింది. సైనికుల వివరాలు బహిర్గతం కావడం భద్రతకు పెను ముప్పు అని భావిస్తూ ఈ సైబర్ దాడిపై ఉన్నత స్థాయి దర్యాప్తు ప్రారంభించింది. డేటా ఎలా చోరీకి గురైందనే దానిపై అధికారులు దృష్టి సారించారు. ఇదే హండాలా గ్రూప్ గత నెలలో ఎఫ్‌బీఐ డైరెక్టర్ కాష్ పటేల్ వ్యక్తిగత ఈ మెయిల్‌ను హ్యాక్ చేసినట్లు ప్రకటించుకోవడం గమనార్హం. ప్రస్తుతం అమెరికా,ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్న తరుణంలో ఈ సైబర్ దాడి జరగడం ప్రాధాన్యంను సంతరించుకుంది. ఈ ఘటనతో అంతర్జాతీయ ఘర్షణల్లో సైబర్ దాడులు మరింతకీలకంగా పనిచేస్తున్నట్లు స్పష్టమవుతోంది.

### భారత్‌కు క్షమాపణలు చెప్పిన నేపాల్ ఎయిర్‌లైన్స్

**ఖాట్మండు, ఏప్రిల్ 30:** నేపాల్ ఎయిర్‌లైన్స్ సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన వివాదాస్పద మ్యాప్ విషయంలో వెనక్కితగ్గి, భారత్‌కు బహిరంగ క్షమాపణలు చెప్పింది. జమ్మూకశ్మీర్‌ను పాకిస్థాన్‌లో భాగంగా చూపడం వంటి సున్నితమైన అంశంపై తలెత్తిన వివాదాన్ని ఆ సంస్థ సకాలంలో గుర్తించి సరిదిద్దుకుంది. సోషల్ మీడియాలో షేర్‌చేసిన నెట్‌వర్క్ మ్యాప్‌లో అంతర్జాతీయ సరిహద్దులకు సంబంధించి భౌగోళిక వ్యత్యాసాలు ఉన్నాయని నేపాల్ ఎయిర్‌లైన్స్ స్పష్టం చేసింది. ఆ మ్యాప్ తమ దేశ అధికారిక వైఖరికాదని, కేవలం అది ఒక సాంకేతిక పొరపాటు మాత్రమేనని పేర్కొంటూ హృదయపూర్వక క్షమాపణలు కోరింది. భారత్‌తో ఉన్న బలమైన సంబంధాలను గౌరవిస్తామని, ఎవరి మనస్తాపానికైనా చింతిస్తున్నామని తెలిపింది. వివాదం రేగిన వెంటనే ఆ పోస్ట్‌ను తొలగించడమే కాకుండా, భవిష్యత్తులో ఇలాంటి లోపాలు తలెత్తకుండా అంతర్గత సమీక్ష నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ ప్రకటించింది. మన దేశ సార్వభౌమత్వానికి సంబంధించిన జమ్మూకశ్మీర్ విషయంలో జరిగిన ఈ తప్పిదంపై సోషల్ మీడియాలో తీవ్ర విమర్శలు రావడంతో నేపాల్ ఎయిర్‌లైన్స్ వేగంగా స్పందించింది. ఇరు దేశాల మధ్య ఉన్న సత్సంబంధాల దృష్ట్యా ఇలాంటి పొరపాట్లు దౌత్యపరమైన ఇబ్బందులకు దారితీయకుండా ఉండటానికి వెంటనే క్షమాపణ చెప్పింది.

# మధ్యప్రదేశ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

### 15 మంది దుర్మరణం... 30 మందికి తీవ్ర గాయాలు



సంఘటనా స్థలంలో రోదిస్తున్న బాధితుల కుటుంబసభ్యులు,

**థార్, ఏప్రిల్ 30:** మధ్యప్రదేశ్‌లోని థార్‌జిల్లాలో గత రాత్రి కూలీలతో వెళ్తున్న పికప్ వ్యాన్ అదుపుతప్పి బోల్తాపడటంతో 15 మంది దుర్మరణం చెందారు. వీరిలో మహిళలు, చిన్నారులు ఉన్నారు. మరో 30మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. ఇండోర్ అహ్మదాబాద్ జాతీయ రహదారిపై ఈ విషాద ఘటన జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం, పనులు ముగించుకుని సుమారు 40 మందికి పైగా కూలీలు ఒక పికప్ వ్యాన్‌లో తమ గ్రామాలకు తిరుగు ప్రయాణమయ్యారు. సామర్థ్యానికి మించి ప్రయాణికులతో, అతివేగంతో వెళ్తున్న వాహనం చిక్లియా ఫాటా సమీపంలో నియంత్రణ కోల్పోయింది. దీంతో వాహనం పలు మార్లు పల్టీలు కొట్టి, డివైడర్‌ను దాటి ఎదురుగా వస్తున్న ఎస్‌యూవీని ఢీకొట్టింది. ప్రమాద తీవ్రతకు వ్యాన్‌లో ఉన్నవారు దాని కింద నలిగిపోయి ప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, స్థానికులు సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను థార్‌లోని జిల్లా భోజ్ ఆసుపత్రికి తరలించారు. వీరిలో పలువురి పరిస్థితి విషమంగా ఉండటంతో వారిని మెరుగైన చికిత్స కోసం ఇండోర్‌లోని ఆసుపత్రులకు తరలించారు.

ఈ దుర్ఘటనపై ప్రధాని నరేంద్ర మోడీ, మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రధాని సహాయ నిధి నుంచి రూ. 2 లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం తరఫున రూ. 4 లక్షల చొప్పున పరిహారం ప్రకటించారు. గాయపడిన వారికి ఆర్థిక సహాయం అందిస్తామని తెలిపారు. ఈ ఘటనపై తిర్లా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఎన్‌సిఎల్‌టి అధ్యక్షుడిగా జస్టిస్ అనుపిందర్ సింగ్ గ్రేవాల్



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 30:** నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ (ఎన్‌సిఎల్‌టి) అధ్యక్షుడిగా పంజాబ్ - హర్యానా హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ (పదవీ విరమణపొందిన) అనుపిందర్ సింగ్ గ్రేవాల్‌ను నియమించడానికి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. సిబ్బంది, శిక్షణ శాఖ(డిఒపిటి) జారీ చేసిన అధికారిక ప్రకటన ప్రకారం, "పంజాబ్ - హర్యానా హైకోర్టు మాజీ న్యాయమూర్తి అయిన జస్టిస్ అనుపిందర్‌సింగ్ గ్రేవాల్‌ను నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ (ఎన్‌సిఎల్‌టి) అధ్యక్ష పదవికి నియమించాలన్న కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రతిపాదనకు కేంద్ర మంత్రివర్గ నియామకాల కమిటీ ఆమోదం తెలిపింది. ఈ నియామకం రూ.80,000 (స్థిర వేతనం) (సవరణకు ముందు) వేతన శ్రేణిలో, పదవీ బాధ్యతలు స్వీకరించిన తేదీ నుండి ఐదేళ్ల పాటు లేదా ఆయనకు 67 ఏళ్లు నిండే వరకు ఈ రెండింటిలో ఏది ముందుగా సంభవిస్తే అప్పటి వరకు అమలులో ఉంటుంది," అని ఆ ప్రకటన పేర్కొంది. ఎన్‌సిఎల్‌టి అధ్యక్షుడిగా నవంబర్ 1, 2021 నుండి సేవలందించి, ఈ ఏడాది ప్రారంభంలో పదవీ విరమణ చేసిన జస్టిస్ రామలింగం సుధాకర్ స్థానంలో జస్టిస్ గ్రేవాల్ బాధ్యతలు స్వీకరిస్తారు. పంజాబ్‌లోని లూథియానా జిల్లాకు చెందిన ఒక రైతు కుటుంబంలో మార్చి 10, 1964న జన్మించిన జస్టిస్ గ్రేవాల్, ఢిల్లీలోని సెయింట్ స్టీఫెన్స్ కళాశాలలో తన విద్యాభ్యాసాన్ని కొనసాగించారు. అక్కడ ఆయన 1985లో చరిత్రలో బిఎ (ఆనర్స్), 1987లో చరిత్రలో ఎంఎ పూర్తి చేశారు. ఆ తర్వాత ఆయన ఎల్‌ఎల్‌బి పట్టా పొందారు. 1992లో ఢిల్లీ విశ్వవిద్యాలయం నుండి పట్టా పొందారు. ఆయన 1992లో పంజాబ్ - హర్యానా హైకోర్టులో న్యాయవాద వృత్తిని ప్రారంభించి, పంజాబ్ ప్రభుత్వంలో అసిస్టెంట్ అడ్వకేట్ జనరల్, డిప్యూటీ అడ్వకేట్ జనరల్, సీనియర్ డిప్యూటీ అడ్వకేట్ జనరల్, అదనపు అడ్వకేట్ జనరల్ వంటి అనేక ముఖ్యమైన న్యాయ పదవులలో పనిచేశారు. జస్టిస్ గ్రేవాల్ నవంబర్ 2009లో పంజాబ్ - హర్యానా హైకోర్టులో కేంద్ర ప్రభుత్వ కేసులను వాదించడానికి సీనియర్ ప్యానల్ కౌన్సెల్‌గా నియమితులయ్యారు. బెంచ్‌కు పదోన్నతి పొందే వరకు ఆ పాత్రలో కొనసాగారు. ఆయన సెప్టెంబర్ 25, 2014న పంజాబ్ మరియు హర్యానా హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. తరువాత, డిసెంబర్ 2014లో రాజస్థాన్ హైకోర్టుకు బదిలీ అయ్యి, మే 2016లో అక్కడ శాశ్వత న్యాయమూర్తిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆ తర్వాత, ఆయన తిరిగి పంజాబ్-హర్యానా హైకోర్టుకు బదిలీ అయ్యారు, అక్కడ అక్టోబర్ 2016లో బాధ్యతలు స్వీకరించారు.



### హెచ్1బి లాటరీతో ఉద్యోగం కోల్పోయిన ఎన్నారై టెక్కీ!

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 30:** అమెరికాలో ఏటా 2 లక్షల డాలర్ల (సుమారు రూ.1.6 కోట్లు) భారీ వేతనం అందుకుంటున్న ఓ ఎన్నారై టెక్కీ హెచ్1బీ వీసా లాటరీలో ఎంపిక కాకపోవడంతో ఉద్యోగం కోల్పోయి భారత్‌కు తిరిగి రావాల్సి వచ్చింది. ప్రస్తుతం రూ.40 లక్షల అప్పుతో ఇక్కడి కఠినమైన ఉద్యోగ మార్కెట్‌లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నానని సోషల్ మీడియాలో తన ఆవేదనను పంచుకున్నారు. హెచ్1బీలో ఎంపిక కాకపోవడంతో భారత్‌కు బలవంతంగా తిరిగి వచ్చాడు. తన వీసా గడువు ముగిసిపోవడం, పనిచేస్తున్న యూఎస్ కంపెనీకి భారత్‌లో కార్యాలయం లేకపోవడంతో బదిలీకి అవకాశం లేక తప్పనిసరి పరిస్థితుల్లో వెనక్కి రాక తప్పలేదని తెలిపారు. ఉన్నట్టుండి భారీ ఆదాయం సున్నాకి పడిపోవడం, స్వదేశానికి తిరిగి రావడం తనను తీవ్ర షాక్‌కు గురి చేసిందని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం ఇక్కడి జాబ్ మార్కెట్ అతిపెద్ద అడ్డంకిగా మారింది. పోటీ చాలా తీవ్రంగా ఉంది. కానీ, నన్ను ఆశ్చర్యపరిచిన విషయం ఇంటర్వ్యూల కఠినత్వం. అమెరికాతో పోలిస్తే ఇక్కడ అడుగుతున్న ప్రశ్నలు చాలా అడ్వాన్స్‌డ్‌గా ఉన్నాయని వాపోయారు. రూ.40 లక్షల అప్పు తీర్చాలన్న ఒత్తిడి తన మానసిక ప్రశాంతతను దెబ్బతీస్తోందని వివరించారు. ఈ పోస్ట్ వైరల్ కావడంతో నెటిజన్లు పలు సలహాలు ఇచ్చారు. అధిక జీతంపై ఆశలు తగ్గించుకుని, ముందు ఏదో ఒక ఉద్యోగంలో చేరడంపై దృష్టి పెట్టండని ఒకరు సూచించారు. మీ అంతర్జాతీయ అనుభవం, 2 లక్షల డాలర్ల జీతం అనే అహాన్ని పక్కనపెట్టండి. ఇప్పుడు రూ.15-20 లక్షల ప్యాకేజీ వచ్చినా అదృష్టమే అని మరో యూజర్ వ్యాఖ్యానించారు. అమెరికా జీతంతో పోల్చుకోవద్దని, భారత మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా అంచనాలు పెట్టుకోవాలని చాలామంది సలహా ఇచ్చారు.

### ఇరాన్‌పై భూతల దాడిచేస్తే తీవ్ర పరిణామాలు తప్పవు..!

అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కు రష్యా అధ్యక్షుడు పుతిన్ వార్నింగ్

**మాస్కో, ఏప్రిల్ 30:** ఇరాన్‌పై అమెరికా భూతల దాడి చేయొద్దని, అలాచేస్తే తీవ్ర పరిణామాలు ఎదురవుతాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ వార్నింగ్ ఇచ్చారు. ఇరువురి మధ్య జరిగిన ఫోన్ సంభాషణ సందర్భంగా పుతిన్ ఈ హెచ్చరిక చేసినట్లు తెలిపారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ దాదాపు 90 నిమిషాల పాటు మాట్లాడుకున్నారు. దీనికి సంబంధించిన కీలక సమాచారం రష్యాకు చెందిన విదేశీ సలహాదారు యురి ఉషకోవ్ వెల్లడించారు. ట్రంప్, పుతిన్ ఇరాన్ యుద్ధం, ఉక్రెయిన్ యుద్ధాలపై చర్చించారు. ఇరాన్‌పై అమెరికా భూతల దాడి చేయడం ప్రమాదకరమని, అలా జరిగితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని ట్రంప్‌ను హెచ్చరించారు. మరోవైపు ఉక్రెయిన్‌పై కాల్పుల విరమణ అంశంలో ట్రంప్ సూచనను పుతిన్ స్వాగతించారు. ఇరాన్ వద్ద ఉన్న యురేనియం నిల్వలపై ఇరువురు నేతలు చర్చించారు. ఈ సందర్భంగా ఇరాన్ వద్ద ఉన్న యురేనియం నిల్వలను తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నట్లు పుతిన్ ట్రంప్‌తో చెప్పారు. ఇరాన్‌తో యుద్ధాన్ని ముగించేందుకు అవసరమైతే మధ్యవర్తిత్వంలో సాయం చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు కూడా ట్రంప్‌తో పుతిన్ తెలిపారు. ఈ అంశంపై ట్రంప్ కూడా స్పందించారు. పుతిన్‌తో చర్చలు బాగా సాగాయని ట్రంప్ వెల్లడించారు. ఇరాన్‌తో యుద్ధాన్ని ముగించడంలో సాయం అందించేందుకు రష్యా సిద్ధంగా ఉందని ట్రంప్ అన్నారు. త్వరలోనే ఉక్రెయిన్‌తో యుద్ధాన్ని ముగించేందుకు రష్యా సిద్ధంగా ఉన్నట్లు కనిపిస్తోందని ట్రంప్ అన్నారు. త్వరలోనే దీనిపై ఒక సానుకూల ప్రకటన వెలువడే అవకాశం ఉందని ట్రంప్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# భూ వివాదాలకు ప్రత్యేక రెవెన్యూ జ్యుడీషియల్ సర్వీస్

- సుప్రీంకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలు
- విచారించిన ధర్మాసనం... కేంద్రానికి నోటీసులు
- నాలుగు వారాల్లోగా నివేదిక సమర్పించాలని ఆదేశం

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 30:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రత్యేక రెవెన్యూ జ్యుడీషియల్ సర్వీస్ కేడర్‌ను ఏర్పాటు చేయాలని, భూ వివాదాలను పరిష్కరించే అధికారులకు కనీస న్యాయ అర్హతలను నిర్దేశించాలని ఆదేశాలు జారీ చేయాలని సుప్రీంకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిఐఎల్) దాఖలైంది. ఈ పిల్‌ను పరిశీలించడానికి సుప్రీంకోర్టు గురువారం అంగీకరించింది. న్యాయవాది అశ్విని కుమార్ ఉపాధ్యాయ్ దాఖలు చేసిన ఈ పిటిషన్‌ను భారత ప్రధాన న్యాయమూర్తి (సిజెఐ) సూర్యకాంత్, జస్టిస్ జయమల్య బాగ్చీలతో కూడిన ధర్మాసనం విచారించింది. అధికారిక న్యాయ విద్య, న్యాయ శిక్షణ లేని రెవెన్యూ, కన్సాలిడేషన్ అధికారులు టైటిల్, వారసత్వం, సంక్రమణ, స్వాధీనం, ఇతర ఆస్తి హక్కులపై తీర్పులు ఇవ్వడం రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 14, 21, 50లను ఉల్లంఘిస్తుందని ఈ పిటిషన్‌లో వాదించారు. విచారణ సందర్భంగా సిజెఐ కాంత్ నేతృత్వంలోని ధర్మాసనం, "ఈ అంశం చాలా ఆసక్తికరంగా కూడా ఉంది.

కానీ ఇది శాసనసభ పరిధిలోకి వస్తుందని వారు అంటారు" అని వ్యాఖ్యానించింది. స్వయంగా హాజరైన ఉపాధ్యాయ్, ఈ సమస్య జిల్లాల వ్యాప్తంగా, ముఖ్యంగా గ్రామీణ భారతదేశంలో వ్యాజ్యదారులు లేవనెత్తిన అత్యంత తీవ్రమైన ఆందోళనలలో ఒకటిగా మారిందని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. "అవును, నేను ప్రతి వారం 2-3 జిల్లాలకు వెళ్తాను. చాలా అభ్యర్థనలు ఈ విషయానికి సంబంధించినవే. ఏ దస్తావేజు చెల్లుబాటు అవుతుందో నిర్ధారించడానికి ఒక చక్‌బందీ అధికారి (ఏకీకరణ అధికారి) వద్ద 40 ఏళ్లుగా ఒక కేసు పెండింగ్‌లో ఉంది. ఇది అధికారాల విభజనను ప్రభావితం చేస్తుంది" అని ఆయన అన్నారు. లేవనెత్తిన సమస్యలు చాలా వరకు శాసనపరమైనవపరిధిలోకి రావచ్చని వ్యాఖ్యానిస్తూనే,సిజెఐ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం, "నాలుగు వారాల్లోగా తిరిగి సమాధానం ఇవ్వవలసిన నోటీసు జారీ చేయండి," అని ఆదేశించింది.

పిటిషన్ ప్రకారం, భారతదేశంలో దాదాపు 66 శాతం సివిల్ వ్యాజ్యాలు భూమి, ఆస్తి వివాదాలకు సంబంధించినవే, కానీ అటువంటి విషయాలు తరచుగా అధికారిక న్యాయ శిక్షణ లేని కార్యనిర్వాహక అధికారులచే మొదటి దశలోనే నిర్ణయించబడుతున్నాయి, దీని ఫలితంగా అస్థిరమైన, ఆలస్యమైన, చట్టపరంగా లోపభూయిష్టమైన నిర్ణయాలు వెలువడుతున్నాయి.

## తిరుమల సమాచారం



# శ్రీవారి చెంత మూడుముళ్ళతో ఒక్కటైన సినీనటుడు బెల్లంకొండ శ్రీనివాస్, కావ్య

● పలువురు రాజకీయ, సినీప్రముఖుల హాజరు

**తిరుమల, ఏప్రిల్ 30 ప్రభాతవార్త ప్రతినిధి:** యువ కథానాయకుడు బెల్లంకొండ సాయి శ్రీనివాస్ వివాహం తిరుమలలో బుధవారం రాత్రి వైభవంగా జరిగింది. శ్రీవారి ఆలయానికి సమీపంలోని కర్ణాటక అతిథి గృహంలోని కల్యాణవేదికపై జరిగిన ఈ వివాహ వేడుకకు టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు, తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఇరు కుటుంబసభ్యులు, సినీ ప్రముఖులు హాజరై నూతన వధూవరులు సాయి శ్రీనివాస్ కావ్యలను ఆశీర్వదించారు. అలాగే ఇరు రాష్ట్రాలకు చెందిన పలువురు సినీ రాజకీయ ప్రముఖులు పెళ్లికి హాజరై కొత్తజంటకు శుభాకాంక్షలు అందజేశారు. గురువారం ఉదయం విఐపి బ్రేక్‌లో శ్రీవారిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. కానుకలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.



# తిరుమలలో వడగళ్ల వాన

**తిరుమల, ఏప్రిల్ 30 ప్రభాతవార్త ప్రతినిధి:** అసలే వేసవికాలం... ఆపై మండుతున్న ఎండలు.. ఉన్నపళంగా గురువారం మధ్యాహ్నం కొద్దిసమయం తిరుమలలో వడగళ్ళవాన కురిసింది. అదే సమయంలో తిరుపతినగరంలో చిరుజల్లులు పలకరించాయి. సూర్యుడు వేడి రోజురోజుకూ అధికమై రోహిణి కార్తె రాకముందే నిప్పులు కురిపిస్తున్నాడు. ఉదయం 8గంటలు దాటిన తర్వాత బయటకు రావాలంటే జనం బెంబేలెత్తిపోతున్నారు. తిరుమల, తిరుపతిలోనూ వేడి తీవ్రత మరింత పెరిగింది. 42డిగ్రీలు ఉష్ణోగ్రత నమోదైంది. రాయలసీమ, తమిళనాడు మీదుగా విస్తరించిన ద్రోణి ప్రభావంతో గురువారం మధ్యాహ్నం తేలికపాటి చిరుజల్లులు కురిశాయి. తిరుమలలో వడగళ్ళవాన రెండునిమిషాలు కురిసింది. దీంతో యాత్రికులు కొంత సేదదీరారు. మళ్ళీ సూర్యుడు వేడి తీవ్రంగా ఉంది. భక్తులు ఒక్కసారిగా వానదేవుడా కరుణించు స్వామీ అంటూ మొక్కారు.



# పద్మావతి అమ్మవారికి ఉపశమనం వసంతోత్సవాలు

**తిరుమల, ఏప్రిల్ 30 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుచానూరులో కొలువైన పద్మావతి అమ్మవారి వార్షిక వసంతోత్సవాలు గురువారం వైభవంగా ప్రారంభమయ్యాయి. నేటి ఉదయం స్వర్ణ రథోత్సవం కన్నులపండువగా జరుగనుంది. వసంత ఋతువులో మేషరాశిలో సూర్యుడు ఎక్కువ ప్రకాశవంతంగా ఉంటాడు. సూర్యకిరణాల వేడి వల్ల జీవులకు వ్యాధి బాధలు కలుగుతాయి. పద్మావతి అమ్మవారిని వసంతోత్సవాల ద్వారా ఆరాధించడం వల్ల భక్తులకు శారీరక, మానసిక శాంతి లభిస్తుందని విశ్వాసం.

**వైభవంగా స్నపనతిరుమంజనం:** వసంతోత్సవాల్లో భాగంగా గురువారం మధ్యాహ్నం అమ్మవారి ఉత్సవర్లను ఆలయం నుండి శుక్రవారపు తోటకు ఊరేగింపుగా తీసుకెళ్లారు. పసుపు, కుంకుమ, పాలు, పెరుగు, తేనె, చందనం, కొబ్బరినీళ్లతో అభిషేకం చేశారు. రాత్రి 7.30 నుండి 8.30 గంటల వరకు అమ్మవారిని ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఊరేగించారు. శుక్రవారపు తోటలో శేషాచలం అడవిని తలపించేలా తీర్చిదిద్దారు. పచ్చని చెట్లు, పుష్పాలు, జంతువుల ఆకృతులు భక్తులను ఆకట్టుకుంటున్నాయి. ఆవు, దూడ, కోతి, నెమలి, హంసలు, చిలుకలు వంటి రూపాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఇందులో 300 కేజీల వట్టి వేరు, 500 కేజీల సాంప్రదాయ పుష్పాలు, 15 వేల కట్ ఫ్లవర్స్‌తో వివిధ రకాల ఫలాలు వినియోగించారు. ఇందులో బెంగళూరు, హైదరాబాద్‌కు చెందిన అలంకరణ నిపుణులు, టిటిడి సిబ్బంది ఇందుకోసం పనిచేశారని డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యురాలు పనబాక లక్ష్మీ ్మ, ఆలయ డిప్యూటీ ఇఒ పి.హరీంద్రనాథ్, ఎఇఒ దేవరాజులు, అర్చకులు బాబుస్వామి, ఆలయ సూపరింటెండెంట్లు ముని చెంగల్రాయులు, రమేష్, సురేష్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ చలపతి, భక్తులు పాల్గొన్నారు.

# తిరుమలలో కాకినాడ ఒంటరి బాలుడు

● పోలీసుల అప్రమత్తతతో గుర్తింపు



**తిరుమల, ఏప్రిల్ 30 ప్రభాతవార్త ప్రతినిధి:** అనాయకుడిగా ఒంటరిగా తిరుగుతున్న కాకినాడ బాలుడికి తిరుమల పోలీసులు రక్షణ కల్పించారు. గురువారం ఉదయం 9గంటల ప్రాంతంలో తిరుమలలోని లేపాక్షి కూడలి సమీపంలో ఓ బాలుడు ఒంటరిగా సంచరి స్తూన్నట్లు సిసికెమెరాల్లో కనుగొన్నారు. తిరుమల2 టౌన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది గమనించి బాలుడిని స్టేషన్‌కు తీసుకుని రక్షణ కల్పించారు.

కాకినాడ జగాన్నథపురం బ్రిడ్జి సమీపంకు చెందిన సిహెచ్.ధనుష్ (13)గా తెలిసింది. తల్లిదండ్రులు మందలించడంతో మూడు రోజుల క్రితం ఇంటి నుండి బయలుదేరి వచ్చాడు. రెండు మూడు రోజులుగా తిరుమలలో తిరుగుతున్నట్లు కనుగొన్నారు. తిరుమల పోలీసులు బాలుడి కదలికలను గమనించి అతను ఇచ్చిన వివరాల ఆధారంగా తల్లిదండ్రులకు సమాచారం అందించారు. తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు ఆదేశాల మేరకు చట్టపరమైన నిబంధనలను అనుసరించి బాలుడిని బాలల సంక్షేమ కమిటీ (సిడబ్ల్యుసి) తిరుపతిలో హాజరుపరిచారు. వారి సూచనల మేరకు తాత్కాలికంగా హోంలో చేర్పించారు. తల్లిదండ్రులు అవసరమైన ధ్రువీకరణ ప్రక్రియ పూర్తిచేసిన తరువాత అతడిని తల్లిదండ్రులకు సురక్షి తంగా అప్పగించనున్నట్లు సిఐ రాముడు తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను యాత్రల సమయంలో జాగ్రత్తగా చూసుకోవాలని, చిన్న విషయాలపై మందలించినప్పుడు వారు భావోద్వేగంగా స్పందించే అవకాశం ఉన్నందున ప్రేమతో మార్గనిర్దేశం చేయాలని ఎస్పీ సుబ్బరాయుడు సూచించారు.

# ఫలించిన మంత్రి లోకేష్ వ్యూహం

● టెన్త్‌లో పెరిగిన ఉత్తీర్ణత శాతం ● 100రోజుల కార్యాచరణ ప్రణాళిక సత్ఫలితాలు

**విజయవాడ, ఏప్రిల్ 30 ప్రభాతవార్త ప్రతినిధి:** పదో తరగతి ఫలితాల్లో మెరుగైన ఉత్తీర్ణత సాధించడం అనేది ఐకమత్యంగా, అంకిత భావంతో సాధించిన సమష్టి విజయమని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యం మేరకు ఇంకా సాధించాల్సింది చాలా ఉందని, అయితే అమలు చేసిన ప్రణాళికలు విజయవంతం కావడం సంతోషకరమని పేర్కొన్నారు. ప్రభుత్వ విద్యాలయాల్లో మౌలిక సదుపాయాలు, విద్యార్థుల్లో నైతిక విలువలు, సమగ్ర వికాసం కోసం మరింత కృషి చేయనున్నట్లు తెలిపారు. పిల్లల బంగారు భవిష్యత్తు కోసం ప్రభుత్వం చేస్తున్న కృషికి సమాజ సహకారం ఎంతో అవసరమని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా టెన్త్ పరీక్షల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులందరికీ అభినందనలు తెలియజేశారు. ఫెయిలైన వారు ఆత్మన్యూనతకు గురికావొద్దని, పట్టుదలతో ప్రయత్నిస్తే విజయం సాధించవచ్చని భరోసా ఇచ్చారు. ఇక టెన్త్ పరీక్షా ఫలితాలపై ఏపీ విద్యాశాఖ ఒక ప్రకటన విడుదల చేసింది. టెన్త్ ఉత్తీర్ణత పెరగడానికి లోకేష్ 100రోజుల కార్యాచరణ ప్రణాళిక కారణమని వెల్లడించింది.

**100రోజుల కార్యాచరణ ప్రణాళిక:** 'పూను స్పర్థలు విద్యలందేవైరములు వాణిజ్యమందే" అనే గురజాడ మాటలను స్ఫూర్తిగా తీసుకుని, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ మిషన్ ప్రారంభమైంది. ఇందులో భాగంగా రూపొందించిన 100రోజుల కార్యాచరణ ప్రణాళిక సత్ఫలితాలనిచ్చిందని విద్యాశాఖ వివరించింది. 2025 డిసెంబర్ 6 నుంచి 2026 మార్చి 15 వరకు పకడ్బందీగా అమలు చేసిన ఈ ప్రణాళికలో, విద్యార్థులపై ఒత్తిడి లేకుండా 46 స్లిప్ టెస్టులు నిర్వహించారు. ఈ మార్కులను 'లీప్' మొబైల్ యాప్‌లో నమోదు చేసి,



ప్రతిరోజూ 6 డ్యాష్‌బోర్డ్‌ల ద్వారా విశ్లేషించారు.

**షైనింగ్ స్టార్స్.. రైజింగ్ స్టార్స్:** స్లిప్ టెస్టులలో విద్యార్థుల ప్రతిభ ఆధారంగా వారిని 'షైనింగ్ స్టార్స్', 'రైజింగ్ స్టార్స్'గా గుర్తించారు. వారి వారి సామర్థ్యాలకు అనుగుణంగా ప్రత్యేక బోధన అందించారు. సబ్జెక్టుల వారీగా విద్యార్థుల సందేహాలను నివృత్తి చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు.

**సాధనే విజయం:** "సాధనమున పనులు సమకూరు ధరలోన" అన్న వేమన వాక్కును నిజం చేస్తూ, విద్యార్థులతో క్రమం తప్పకుండా సాధన చేయించడం వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపింది. ఇందుకోసం విద్యాశాఖ ప్రత్యేకంగా మోడల్ పేపర్లు, క్వశ్చన్ బ్యాంకులను ఉచితంగా అందించింది. ముఖ్యంగా, నాన్‌లాంగ్వేజ్ సబ్జెక్టుల కోసం ద్విభాషా (బైలింగ్యువల్) పద్ధతిలో, ఒకవైపు తెలుగు మరోవైపు ఇంగ్లీషులో ప్రశ్నపత్రాలు రూపొందించి ఇవ్వడం విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడింది. ఏ ఒక్క అవకాశం జారకుండా డ్యాష్‌బోర్డ్ విశ్లేషణ ద్వారా విద్యార్థుల బలాబలాలను ముందుగానే అంచనా వేశారు. దీనికి అనుగుణంగా ప్రతి పాఠశాలకు 15 కార్యాచరణ ప్రణాళిక పుస్తకాలను పంపిణీ చేశారు. స్లిప్ టెస్టులలో వెనుకబడిన విద్యార్థుల కోసం 30 రోజుల రెసిడెన్షియల్ ప్రోగ్రామ్‌ను ప్రత్యేకంగా నిర్వహించి, వారిపై దృష్టి సారించారు. పరీక్షల ఒత్తిడిని తగ్గించేందుకు ప్రీఫైనల్, గ్రాండ్ టెస్టులు నిర్వహించారు.

**అమలు చేసిన పథకాలు:** ఈ కార్యాచరణ ప్రణాళికతో పాటు, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కూడా విద్యార్థులకు అండగా నిలిచాయి. రుచికరమైన మధ్యాహ్న భోజనం, సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్రకిట్ పేరుతో యూనిఫాం, బ్యాగు, షూ, పుస్తకాలు వంటివి ఉచితంగా అందించారు. తల్లికి వందనంకిట్ పథకం ద్వారా తల్లులకు ఆర్థిక ప్రోత్సాహం కల్పించారు. ఈ సమన్వయ కృషి ఉత్తమ ఫలితాలకు బాటలు వేసింది. మంత్రి నారా లోకేష్ పర్యవేక్షణ, అధికార యంత్రాంగం కృషి ఫలితంగా, మార్చి 2026 పదో తరగతి పరీక్షల ఉత్తీర్ణత శాతం గణనీయంగా పెరిగింది. గతేడాది 81.1 గా ఉన్న ఉత్తీర్ణత, ఈ ఏడాది 85.25 శాతానికి చేరింది. ప్రభుత్వ యాజమాన్య పాఠశాలల్లో ఉత్తీర్ణత 72.8 నుంచి 78.39 శాతానికి పెరగడం విశేషం.

**ఫలితాల్లో భళా బాలిక అన్పించుకున్న విద్యార్థినీలు:** ఈ ఏడాది ఫలితాల్లో బాలుర కంటే బాలికలు పైచేయి సాధించారు. బాలుర ఉత్తీర్ణత 82.68 శాతం కాగా, బాలికలు 87.90శాతం ఉత్తీర్ణతతో సత్తా చాటారు. బాలుర కంటే 5.22శాతం అధిక ఉత్తీర్ణత సాధించి భళా అనిపించుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సున్నా శాతం ఫలితాలు సాధించిన పాఠశాలలు 16 ఉండగా, వాటిలో 11ప్రైవేట్ పాఠశాలలు కావడం గమనార్హం. ప్రభుత్వ పాఠశాలలు కేవలం 5 మాత్రమే ఈ జాబితాలో ఉన్నాయి. ఇది ప్రభుత్వ విద్య నాణ్యతకు నిదర్శనంగా నిలుస్తోందని విద్యా వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

# రాష్ట్ర స్థాయి టాపర్ల జాబితాలో రాచమల్ల హేమశ్రీరెడ్డి



**అనంతపురం, ఏప్రిల్ 30 ప్రభాతవార్త బ్యూరో:** అనంతపురం జిల్లా యాడికి మండలం వి.కొట్టాలపల్లి గ్రామానికి చెందిన రాచమల్ల హేమశ్రీరెడ్డి గురువారం ప్రకటించిన 10వ రతగతి పరీక్షల్లో రికార్డు మార్కులు సాధించి సంచలనం సృష్టించారు. రాచమల్ల హేమశ్రీరెడ్డి తండ్రి ఆర్.వెంకట రామిరెడ్డి తాడిపత్రిలో విద్యుత్ శాఖ ఉద్యోగి కాగా, తల్లి రాచమల్ల ఝాన్సీ రాని గృహిణిగా ఉన్నారు. హేమశ్రీరెడ్డి గుడివాడలోని కెకెఆర్.గౌతమ్ పాఠశాలలో 7వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదివింది. తల్లిదండ్రుల ప్రోత్సాహంతోపాటు కెకెఆర్ గౌతమ్ స్కూల్ యాజమాన్యం ఉపాధ్యాయుల ప్రత్యేక పర్యవేక్షణ హేమశ్రీ పట్టుదలతో చదవడం వల్ల 10వ తరగతి పరీక్షల్లో 598 మార్కులు సాధించినట్లైంది. ఫస్ట్ లాంగ్వేజ్, థర్డ్ లాంగ్వేజ్‌లలో మాత్రమే ఒక్కొక్క మార్కు తగ్గింది. ఆర్.హేమశ్రీరెడ్డి కెకెఆర్ గౌతమ్ స్కూల్‌లో టాపర్‌గా నిలిచారు. ఇదే సమయంలో రాష్ట్రస్థాయిలో 598 మార్కులు వచ్చిన విద్యార్థులు దాదాపు 45 నుంచి 50 మధ్యలో ఉన్నట్లు సమాచారం. 599 మార్కులతో ఒక విద్యార్థి రాష్ట్ర టాపర్‌గా నిలిచారని తెలియవచ్చింది.

# పదో తరగతి ఫలితాలపై మంత్రి లోకేష్‌ను ప్రశంసించిన హోంమంత్రి అనిత



**విజయవాడ, ఏప్రిల్ 30 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో విడుదలైన పదో తరగతి ఫలితాలపై రాష్ట్ర హోం శాఖ మంత్రి అనిత హర్షం వ్యక్తం చేశారు. విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ కృషి, ఆయన ప్రవేశపెట్టిన ప్రణాళికల వల్లే ఈ అద్భుత ఫలితాలు సాధ్యమయ్యాయని ఆమె ప్రశంసించారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం లోకేష్ తీసుకున్న ప్రత్యేక శ్రద్ధ కారణంగానే ప్రభుత్వ విద్యా వ్యవస్థలో గుణాత్మక మార్పు కనిపిస్తోందని అన్నారు. ఈసారి పదో తరగతి ఫలితాల్లో ఉత్తీర్ణత శాతం గతేడాది 81.14 శాతం నుంచి 85.25 శాతానికి పెరగడం సంతోషకరమని మంత్రి అనిత పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో 78.39శాతం ఉత్తీర్ణత నమోదు కావడం, బాలికలు 87.90శాతం ఉత్తీర్ణతతో బాలుర కంటే ముందుండటం శుభపరిణామమని తెలిపారు. లోకేష్ దార్శనికతకు, పక్కా ప్రణాళికకు ఈ ఫలితాలే నిదర్శనమని ఆమె అభిప్రాయపడ్డారు. జిల్లాల వారీగా ఫలితాల్లో పార్వతీపురం మన్యం జిల్లా రాష్ట్రంలోనే అగ్రస్థానంలో, విజయనగరం మూడో స్థానంలో, అనకాపల్లి ఆరో స్థానంలో నిలవడంపై ఆమె ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా, పదో తరగతిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు, వారికి మార్గనిర్దేశం చేసిన ఉపాధ్యాయులకు మంత్రి అనిత అభినందనలు తెలిపారు. అదే సమయంలో, పరీక్షల్లో ఫెయిలైన విద్యార్థులు నిరుత్సాహపడకుండా, పట్టుదలతో మళ్లీ ప్రయత్నించి విజయం సాధించాలని ఆమె సూచించారు.

# టిటిడి విద్యా సంస్థల అత్యుత్తమ ఫలితాలు




**తిరుమల, ఏప్రిల్ 30 ప్రభాతవార్త ప్రతినిధి:** టిటిడి నిర్వహిస్తున్న తొమ్మిది ఉన్నత పాఠశాలలు గురువారం వెలువడిన పదవ తరగతి పరీక్షల ఫలితాల్లో అత్యుత్తమ స్థానం సాధించాయి. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు, కృషి చేసిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను టిటిడి ఇఒ ముద్దాడ రవిచంద్ర, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంక్యచౌదరి, జెఇఒ డాక్టర్ ఎ.శరత్, డిఇఒ వెంకటసునీలు అభినందించారు. రాష్ట్రంలోని తొమ్మిది ఉన్నత పాఠశాలల నుండి 558 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాశారు. ఇందులో 524 మంది ఉత్తీర్ణులయ్యారు. మొత్తంగా 94 శాతం ఫలితాలు సాధించడం జరిగింది. తిరుపతి ఎస్వీ ఉన్నత పాఠశాలలకు చెందిన కె.ఆమని, ఎస్.పి.బాలికల ఉన్నత పాఠశాలలకు చెందిన ఎస్.గీతికా రెడ్డి 587 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచారు. ఎస్జిఎస్ హైస్కూల్‌కు చెందిన దత్తసాయి చరిష్మ 584 మార్కులు, ఎస్‌కెఆర్ ఎస్ ఇంగ్లీష్ మీడియం హైస్కూలు కు చెందిన కె.యోగేష్ 580 మార్కులు సాధించి ఆ పాఠశాలల్లో టాపర్లుగా నిలిచారు. తాటితోపు ఉన్నత పాఠశాల విద్యార్థి పి.జనని 562 మార్కులు సాధించి పాఠశాల టాపర్‌గా నిలిచారు. ఓరియంటల్ హైస్కూలు కు చెందిన ఎం.నాగచైతన్య 554 మార్కులు, తిరుమల ఎస్వీ హైస్కూలుకు చెందిన కె.వెంకటక్రిష్ణ 559 మార్కులతో ఆయా పాఠశాలల టాపర్‌లుగా నిలిచారు. భీమవరం ఎస్వీ డెఫ్ ప్రత్యేక హైస్కూలుకు చెందిన బి.చైతన్య కు 400 మార్కులకు 375 మార్కులు, తిరుపతి ఎస్వీ డెఫ్ ప్రత్యేక హైస్కూలు కు చెందిన ఇ.శ్రావ్యశ్రీ 400 మార్కులకు 373 మార్కులు సాధించి పాఠశాలల టాపర్‌గా నిలిచారు. ఈ రెండు పాఠశాలలు 100శాతం ఫలితాలు సాధించాయి. స్వీయ పర్యవేక్షణలో అన్ని ఉన్నత పాఠశాలల్లో ప్రత్యేక తరగతులు నిర్వహించారు.

# నారాయణ విద్యా సంస్థల ప్రభంజనం

## 590పైన మార్కులు సాధించిన 508 మంది విద్యార్థులు

**విజయవాడ, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పదవ తరగతి ఫలితాలలో నారాయణ విద్యా సంస్థలు మరోసారి ప్రభంజనం సృష్టించాయి. 10 మంది విద్యార్థులు ఏకంగా 598 మార్కులతో ఉత్తమ ఫలితాలు సాధించారు. మరో 9 మంది విద్యార్థులు 597 మార్కులతో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. 33 మంది 596 మార్కులు, 37 మంది 595 మార్కులు, 63 మంది 593 మార్కులు, 91 మంది 592 మార్కులు, 116 మంది 591 మార్కులు, 99 మంది 590 మార్కులు సాధించారు. రాష్ట్ర వ్యాప్తంగా తమ విద్యా సంస్థలలో 590కి పైగా మార్కులు సాధించిన వారు 508 మంది ఉన్నారని నారాయణ విద్యా సంస్థల కోర్ కమిటీ సభ్యురాలు పి.రమా నారాయణ తెలిపారు.




అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను గురువారం విజయవాడలో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో కోర్ కమిటీ సభ్యురాలు రమా నారాయణతో పాటు డైరెక్టర్లు డాక్టర్ పి.సింధూర నారాయణ, శరణి నారాయణ పాల్గొని విద్యార్థులను సత్కరించారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ లెక్కల పాఠ్యాంశములో 2786 మంది విద్యార్థులు నూటికి నూరు మార్కులు సాధించారన్నారు. తెలుగులో 2432 మంది 100కి 100 మార్కులు సాధించగా, సైన్సులో 782 మంది, సోషల్ లో 1284 మంది వందకు వంద మార్కులు సాధించారని తెలిపారు. నారాయణ విద్యా సంస్థలలో మొత్తం 14186 మంది 99.03 మంది ఉత్తీర్ణులయ్యారని, మొత్తం విద్యార్థులలో సగటున 520.7 మార్కులు సాధించారని వివరించారు. రాష్ట్రంలో అత్యధిక సగటు మార్కులు 520.7 సాధించిన సంస్థగా నారాయణ చరిత్ర సృష్టించిందని స్పష్టం చేశారు. నారాయణ సంస్థ పటిష్ట ప్రణాళిక, ఉపాధ్యాయుల అంకుఠిత దీక్షకు నిదర్శనంగా ఈ ఫలితాలు నిలిచాయని ఆనందం వ్యక్తం చేశారు.

రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ పోటీపరీక్షలకు సంబంధించిన సిలబస్ ను తమ రోజు వారి పాఠ్యాంశాలలో భాగంగా బోధించటం ద్వారా తమ విద్యార్థులు అంతర్జాతీయస్థాయిలో అత్యుత్తమ ప్రతిభకనబరుస్తున్నారన్నారు. నారాయణ సిటీస్పార్క్, ఒలింపియాన్, మెడిస్పార్క్ ప్రోగ్రామ్స్‌తో బోధన చేయటం కారణంగానే ఘనవిజయాలను కైవసం చేసుకున్నట్లు తెలిపారు.

పి.సింధూర నారాయణ మాట్లాడుతూ నేటి పోటీప్రపంచంలో అన్ని పరీక్షలు ఆన్ లైన్ లో నిర్వహిస్తున్నందున నారాయణ సంస్థ కూడా తన విద్యార్థుల కోసం స్కూల్ స్థాయి నుండే ఆన్లైన్ ఎగ్జామ్స్‌పై శిక్షణ అందించే కార్యక్రమాన్ని ప్రవేశపెట్టింద న్నారు. ఇందులో ముఖ్యంగా అంశాల వారీగా, అధ్యాయాల వారీగా పాఠ్యాంశా లపై పట్టు కోసం పరీక్షలు నిర్వహించ నున్నట్లు చెప్పారు. ప్రతి అంశంపై అవగాహన కోసం ప్రత్యేకంగా రూపొందిం చిన యానిమేటెడ్ వీడియోలు ఉంటాయ న్నారు. డైరెక్టర్ శరణి నారాయణ మాట్లాడుతూ స్కూల్ స్థాయిలోనే విద్యార్థుల ప్రతిభను మెరుగుపరిచేందుకు ఇంటిగ్రేటెడ్ సిలబస్ అత్యుత్తమ శిక్షణ అందిస్తున్నామన్నారు.

విద్యార్థుల్లో అవగాహన స్థాయిని పెంపొందించేందుకు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, పోటీపరీక్షల శిక్షణ కోసం సిటీ స్పార్క్, ఒలింపియాడ్, ఈటెక్నో, మెడిస్పార్క్ వంటి ప్రోగ్రామ్స్‌తో శిక్షణ అందిస్తున్నామన్నారు. ఈ పునాది కారణంగానే జాతీయస్థాయి జెఇఇ మెయిన్స్/ అడ్వాన్స్, నీట్ వంటి పోటీపరీక్షల్లో అల్ ఇండియా టాప్ ర్యాంకులు సాధిస్తున్నామన్నారు. ఇంతటి అద్భుత విజయాలకు కారణమైన విద్యార్థులకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు నారాయణ డైరెక్టర్స్ అభినందనలు తెలిపారు.



# కపిలేశ్వరాలయంలో శాస్త్రోక్తంగా అంకురార్పణ

**తిరుపతి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త ప్రతినిధి:** టిటిడి ఆధ్వర్యంలోని తిరుపతిలో వైష్ణవ ఆలయం కపిలేశ్వరాలయంలో నేడు జరుగనున్న పత్రపుష్పయాగానికి గురువారం సాయంత్రం శాస్త్రోక్తంగా అంకురార్పణ జరిగింది. ఈ సందర్భంగా విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవచనం, అంకురార్పణ, నవకలశస్థాపన కార్యక్రమాలు నిర్వహించారు. నేటి ఉదయం 7 నుండి సోమస్కంద మూర్తి, కామాక్షి అమ్మవారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. ఉదయం 10 నుండి పత్ర పుష్పయాగ మహోత్సవం జరుగనుంది. తులసి, చామంతి, గన్నేరు, మొగలి, సంపంగి, రోజా, కలువలు వంటి పలురకాల పుష్పాలు, పత్రాలతో అభిషేకం చేస్తారు. సాయంత్రం స్వామివారి తిరువీధి ఉత్సవం జరుగనుంది. గృహస్తులు(ఇద్దరు) రూ.200లు చెల్లించి పత్రపుష్పయాగంలో పాల్గొనవచ్చు. ఆలయంలో బ్రహ్మోత్సవాలు, ఇతర ఉత్సవాల్లో అర్చక పరిచారకులు, భక్తుల వల్ల తెలియక జరిగిన పొరబాట్లకు ప్రాయశ్చిత్తంగా పత్రపుష్పయాగం నిర్వహిస్తారు.

# ద్రోన్ టెక్నాలజీతో పోలీసింగ్‌కు కొత్త దిశ

● తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు

**తిరుపతి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త ప్రతినిధి:** దేశంలోనేగాక ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధ యాత్రాస్థలంగా, స్మార్ట్‌సిటీ తిరుపతి నగరంలో యాత్రికుల భద్రత, ప్రజల రక్షణకు తిరుపతి జిల్లా పోలీసులు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటున్నారు. అందుకు అధునాతన డ్రోన్ సాంకేతికతతో జనసమూహాన్ని క్షుణ్ణంగా లెక్కించే సామర్థ్యంతో ఏర్పాటుచేశారు. రాత్రి-పగలు తేడా లేకుండా నిరంతర పర్యవేక్షణ చేసేలా, థర్మల్ నైట్ విజన్ టెక్నాలజీతో నిఘా బలోపేతం చేస్తున్నారు. స్పాట్‌లైట్‌తో చీకట్లో కూడా సెర్చ్ ఆపరేషన్లు, వాయిస్ మెసేజ్‌లు/హెచ్చరికలు ప్రసారం చేసే సదుపాయం కలిగిఉంది.

తిరుపతి జిల్లా సైబర్ విభాగం ఆధ్వర్యంలో ఆధునిక నిఘా వ్యవస్థ అమలు చేస్తున్నారు. తిరుపతి జిల్లా పోలీస్ శాఖలో సాంకేతిక పరిజ్ఞానాన్ని మరింత బలోపేతం చేసే దిశగా జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు అత్యాధునిక డ్రోన్ కెమెరాలను పోలీస్ విభాగానికి అందజేశారు. శాంతిభద్రతల పరిరక్షణలో అసాంఘిక కార్యకలాపాలను ముందుగానే గుర్తించి అరికట్టడంలో డ్రోన్ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఈ డ్రోన్ కెమెరాలు ఏఐ సాంకేతికతతో పనిచేస్తూ,



పెద్ద సంఖ్యలో ఉన్న జనసమూహాన్ని క్షుణ్ణంగా లెక్కించడం, స్పష్టమైన ఫోటోలు, వీడియోలు తీయడం వంటి అధునాతన సామర్థ్యాలు కలిగి ఉన్నాయని పేర్కొన్నారు. థర్మల్ కెమెరా, నైట్ విజన్ సదుపాయాలతో రాత్రి-పగలు తేడా లేకుండా నిరంతరాయంగా పర్యవేక్షణ కొనసాగించగలవని తెలిపారు. ఈ డ్రోన్‌లలో ఏర్పాటు చేసిన స్పీకర్ ద్వారా వాయిస్ రికార్డింగ్ మెసేజ్‌లు, హెచ్చరికలను ప్రత్యక్షంగా ప్రజలకు చేరవేయడం సాధ్యమవుతుందని, అత్యవసర పరిస్థితులు, ట్రాఫిక్ నియంత్రణ, జనసమూహ నిర్వహణలో ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఎస్పీ తెలిపారు.

ఈ డ్రోన్‌లో ఉన్న స్పాట్‌లైట్ సదుపాయం వల్ల చిమ్మచీకట్లో కూడా లైట్ వేస్తూ సెర్చ్ ఆపరేషన్లు నిర్వహించడం సులభమవుతుందని తెలిపారు. 48 మెగాపిక్సెల్ కెమెరా, మల్టీడైరెక్షనల్ కెమెరా వ్యవస్థ, 112ఎక్స్ జూమ్ సామర్థ్యం వంటి ఫీచర్లతో దూర ప్రాంతాల్లో కూడా స్పష్టమైన దృశ్యాలను అందుకోవచ్చన్నారు. మనుషులు తప్పిపోయినా, ఫైర్ స్పాటింగ్, రాత్రి వేళ ఆపరేషన్లలో ఇది కీలకంగా ఉపయోగపడుతుందని తెలిపారు. నైట్ విజన్ ఫీచర్స్ కారణంగా తక్కువ వెలుతురు పరిస్థితుల్లో కూడా అధిక నాణ్యత గల వీడియోలు, ఫోటోలు తీయవచ్చు అన్నారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా ప్రతి సబ్ డివిజన్‌కు డ్రోన్ కెమెరాలను ఇప్పటికే అందజేసి వినియోగంలోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. ఈ డ్రోన్ వ్యవస్థ సైబర్ విభాగం ఆధీనంలో పనిచేస్తూ, ఆధునిక సాంకేతికతతో మరింత సమర్థవంతమైన విజిబుల్ పోలీసింగ్ సేవలు అందించడంలో దోహదపడుతుందని తెలిపారు.

# కుప్పం ఎయిర్‌పోర్టు భూసేకరణకు మార్గం సుగమం

## హైకోర్టు తీర్పులో జోక్యం చేసుకునేందుకు సుప్రీంకోర్టు నిరాకరణ

**విజయవాడ ఏప్రిల్ 30 ప్రభాతవార్త ప్రతినిధి:** కుప్పం విమానాశ్రయ భూసేకరణకు మార్గం సుగమమైంది. 150 ఎకరాల సేకరణ నోటిఫికేషన్లపై జోక్యం చేసుకోబోమని సుప్రీంకోర్టు తెలిపింది. భూ సేకరణను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లను ఇటీవల ఏపీ హైకోర్టు కొట్టేసింది. దీంతో ఉన్నత న్యాయస్థానం తీర్పుపై పలువురు సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు.

ప్రజాప్రయోజనం స్పష్టంగా నిరూపించలేదని పిటిషనర్ల తరఫు న్యాయవాది వాదించారు. సామాజిక ప్రభావం అంచనా నివేదిక తమకు ఇవ్వలేదన్నారు. అభ్యంతరం చెప్పే అవకాశం తమకు హైకోర్టులో ఇవ్వలేదని జస్టిస్ దీపాంకర్ దత్తా ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు వాదనలు విన్న సుప్రీం ధర్మాసనం, హైకోర్టు తీర్పులో జోక్యం చేసుకునేందుకు నిరాకరించింది. భూసేకరణకు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్లను ఉన్నత న్యాయస్థానం తోసిపుచ్చింది.




# ప్రతి జిల్లాలో అరకు కాఫీ షాపులు... మహిళల ఉపాధికి మెప్మా చర్యలు

**విజయవాడ, ఏప్రిల్ 30 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో మహిళా సాధికారతకు పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ, నేటివ్ అరకు కాఫీ సంస్థ మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. మిషన్ డైరెక్టర్ వాకాటి కరుణ ఆధ్వర్యంలో కుదిరిన ఈ ఎంవోయూ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఫ్రాంచైజ్ విధానంలో అరకు కాఫీ దుకాణాలను ఏర్పాటు చేయనున్నారు. ప్రతి జిల్లాలో రెండేళ్లలో రెండు అరకు కాఫీ షాపులు స్థాపించనున్నారు. మహిళలకు ఉద్యోగాలు, వ్యాపార అవకాశాలు కల్పించడం ఒప్పందం ప్రధాన లక్ష్యం. రూ.5.90 లక్షలతో ఓ దుకాణం, రూ.10 లక్షలతో మొబైల్ కాఫీ షాప్‌వంటి రెండు మోడల్స్ ఎంపిక చేశారు. పీఎంఎఫ్ఎంఈ, పీఎంఈజీపీ పథకాల కింద మహిళలకు రుణాలు, సబ్సిడీలు అందజేస్తారు.



# హైదరాబాద్ పాంచ్ పటాకా

(వార్త క్రీడా విభాగం)

సన్ రైజర్స్ హైదరాబాద్. నిలకడైన ఆటతీరుతో పంజాబ్ కింగ్స్ స్థానానికే ఎసరు పెట్టేలా కనిపిస్తోంది. ఒక్క మ్యాచ్‌లో తప్పిస్తే ఆరేంజ్ ఆర్మీ విధ్వంసకర బ్యాటింగ్ కొనసా గింది. ప్రతిమ్యాచ్‌లో 200 ప్లస్ పరుగులు సాధిస్తూ వస్తోంది.ఛేజింగ్‌లోనైనా,లక్ష్యాన్ని కాపాడుకోవడం లోనైనా ఈసీజన్‌లో మేమే టాప్ అనిపించుకుంటున్నారు. వరుసగా 5 విజయాల తో ప్లే ఆఫ్ రేసులో దూసుకుపోతోంది. ఐపీఎల్ 2026 సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ అద్భుత విజయాలతో అదరగొడు తోంది. ఆరంభంలో తడబడ్డా... సొంత గడ్డ ఇచ్చిన బూస్టింగ్‌తో వరుస విజయాలు సాధిస్తోంది. ముంబై ఇండియన్స్ 244రన్స్ టార్గెట్‌ను సైతం ఉఫ్ మనిపించింది. వరుసగా అయిదో విజయాన్ని ఖాతాలో వేసుకుంది. ప్లే ఆఫ్ రేసు లో స్ట్రాంగ్ కంటెండర్ టీమ్‌గా నిలిచింది.

ఆరేంజ్ ఆర్మీ.. ఐపీఎల్ 2026 సీజన్‌ను ఓటమితో ఆరంభించింది. కోల్‌కతాపై విజయంతో రెండో మ్యాచ్‌లో గెలుపు బోణీ చేసినా...ఆతర్వాత వరుసగా రెండుఓటములు ఖాతాలో చేరాయి. సొంతగడ్డ ఉప్పల్ స్టేడియం వేదికగా ఆడిన తొలి మ్యాచ్‌లోనూ ఓటమి పొందడంతో సన్‌రైజర్స్‌పై నమ్మకం సడలింది. ఇక్కడి నుంచి అందరీ అంచనాలను భిన్నంగ్ ఆరేంజ్ టీమ్ గెలుపు ట్రాక్‌లో పడింది. సొంతగడ్డపై హాట్రిక్ విజయాలు అందుకుంది. ఉప్పల్ విజయాల బూస్టింగ్‌తో సన్‌రైజర్స్... జైపూర్, వాంఖడే లోనూ విజయ దుంధుబి మోగించింది. ముఖ్యంగా ముంబై మ్యాచ్‌లో సన్‌రైజర్స్ ఆట పీక్‌కు చేరింది. భారీ టార్గెట్‌ను కూడా అలవోకగా చేధించింది. టార్గెట్ చేధించడంలోనే కాదు తమ స్కోర్లను కూడా కమిన్స్ సేన కాపాడుకుంటూ వస్తోంది.

సన్‌రైజర్స్ ప్రస్తుతం భీకర ఫామ్‌లో ఉంది. టాపార్డర్ మొత్తం పరుగుల వేటలో ఉంది. విధ్వంసకర బ్యాటింగ్ లైనప్... ఆరేంజ్ ఆర్మీకి విజయాల మీద విజయాలు కట్టబెడుతోంది. ఆరంభంలో విఫలమైన అభిషేక్ ఒక్కసారిగా ఆట గేర్ మార్చాడు. ఓ సెంచరీ, నాలుగు హాఫ్ సెంచరీలతో 425 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. రెండో స్థానంలో ఉంది కూడా సన్‌రైజర్స్ బ్యాట్స్‌మెన్ హెన్రీ క్లాసెన్. అతను నాలుగ అర్ధసెంచరీలతో ఇప్పటివరకు 414 రన్స్ సాధించాడు. ఇక ఇషాన్ కిషన్ 40.25 బ్యాటింగ్ సగటుతో 312 పరుగులతో ఉన్నాడు. అందులో మూడు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ఓపెనర్ ట్రావిస్ హెడ్ ఓ అర్ధసెంచరీతో సహా 262 రన్స్ చేశాడు. సూపర్ ఆల్‌రౌండర్‌గా ఎదిగిన నితీష్ కుమార్ బ్యాటింగ్‌లోనూ కీలక సమయంలో పరుగులు సాధిస్తూ జట్టు విజయాల్లో తనదైన రోల్ పోషిస్తున్నాడు.

సన్‌రైజర్స్ ఇపుడు భారీ లక్ష్యాలను చేధించడంలో దిట్టగా మారింది. బ్యాటర్లు పవర్ ప్లే నుంచే ప్రత్యర్థి బౌలర్లపై విరుచుకు పడుతున్నారు. టాప్‌ఆర్డర్‌లోని ట్రావిస్ హెడ్, అభిషేక్, ఇషాన్, క్లాసెన్‌లలో కనీసం ముగ్గురు ప్రతి మ్యాచ్‌లో ఇరగదీస్తూండడమే సన్‌రైజర్స్ విజయ రహస్యంగా మారింది. ఒకరు కాకపోతే మరొకరు బాధ్యత తీసుకుని మ్యాచ్ ఫినిషర్లుగా మారుతున్నారు. క్లాసెన్ నిలకడైన బ్యాటింగ్ కూడా ఆరేంజ్ ఆర్మీకి కలిసివస్తోంది. నితీష్ కుమార్-క్లాసెన్ జోడీ... చివరి ఓవర్లలో ప్రశాంతంగా ఆడుతూ మ్యాచ్‌లను గెలిపిస్తున్నారు.

ఇక పాట్ కమిన్స్ వచ్చిన తర్వాత సన్‌రైజర్స్ బౌలింగ్ మరింత పటిష్టంగా మారింది. కమిన్స్ బౌలింగ్‌లో కీలక మార్పు లు చేస్తూ, జట్టును విజయపథంలో నడిపిస్తున్నారు.




## ఆర్సీబీపై గుజరాత్ టైటాన్స్ విజయం

**ఆహ్మదాబాద్:** డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూర్‌కు గుజరాత్ టైటాన్స్ షాకిచ్చింది. సొంతగడ్డపై నాలుగు వికెట్ల తేడాతో గెలుపొందింది. ఆర్సీబీ ఉంచిన 156 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని గుజరాత్‌టైటాన్స్ 15.5ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి అందుకుంది. ఐపీఎల్‌లో అయిదో విజయంతో ప్లే ఆఫ్ అవకాశాలను పదిలంగా ఉంచుకుంది. శుభ్‌మన్ గిల్ ఆరంభం నుంచే దూకుడుగా ఆడాడు. 4 ఫోర్లు, 3 సిక్స్‌లతో 18 బంతుల్లో 43 రన్స్ సాధించాడు. జాస్ బట్లర్ కూడా 19 బంతుల్లో 2 ఫోర్లు, 4 సిక్స్‌లతో చెలరేగి 39 రన్స్ చేసి గెలుపుకు బాట వేశారు. సాయి సుదర్శన్(6), వాషింగ్టన్ సుందర్(12),షారుక్ ఖాన్(8) నిరాశపర్చినా.. మిగతా పనిని రాహుల్ తెవాటియా(27), రషీద్ ఖాన్(7) పూర్తి చేసి గుజ రాత్ టైటాన్స్‌కు విజయం అందించారు. అంతకుముందు మొదట బ్యాటింగ్ చేసిన ఆర్సీబీకి విరాట్ కోహ్లీ దూకుడు ఆరంభం ఇచ్చా డు. రబడ తొలి ఓవర్‌లో 5 వరుస బౌండరీలతో అలరించాడు. అయితే వెంటవెంటనే ఓపెనర్లు బెతెల్(5)ను సిరాజ్, కోహ్లీ(28)ను రబడ అవుట్ చేశారు. పడిక్కల్, రజత్ పాటిదార్(19) మూడో వికెట్‌కు 44 పరుగులు జోడించి ఆదుకునే ప్రయత్నం చేశారు. ఆ తర్వాత ఆర్సీబీ వేగంగా వికెట్లు కోల్పోయింది. మిడిల్ ఆర్డర్‌ను అర్షద్, రషీద్ ఖాన్, జేసన్ హోల్డర్ కుప్పకూల్చారు. మరో ఎండ్‌లో దేవదత్ పడిక్కల్ ధాటిగా ఆడు తూ 24 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్స్‌లతో 40 పరుగులతో రాణించడంతో ఆర్సీబీ జట్టు వంద మార్కు దాటింది. చివర్లో భువనేశ్వర్ కుమార్ బ్యాట్‌తో 15 బంతుల్లో 15 రన్స్ చేసి అజేయం గా నిలిచాడు. గుజరాత్ బౌలర్ల ధాటికి ఆర్సీబీ 19.2 ఓవర్లలోనే 155 పరుగులకు ఆలౌటైంది. గుజరాత్ బౌలర్లలో అర్షద్ 3 వికెట్లు తీశాడు.

### పశ్చిమాసియా ఉద్రిక్తతల ఎఫెక్ట్

## నష్టాల్లోకి సెన్సెక్స్, నిఫ్టీ

**ముంబయి, ఏప్రిల్ 30:** అమెరికా,ఇరాన్ మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతల కారణంగా అంతర్జాతీయ మార్కెట్లో ముడిచమురు ధరలు భగ్గుమనడంతో దేశీయ స్టాక్ మార్కెట్లు భారీ నష్టాలను చవిచూ శాయి. ఇన్వెస్టర్లు అమ్మకాలకు మొగ్గు చూపడం తో సూచీలు పతనమయ్యాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 582.86పాయింట్లు నష్ట పోయి 76,913.50 వద్ద స్థిరపడింది. ఇక నిఫ్టీ 180.10 పాయింట్లు క్షీణించి 23,997.55 వద్ద ముగిసింది.ఇరాన్ శాంతి ప్రతిపాదనను అమెరికా తిరస్కరించడం, కీలకమైన చమురు రవాణా మార్గం హర్మూజ్ జలసంధి వద్ద దిగ్బంధనాన్ని తీవ్రతరం చేయడంతో బ్రెంట్ క్రూడ్ ధరలు ఒక్కసారిగా పెరిగాయి. ఇది ప్రపంచవ్యాప్తంగా చమురు సరఫరాకు అంతరాయం కలుగుతుం దనే ఆందోళనలను పెంచింది. ఫలితంగా ద్రవ్యో ల్బణం భయాలు ఇన్వెస్టర్ల సెంటిమెంట్‌ను దెబ్బ తీశాయి.ఈ ప్రభావంతో ఐటీ, ఫార్మా వంటి డిఫె న్సివ్ రంగాలు మినహా దాదాపు అన్ని రంగాల షేర్లు నష్టపోయాయి. ముఖ్యంగా నిఫ్టీ మెటల్, నిఫ్టీ కన్‌స్ట్రక్షన్ డ్యూరబుల్స్ సూచీలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. నిఫ్టీలో టాటామోటార్స్, హిందా ల్కో ఇండస్ట్రీస్ వంటివి టాప్ లూజర్లుగా నిలి చాయి. మరోవైపు, ముడిచమురు ధరలు 120 డాలర్ల సమీపానికి చేరడంతో రూపాయి విలువ కూడా పతనమైంది. డాలర్‌తో పోలిస్తే రూపాయి 95.20 స్థాయికి బలహీనపడింది. ఎల్అండ్‌టి 2.03, ఐసిఐసిఐబ్యాంకు 1.09, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు 0.98శాతం క్షీణించాయి. బిఎస్ఇలో మిడ్‌క్యాప్‌సూచ 1.01శాతం, స్మాల్ క్యాప్ సూచీ 0.50శాతం చొప్పున పతనం అయ్యాయి. బిఎస్ఇలో 1649 షేర్లు పెరిగితే 2532 షేర్లు పతనం అయ్యాయి.

## చందాదారులకు ఈపీఎఫ్ఓ గుడ్‌న్యూస్

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 30:** ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ (ఈపీఎఫ్) చందాదారులకు త్వరలో గుడ్ న్యూస్ అందుతోంది. ఉద్యోగుల కనీస పెన్షన్‌ను భారీగా పెంచడంతో పాటు ఏటీఎంల ద్వారా పీఎఫ్ డబ్బును విత్‌డ్రా చేసుకునే వెసులుబాటు కల్పించ డంపై ప్రభుత్వం,ఈపీఎఫ్ఓ దృష్టి పెట్టాయి. ఉద్యో గుల పింఛను పథకంకింద ఇస్తున్న కనీస పెన్షన్ రూ.1,000గా ఉంది.దీనిని ఏకంగా రూ.7,500కు పెంచాలనే డిమాండ్ చాలాకాలంగా ఉంది. కార్మిక సంఘాల నుంచి వస్తున్న ఒత్తిడి, పార్లమెంటరీ కమి టీ సిఫార్సుల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఈ ప్రతిపాదనను తీవ్రంగా పరిశీలిస్తున్నట్లు సమాచారం. దీనిపై త్వరలోనే తుది నిర్ణయం వెలువడే అవకాశం ఉంది. ఇదే సమయంలో చందాదారుల ఖాతాలకు 8.25 శాతం వడ్డీ రేటును జమ చేసే ప్రతిపాదన ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆమోదం కోసం ఎదురు చూస్తోంది. ఏటీఎం విత్ డ్రాయల్స్ చందాదారులకు మరింత ఊరటనిచ్చేలా, ఏటీఎంల ద్వారా నేరుగా పీఎఫ్ డబ్బును విత్‌డ్రా చేసుకునే సౌకర్యంపై ఈపీఎఫ్ఓ కసరత్తు చేస్తోంది. మరోవైపు క్లెయిమ్స్ పరిష్కారంలో ఈపీఎఫ్ఓ సరికొత్త రికార్డులను నమోదు చేస్తోంది. 202526 ఆర్థిక సంవత్సరంలో రికార్డు స్థాయిలో 8.31 కోట్ల క్లెయిమ్స్‌ను పరిష్కరించింది.

## ఆల్ఫాబెట్ రాబడులు 94.7 బిలియన్ డాలర్లు

**కాలిఫోర్నియా, ఏప్రిల్ 30:** అంతర్జాల సెర్చింజన్‌గూగుల్ మాతృసంస్థ ఆల్ఫాబెట్ ఇంక్ తొలి త్రైమా సికంలో అమ్మకాలు 94.7 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. గూగుల్ క్లౌడ్‌సేవలు 63శాతం రాబడులు పెంచుకోగలిగింది. మార్కెట్ నిపుణుల అంచనాలు 91.6 బిలియన్ డాలర్లను అధిగమించింది. కంపెనీ ప్రతి వాటాకు 5.11డాలర్లు రాబడులుసాధించినట్లు వాల్‌స్ట్రీట్‌లో నిపుణులు అంచనావేసారు. ఆల్ఫాబెట్ షేర్లు 7.6శాతంపెరిగి 376.35 డాలర్లకు పెరిగాయి. బుధవారం నాటి ముగింపుతో స్టాక్ ఈ ఏడాది ఇప్పటివరకూ 12శాతం పెరిగింది. బిల్డ్ ఎఐ మోడళ్లు, ఎఐ టూల్స్ అభివృద్ధిచేయడంతో గూగుల్ రాబ డులు కూడా గణనీయంగాపెరిగాయి. మూడేళ్లక్రితం ప్రారంభించిన గూగుల్ క్లౌడ్ బిజినెస్ సేవలు ఇపుడు లాభదాయకంగా మారాయి. ఎఐ సాఫ్ట్‌వేర్; మౌలికవనరులకు ప్రపంచ వ్యాప్తంగా డిమాండ్ పెంచాయి. జెమిని చాట్‌బాట్‌యాప్, ఎంటర్‌ప్రైజ్ టూల్స్ వంటివి మంచి ప్రాచుర్యంలోకి వచ్చాయి. ఇక సందేహాల తనిఖీలు ఆల్‌టైమ్ గరిష్టానికి చేరాయి. గూగుల్ ఇంటిగ్రేటెడ్ ఎఐ టూల్స్ విశ్వవ్యాప్తంగా విస్తృత ప్రయోజనాలు అందిస్తున్నట్లు సిఇఒ సుందర్ పిచాయ్ వీడియోకాల్‌లో వెల్లడించారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd, at Plot Nos. 56&58, 9th line, Ramnagar, Ongole - 523001, ph: 2312451, Fax: 08592-236879, RNI No, 64847/96, Editor.Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act, Regd. No.H/SD/337/12-14 Air Surcharge:Delhi:40 Ps